
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
23-3-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 51, పేజీలు : 10+4 వెల : 6.50

బాణాసంచా ఫ్యాక్టరీలో పేలుడు, 8 మంది మృతి 5లో
ఆధార్‌తో ఓటర్ ఐడి లింక్ గడువు పొడిగింపు

# 'లీకేజి'లో మరికొందరు?




### 42 మంది ఉద్యోగులకు నోటీసులు ఇచ్చిన సిట్ అధికారులు

### 10 మందికిపైగా ఉద్యోగులు గ్రూప్-1 ప్రిలిమ్స్ రాసి మెయిన్స్‌కు క్వాలిఫై అయినట్లు గుర్తించిన సిట్

### రాజశేఖర్, ప్రవీణ్ నుంచి కొందరికి ప్రశ్నపత్రాలు అందినట్లు అనుమానం

### సిట్ కార్యాలయంలో ఐదవ రోజు నిందితుల విచారణ

**హైదరాబాద్, మార్చి 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిఎస్‌పిఎస్‌సి) పేపర్ లీక్ స్కాంలో సంచలన విషయాలు వెలుగుచూడ సాగాయి. ఈ స్కాంలో ఇప్పటి వరకు కమిషన్‌లో అవుట్ సోర్సింగ్ పద్ధతిన సిస్టం అడ్మినిస్ట్రేటర్‌గా వున్న రాజశేఖర్, కమిషన్ కార్యదర్శి అనితా రామచంద్రన్ పిఏగా వున్న జూనియర్ అసిస్టెంట్ ప్రవీణ్‌తో పాటు వీరికి సన్నిహితంగా వున్న గురుకుల పాఠశాల హిందీ టీచర్ రేణుకలదే ప్రధాన పాత్రగా భావించగా గడచిన ఐదు రోజు లుగా సిట్ విచారణలో వెలుగు చూస్తున్న కొత్త విషయాలలో ఈ గోల్‌మాల్‌లో టిఎస్‌పిఎస్‌సికి చెందిన మరికొందరు ఉద్యోగుల పాత్ర వున్నట్లు తెలుతోంది. ముఖ్యంగా టిఎస్‌పిఎస్‌సిలో పనిచేస్తున్న పది మందికి పైగా ఉద్యోగులు గ్రూప్ వన్ ప్రిలిమ్స్ రాసి అందరు మెయిన్స్‌కు క్వాలిఫై అయినట్లు సిట్‌విచారణలో తేలింది. ఇందులో కొందరు రాజశేఖర్, ప్రవీణ్‌ల నుంచి గ్రూప్ వన్ ప్రిలిమ్స్ పేపర్ తీసుకుని దీని ఆధారంగా క్వాలిఫై అయినట్లు సిట్ అధికారులు అనుమానిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ స్కాంలో అన్ని కోణాల్లో విచారించేందుకు టిఎస్‌పిఎస్‌సికు చెందిన 42 మంది ఉద్యోగులకు సిట్ అధికారులు బుధవారం నాడు తాఖీదులు జారీ చేశారు. వీరిని నాలుగైదు రోజుల పాటు వరుసగా విచారించే వీలుంది. మరోవైపు ≫2





బుధవారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి ముర్ము నుంచి 'పద్మభూషణ్' అందుకుంటున్న కమలేష్ డి పటేల్, పద్మశ్రీ అందుకుంటున్న సచ్చిదానంద శాస్త్రి

# విరిసిన 'పద్మా'లు

### ఆరుగురికి పద్మవిభూషణ్, 9 మందికి పద్మభూషణ్, 91 మందికి పద్మశ్రీలు ప్రదానం చేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

### అవార్డులు అందుకున్న తెలుగువారిలో కమలేష్ డి. పటేల్, కోట సచ్చిదానంద శాస్త్రి, సివి రాజు, బి. రామకృష్ణారెడ్డి. పి. హనుమంతరావు

**న్యూఢిల్లీ, మార్చి 22:** జాతీయ స్థాయిలోకేంద్ర ప్రభుత్వం ప్రతిఏటా అందచేసే పద్మ అవార్డులను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముచేతులమీదుగా అవార్డుగ్రహీతలు అందుకున్నారు. బుధవారం సాయంత్రం రాష్ట్రపతిభవన్‌లో జరిగిన ఈకార్యక్రమంలో పురస్కారాలను ప్రధానంచేసారు. ఉపరాష్ట్రపతి జగ్‌దీప్‌ధంకర్‌తోపాటు ప్రధానిమోడీ పలువురు కేంద్ర మంత్రులు కూడా ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. కేంద్ర మాజీ మంత్రి ఎస్‌ఎంకృష్ణ పద్మవిభూషణ్ అందుకోగా, ఆదిత్యబిర్లాగ్రూప్ ఛైర్మన్ ≫2



## సిఎం కెసిఆర్ నేడు వరంగల్, కరీంనగర్ జిల్లాల్లో
# ఏరియల్ సర్వే
### పంట నష్టం పరిశీలన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 22:** ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు గురువారం పలు జిల్లాల్లో పర్యటించనున్నారు. కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాలకు వెళ్లనున్నారు. ఈ సందర్భంగా వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించనున్నారు. ప్రత్యేక హెలికాప్టర్‌లో ఎయిరియల్ సర్వే చేయనున్నారు. ఇటీవల రాష్ట్రంలో కురిసిన వర్షాలకు భారీగా పంట నష్టం జరిగిన విషయం తెలిసిందే. ముఖ్యంగా కరీంనగర్, వరంగల్, ఖమ్మం ఉమ్మడి జిల్లాల్లో భారీగా పంట నష్టం జరిగింది. ఈ మేరకు ప్రభుత్వం రైతులను ఆదుకునేం దుకు నష్టాన్ని అంచనా వేయాలని అధికారుల ను ఆదేశించింది. రైతులెవ్వరూ నష్టపోకుండా అంచనాలను నివేదికను సిద్ధం చేయాలని సూచించింది. మరోవైపు ఇప్పటికే మంత్రులు సైతం ఆయాజిల్లాల్లో పంట నష్టాన్ని పరిశీలిం చారు. ఈ సందర్బంగా సిఎం కెసిఆర్ దెబ్బ తిన్న పంటలనుపరిశీలిస్తారని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సైతం తెలిపారు. ఈ క్రమంలో నే సిఎం కెసిఆర్ పర్యటన ఖరారైంది.

## రాజకీయ నేతల్లో ఆశలు పెంచిన పంచాంగశ్రవణం

ప్రభుత్వం సుస్థిరంగా ఉంటుందన్న 'అధికార' పంచాంగం

అక్టోబరు, నవంబరులో రాజకీయ మార్పులు!

నిత్యావసరాల ధరలు బాగా పెరుగుతాయన్న 'బిజెపి పంచాంగం'

ప్రజలకు నచ్చితే అధికారమన్న 'కాంగ్రెస్ పంచాంగం'




బుధవారం రవీంద్రభారతిలో ప్రభుత్వం నిర్వహించిన ఉగాది వేడుకల్లో మంత్రి ఇంద్రకరణ్ తదితరులు

# ఎవరి పంచాంగం వారిదే



బిజెపి రాష్ట్ర కార్యాలయంలో పంచాంగ శ్రవణ దృశ్యం. చిత్రంలో బండి సంజయ్ తదితరులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి22:** రాష్ట్ర వ్యాప్తంగా శోభకృత్ ఉగాది వేడుకలను ప్రజలు కనుల పండువగా నిర్వహించుకున్నారు. తెలుగు సంవత్సరంలో తొలి పండుగైన ఉగాది షడ్రుచులను స్వీకరించారు. బుధవారం రాష్ట్ర స్థాయిలోనూ అన్ని జిల్లాలోనూ తెలుగు పండగ హోరుగా సాగింది. ఇదే సందర్భంలో రాష్ట్రం ప్రభుత్వం తరఫున హైదరాబాద్‌లో ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయా ప్రధాన విపక్ష రాజకీయ పార్టీల కార్యాలయాల్లో కూడా ఉగాది వేడుకలు జరిగాయి. కాగా, ≫7

## ఆదాయం అదానీకి, వ్యయం జనానికి
### ఇది కెటిఆర్ పంచాంగం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి22:** ఉగాది పండుగ వేళ బిజెపి, బిఆర్ఎస్ మధ్య ట్విట్టర్ వేదికగా మాటల యుద్ధం కొనసాగింది. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ,పరిశ్రమల మంత్రి కల్వకుంట్ల తారక రామారావు,బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు,ఎంపీ బండిసంజయ్ ఎవరికి వారు తమదైన శైలిలో రాజకీయ ఉగాది ≫2

# సిఎం కెసిఆర్‌తో కవిత భేటీ

### మూడు రోజుల ఇడి విచారణపై చర్చ

### రేపటి 'సుప్రీం' విచారణపై తర్జనభర్జన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి22:** దేశ వ్యాప్తంగా సంచలనంగా మారిన ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మూడు రోజుల విచారణ ముగించుకుని హైదరాబాద్‌కు విచ్చేశారు. ఇప్పటి వరకు మొత్తం మూడు రోజుల పాటు సుమారు 27 గంటలకు పైగా కవితను ఈడీ అధికారులు విచారించారు. మొదటి రోజు లిక్కర్ కేసులో సంబంధాలు,పాత్రపై ఆరా తీయగా, రెండో రోజు అరుణ్ రామచంద్ర పిళ్లై,బుచ్చిబాబుతో వ్యాపార సంబంధాల గురించి, మూడో రోజు పూర్తిగా మొబైల్ ఫోన్ల గురించే ఈడీ ప్రశ్నల వర్షం కురిపించినట్లు ప్రచారం జరిగింది. ఈ పరిణామాలన్నీ కవితను తీవ్ర ఒత్తిడికి గురి చేసినా...చెరగని చిరునవ్వుతో మొక్కవోని ధైర్యంగా నిలబడ్డారు. అయితే, ఇప్పటి వరకూ అయితే మరోసారి ఈడీ విచారణకు రావాలని కానీ, ఈడీ విచారణ పూర్తిగా అయిపోయిందని కానీ అధికారుల నుంచి ఎలాంటి స్పష్టత లేదు. దీంతో ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో కవిత బుధవారం మధ్యాహ్నంబేగంపేట విమానాశ్రయం చేరుకున్నారు. కవితతో పాటు మంత్రులు కెటిఆర్,హరీశ్ రావు, శ్రీనివాస్‌గౌడ్, ఎంపీ సంతోష్ కూడా ఉన్నారు. ఎయిర్‌పోర్టు నుంచి నేరుగా వారంతా ≫2

## భద్రాద్రి బ్రహ్మోత్సవాలకు గవర్నర్, సిఎంకు ఆహ్వానం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 22:** భద్రాచలంలో శ్రీసీతారాముల తిరు కల్యాణ బ్రహోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉగాది పండుగ సందర్భంగా ప్రత్యేక కార్యక్ర మాలు ఆలయ అధికారులు నిర్వహించారు. ఈ నెల 30న జరిగే శ్రీసీతారాముల కల్యాణ మహోత్సవానికి హాజరు కావాలని గవర్నర్ తమిళిసై, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావును దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ఆహ్వానించారు. ఈమేరకు బుధవారంనాడు ఇంద్రకరణ్ రెడ్డి ఆలయ కార్యనిర్వహణాధికారి,పూజారులు కలసి ఇరువురికి ఆహ్వాన పత్రిక అందించారు. శ్రీరామనవమి సందర్భంగా ఈనెల30న భద్రాచలంలో జరిగే శ్రీసీతారాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొనాలని ముఖ్యమంత్రి దంపతులను మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ఆహ్వానించారు.

## రేపటి నుంచి రంజాన్ మాసం ప్రారంభం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి22:** ముస్లిం సోదరులు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే రంజాన్ మాసం శుక్రవారం నుంచి ప్రారంభం కానుంది. బుధవారం దేశంలో ఎక్కడా నెలవంక కనిపించలేదు. దీంతో శుక్రవారం నుంచి రంజాన్ మాసం ప్రారంభమవుతుందని ముస్లిం మత పెద్దలు నిర్ణయించారు.

గురువారం రాత్రి నుంచి మసీదులలో తరావీహ్' ప్రత్యేక ప్రార్థనలు ప్రారంభం కానున్నాయి. శుక్రవారం నుంచి ఉపవాస దీక్షలు ప్రారంభం అవుతాయని మత పెద్దలు పేర్కొన్నారు. నెల రోజుల పాటు ముస్లిం సోదరులు అత్యంత భక్తి శ్రద్ధలతో ఉపవాస దీక్షలు పాటిస్తారు.



బుధవారం న్యూఢిల్లీలో కరోనాపై సమీక్ష నిర్వహించిన ప్రధాని మోడీ

# కరోనా కట్టడికి సత్వర కార్యాచరణ

### తాజా పరిస్థితిని సమీక్షించిన ప్రధాని మోడీ

### కేసులు పెరగడంతో అప్రమత్తం కావాలని సూచన

**న్యూఢిల్లీ, మార్చి 22:** దేశంలోకరోనా కేసులు పెరుగుతుండటంతో ప్రధానిమోడీ అత్యవసర సమీక్ష నిర్వహించారు. గడచిన రెండురోజులుగా వెయ్యికిపైబడి కొత్తకేసులు నమోదవుతుండటం కరోన ఉపవేరియంట్లతోపాటు ఇన్‌ఫ్లుయేంజా కేసులు కూడా నమోదవుతుండటంతో ఆరోగ్యశాఖ అన్ని రాష్ట్రాలు కేంద్ర పాలితప్రాంతాలను అప్రమత్తంచేసింది. కొత్తగా 1134 కేసులునమోదుకావడంతో భారత్‌లో ఇపుడు క్రియాశీల కేసులు 7026 వరకూ నమోదయ్యాయి. భారత్‌లో తాజాగా ఐదుమరణాలు సంభవించాయి. ఛత్తీస్‌ఘర్; ఢిల్లీ, గుజరాత్; మహారాష్ట్ర, కేరళ వంటి రాష్ట్రాల్లోనే వైరస్ మరణాలు సంభవించాయి. వైరస్ ఉధృతిని కట్టడిచేసేందుకు ఆరోగ్యశాఖ చేపట్టిన విధానాలు, ప్రణాళికలపై మోడీ నివేదికలు తీసుకున్నారు. పెరుగుతున్న రాష్ట్రాలపై మరింతగా దృష్టిపెట్టాలని, ఆరాష్ట్రాలను ముందుగానే హెచ్చరించాలనిసూచించారు. మాస్క్‌ధారణ వంటి కొవిడ్‌ప్రమాణాలు కూడా విధిగా పాటించేటట్లు చర్యలుచేపట్టాలని, అవసరమైన వ్యాక్సిన్లు అందుబాటులో ఉంచాలనిసూచించారు. కాగా మొత్తం కేసుల్లో మరణాలు 1.19శాతం మాత్రమేనని అధికారులు మోడీకి వివరించారు. రోజువారి పాజిటివిటీరేటు 1.09శాతంగా ఉందని, వారం ప్రాతిపదికనచూస్తే 0.98 శాతంగా మాత్రమే ఉందని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. అయినా కూడా అన్ని రాష్ట్రాలుకేంద్రపాలితప్రాంతాలను అప్రమత్తంచేసామని, కేసులు ఎక్కువగా ఉన్న ఐదారు రాష్ట్రాల్లో మరిన్న జాగ్రత్తలు తీసుకోవాలని సూచించినట్లు తెలిపారు. దేశంలో ప్రస్తుతం కరోనా కేసులు 4.46 కోట్లుగా ఉన్నాయి. క్రియాశీలకేసులు మొత్తం వైరస్‌కేసుల్లో 0.02శాతంగా ఉన్నాయి. జాతీయ స్థాయిలో కరోనా రికవరీరేటు 98.79శాతంగా ఉంది. ఇప్పటివరకూ 92.05 కోట్లమందికి పరీక్షలునిర్వహించామని, 1,03,831 మందికి గత 24గంటల్లోనే పరీక్షలుచేసినట్లు అధికారులు నివేదికలు ఇచ్చారు. అలాగే ≫2

# పిపిసిని రద్దు చేయాలి

### గవర్నర్ తమిళిసైని కలిసి ఫిర్యాదు చేసిన పిసిసి చీఫ్ రేవంత్

### లీకేజి కేసులో మంత్రి కెటిఆర్ శాఖ ఉద్యోగులదే కీలకమని ఆరోపణ

**హైదరాబాద్, మార్చి 22 ప్రభాతవార్త:** టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజీ కేసులో మంత్రి కెటిఆర్‌శాఖ ఉద్యోగులదేకీలకమని, టిఎస్‌పీఎస్సీ చైర్మన్, సభ్యులను సస్పెండ్ చేస్తేనే విచారణ పారదర్శకంగా జరుగుతుందని గవర్నర్ తమిళి సై సౌందర్‌రాజన్ కోరినట్లు టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి తెలిపారు. టిఎస్‌పిఎస్‌సిని పూర్తిగా రద్దుచేసి విచారణ చేయాలని డిమాండ్‌చేశారు. బుధవారం రాజ్‌భవన్‌లో గవర్నర్‌తో కాంగ్రెస్ ప్రతినిధులు బృందం భేటి అయ్యారు. టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో సీనియర్ నేతలు పొన్నాల లక్ష్మయ్య, వి.హనుమంతరావు, మధుయాష్కి, సంపత్ కుమార్, మహేష్‌కుమార్‌గౌడ్, అంజన్‌కుమార్‌యాదవ్, షబ్బీర్ అలీ, సుందర్శన్‌రెడ్డి, మల్లు రవి, వేం నరేందర్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పేపర్ లీక్‌లో జరిగిన అవకత వకలపై ఫిర్యాదు చేశారు. మంత్రి కెటిఆర్ శాఖకు సంబందించి ఉద్యోగులే పేపర్ లీక్‌లో కీలకంగా వ్యవహరించారని ఇందుకు ఆ శాఖ మంత్రి కెటిఆర్ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. పేపర్ దొంగలించి కోట్లకు అమ్ముకుని లక్షలాది మంది నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని ఆరోపించారు. ఈ ఘటనలో కెటిఆర్ పిఏపైన ఆరో పణలు వస్తున్నట్లు చెప్పారు ఆర్టికల్ 317 ప్రకారం గవర్నర్‌కు విశేష అధికారులు ఉన్నాయని, వాటి ప్రకారం ఇప్పుడున్న బోర్డులతో ఉన్న అందరిని సస్పెండ్ చేసే అధికారం గవర్నర్‌కు ఉంటుందన్నారు. టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ కేసులో ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్‌పై తమకు నమ్మకం లేదని, పారదర్శక విచారణకు గవర్నర్‌ను అనుమతి కోరామని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇది లక్షలాది విద్యార్థులు కాదని, లక్షలాది కుటుంబా లకు సంబంధించిన సమస్య అన్నారు. టిఎస్‌పిఎస్‌సి బోర్డు సభ్యులందరినీ సస్పెండ్ చేసి, పారదర్శక విచారణ చేస్తామని భావించామని, కానీ ప్రభుత్వం ఆ పని చేయలేద న్నారు. పేపర్ లీకేజీలో ప్రభుత్వ పెద్దల పాత్ర ఉందని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. మంత్రి కెటిఆర్‌ను ప్రాసిక్యూట్ చేయడానికి గవర్నర్‌కు దరఖాస్తు పెట్టామన్నారు. గతంలో వ్యాపం కుంభకోణంలో సుప్రింకోర్టు ఇచ్చిన తీర్పును కోడ్ చేస్తూ ≫2



బుధవారం రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను కలుసుకున్న రేవంత్ బృందం

# 'లీకేజి'ని పరిశీలిస్తున్నా..

### రేవంత్ బాగా మాట్లాడుతారు... ప్రతిరోజు ఆయన ప్రసంగాలు వింటుంటా: గవర్నర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి22:** కాంగ్రెస్ నేతలు ఫిర్యాదు సందర్భంగా వారితో గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ అసక్తికర కామెంట్స్ చేశారు. పేపర్ లీక్ వ్యవహారంలో ప్రతిపక్షాల ఫిర్యాదులపై న్యాయనిపుణుల సలహా తీసుకుంటానని పేర్కొన్నారు. పేపర్ లీకేజీ వ్యవహారాం చాలా బాధకరం,రాజ్యాంగానికి లోబడి పనిచేయాల్సి ఉంటుందన్నారు. ఇదే సమయంలో సిరిసిల్లలో నిరుద్యోగి ఆత్మహత్యను కూడా గవర్నర్ ప్రస్తావించారు. ప్రతి రోజు ప్రభుత్వం,ప్రతిపక్ష నేతలు చేస్తున్న వ్యాఖ్యలను చూస్తున్నట్లు గవర్నర్ తమిళిసై కాంగ్రెస్ నాయకులతో వ్యాఖ్యానించారు. ముఖ్యంగా పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేస్తున్న వ్యాఖ్యలను గమనిస్తున్నానని బాగా మాట్లాడుతున్నానని కితాబు ఇచ్చినట్లు కాంగ్రెస్ నేతలు తెలిపారు. రేవంత్‌రెడ్డితో సహా పది మంది కాంగ్రెస్ నాయకులు గవర్నర్‌ను బుధవారం రాజ్‌భవన్‌లో కలిసిన సందర్భంగా ఆమె అసక్తికర వ్యాఖ్యలు చేసినట్లు వారు పేర్కొన్నారు. టిఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ వ్యవహారం చాలా పెద్దదని లక్షలాది మంది నిరుద్యోగులతో ముడిపడిన అంశంగా పరిగణిస్తున్నట్లు గవర్నర్ పేర్కొన్నట్లు కాంగ్రెస్ నేతలు వివరించారు. ఈ పేపర్ లీకేజీ కేసులో జరుగుతున్న పరిణామాలను రోజురోజుకూ తెలుసుకుంటున్నట్లు గవర్నర్ వారితో అన్నట్లు చెప్పారు. ఈ విషయంపై సాధ్యాసాధ్యాలను పరిష్కరించడానికి లీగల్‌సెల్‌ను సంప్రదించి... లక్షలాది మంది విద్యార్థులకు న్యాయం చేస్తానని గవర్నర్ తెలిపారని వెల్లడించారు.





బుధవారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి ముర్ము నుంచి 'పద్మ' అవార్డులు అందుకుంటున్న సి.వి.రాజు, హనుమంతరావు, రామకృష్ణారెడ్డి

# విరిసిన 'పద్మా'లు

కుమారమంగళం బిర్లా, సింగర్ సుమన్ కళ్యాణ్‌పూర్‌లు పద్మభూషణ్ పురస్కారాలు అందుకున్నారు. పాండ్వాని గాయని ఉషా బర్లే, చునారా కమ్యూనిటీకి చెందిన కళంకారీ కళాకారుడు భానుభాయ్‌చితారా, త్రిపుర గిరిజన నేత నరేంద్రచంద్ర దబ్బార్మాలకు అవార్డులు లభించాయి. నరేంద్రచంద్రకు బదులుగా ఆయన తనయుడు సుబ్రతా దెబ్బర్మా అందుకున్నారు. కాంతా ఎంబ్రాయిడరీ ఆర్టిస్ట్ ప్రీతికాకా గోస్వామి, ప్రముఖ బయాలజిస్టు మోడదుగు విజయ్‌గుప్తా, ఇత్తడి పాత్రల రూపకర్త ప్రముఖ కళాకారుడు దిల్‌షాద్ హుస్సేన్, పంజాబీ పరిశోధకుడు డాక్టర్‌రతన్‌సింగ్ జగ్గీ, స్టాక్ మార్కెట్‌నిపుణుడు రాకేష్‌ఝున్‌ఝున్‌వాలా అవార్డును ఆయన సతీమణి రేఖా ఝున్‌ఝున్‌వాలా అందుకున్నారు. అలాగే సంగీత కళాకారుడు మంగళ కాంతారాయ్ తదితరులకు పద్మశ్రీ పురస్కారాలు అందాయి. ఇక తెలుగు రాష్ట్రాలపరంగా ఎపినుంచి చింతలపాటి వెంకటపతిరాజు (కళారంగం), కోట సచ్చిదానంద శాస్త్రి (కళారంగం), తెలంగాణకు చెందిన పసుపులేటి హనుమంతరావు(వైద్యం), బి.రామకృష్ణారెడ్డి (సాహిత్యం) కేటగిరీల్లో పద్మశ్రీ అవార్డులను రాష్ట్రపతి ముర్ముచేతులమీదుగా అందుకున్నారు. కాగా మొత్తం పద్మ అవార్డుల జాబితాలో ఆరు పద్మవిభూషణ్, 91 పద్మశ్రీ అవార్డులు ఉన్నాయి. మొత్తంగా 106 పద్మా అవార్డులను రాష్ట్రపతి ముర్ముచేతులమీదుగా పంపిణీజరిగింది. 50 మందికిపైగా పద్మవిభూషణ్; పద్మభూషణ్, పద్మశ్రీ అవార్డులు బుధవారం రాష్ట్రపతి చేతులమీదుగా అందుకున్నారు. 2014నుంచి విభిన్నరంగాల్లో విశేష సేవలందించినప్రముఖులకు కేంద్ర ప్రభుత్వం పద్మా అవార్డులను అందచేస్తోంది. పద్మవిభూషణ్ అవార్డులను అత్యున్నతస్థాయి సేవలందించినందుకుగాను ప్రధానంచేస్తుంటే పద్మభూషణ్ అవార్డులు వివిధ రంగాల్లో మెరుగైన సేవలందించినవారికి అందిస్తారు. తమకు అనుభవం ఉన్న రంగంలో విశిష్టస్థాయిలో కొనసాగిన వ్యక్తులకు పద్మశ్రీ అవార్డులను కేంద్రం బహూకరిస్తోంది.

కళలు, సామాజికసేవ,ప్రజాపాలన,సైన్స్ ఇంజనీరింగ్, వాణిజ్యం, పరిశ్రమలు, వైద్యం,సాహిత్యం, విద్య, క్రీడలు, సివిల్‌సర్వీస్ వంటి రంగాల్లోని ప్రముఖులకు ఈ అవార్డులు అందుతున్నాయి. అయితే భారత్‌లోని అత్యుతన్నతస్థాయి పౌరపురస్కారం భారత్‌రత్న మాత్రం 2019నుంచి ఎవ్వరికీప్రధానం జరగలేదని తెలుస్తోంది. యుపిఎ ప్రభుత్వంలో విదేశాంగ మంత్రిగా పనిచేసిన కర్ణాటక మాజీసిఎం ఎస్‌ఎం కృష్ణ తదనంతరం బిజెపిలో చేరారు. ఆయనకు కేంద్రం పద్మవిభూషణ్ పురస్కారం అందించింది.



బుధవారం రాష్ట్రపతి భవన్‌లో 'పద్మ' అవార్డుల ప్రదానం సందర్భంగా ప్రధాని మోడీకి నమస్కారం చేస్తున్న పద్మశ్రీ అవార్డు గ్రహీత ఉషా బార్లే

# సిఎం కెసిఆర్‌తో కవిత భేటీ

ప్రగతి భవన్‌కు వెళ్లారు. ఉగాది సందర్భంగా ప్రగతి భవన్‌లో పూజల్లో వారు పాల్గొన్నట్లు సమాచారం. అనంతరం ఢిల్లీలో జరిగిన పరిణామాలు,ఈడీ విచారణ గురించి సిఎం కెసిఆర్‌కు ఎమ్మెల్సీ కవిత వివరించారు. ఈడీ అడిగిన ప్రశ్నలు, తన సమాధానాలతో పాటు మంగళవారం జరిగిన పరిణామాలను వివరించినట్లు తెలుస్తోంది. ఈ విషయంలో తదుపరి కార్యాచరణపైనా కూడా చర్చించినట్లు సమాచారం.

ఈనెల 24వ తేదీన సుప్రీంకోర్టులో కేసు విచారణ నేపథ్యంలో అందుకు సంబంధిం చిన అంశాలపై కూడా వారు చర్చించినట్లు తెలిసింది. సాయంత్రం ఆరు గంటల వరకూ ప్రగతి భవన్‌లో కెసిఆర్,.కవిత,మంత్రులు సమాలోచనలు చేశారు.

**నేరుగా ఇంటికి వెళ్లి పూజలు**

ప్రగతి భవన్ నుంచి నేరుగా బంజారాహిల్స్‌లోని తన నివాసానికి వెళ్లిన కవిత... కుటుంబ సభ్యులతో కలిసి ఉగాది వేడుకలను ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు. తన ఆరాధ్య దైవానికి కవిత పూజలు నిర్వహించారు. అనంతరం కుటుంబ సభ్యులు తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు. చాలా రోజుల తర్వాత ఫ్యామిలీతో కలిసి ముచ్చటించారు. ఎంత బిజీ షెడ్యూల్ ఉన్నప్పటికీ ఉగాది పర్వదినాన్ని కుటుంబ సభ్యులతో జరుపుకోవడంలో ప్రాధాన్యత సంతరించుకుంది.ఉగాది పూజకు సంబంధించిన ఫోటోలను కవిత తన ట్విట్టర్ ద్వారా పంచుకున్నారు. ఈ ట్వీట్ చూసిన బిఆర్ఎస్ శ్రేణులు చాలా సంతోషం వ్యక్తం చేశారు.

ఉదయమే తెలుగు ప్రజలందరికీ ట్విట్టర్ వేదికగా కవిత శుభాకాంక్షలు తెలిపారు.' తెలుగింటి నూతన సంవత్సరం ఉగాది పండుగ సందర్భంగా ప్రజలంతా ప్రగతి పథంలో ముందుకు సాగాలని,ప్రతి ఇంటా ఆరోగ్యం-ఆనందంతో పాటు సిరిసంపదలు వెల్లివిరియాలని,రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ... ప్రజలందరికీ శోభకృత్ నామ సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు' అని కవిత ట్వీట్ చేశారు. ఆ తర్వాత భర్త అనిల్‌తో కలిసి దిగిన సెల్ఫీని కవిత పోస్ట్ చేశారు. ఈ పోస్టుకు బిఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున స్పందించాయి.' మీ విఘ్నాలన్నీ తొలిగి, మీరు కడిగిన ముత్యంలా తిరిగి ప్రజాక్షేత్రంలో మమేకం కావాలని తెలంగాణ ప్రజలంతా మనస్ఫూర్తిగా కోరుకుంటూ.... మీకు శోభకృత్ నామ సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్నారు.'అని వీరాభిమానులు కామెంట్స్ చేశారు.

# బిజెపి రాష్ట్రాల్లో పరుష పదాలతో ట్వీట్ చేసిన వారిని అరెస్టు

## మన దగ్గరా అలాగే సమాధానం ఇవ్వాలేమో: కెటిఆర్ ట్వీట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చి22:** బిజెపి పాలిత రాష్ట్రాల్లో పరుష పదాలతో ట్వీట్ చేసిన వారిని అరెస్ట్ చేస్తున్నారని... తెలంగాణలో మాత్రం ఏకంగా సిఎం,మంత్రులను దుర్భాషలాడుతూ అవమానకరంగా మాట్లాడుతునా సహిస్తున్నామని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, పరిశ్రమలు,ఐటీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన ట్వీట్ చేశారు.

పరుష పదాలతో ట్వీట్ చేసినందుకు బిజెపి పాలిత రాష్ట్రం కర్ణాటకలో కన్నడ నటుడు చేతన్‌ను అరెస్ట్ చేసిన విషయాన్ని కెటిఆర్ తన ట్విట్టర్‌లో ప్రస్తావించారు. తెలంగాణలోనూ అదే తరహాలో సమాధానం ఇవ్వాలేమోనని ఆయన వ్యాఖ్యానించారు. దీనిపై మీరేమంటారు? అంటూ ప్రజలను ఉద్దేశించి కెటిఆర్ ప్రశ్నించారు. భావ ప్రకటనా స్వేచ్ఛ... దూషించే స్వేచ్ఛ కాకూడదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

## వారం - వర్జ్యం

**23-3-2023 గురువారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం,
చైత్ర మాసం, శుక్ల పక్షం, కార్తి ఉత్తరాభాద్ర
విదియ రా.08-18; రేవతి సా.04-02
వర్జ్యం లేదు
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** ప్రయత్నాలు ఫలిస్తాయి. వ్యాపారులకు లాభదాయకం.

**వృషభం:** ఖర్చులు అధికం. అనుకున్న పనులు కాకపోవచ్చు, ఓర్పు అవసరం.

**మిథునం:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. అధికారులను కలుస్తారు.

**కర్కాటకం:** ప్రయత్నాలు ఫలిస్తాయి. వృత్తి ఉద్యోగులకు లాభదాయకంగా ఉంటుంది.

**సింహం:** గృహ లాభం. శుభ కార్యాలకు అధిక ధనం ఖర్చు చేస్తారు.

**కన్య:** క్రయ-విక్రయాలు లాభదాయకం. ఉద్యోగులకు ప్రశంసలు లభిస్తాయి.

**తుల:** విదేశీ వస్తువులపై మక్కువ ఏర్పడుతుంది. ప్రయాణ సూచనలున్నాయి.

**వృశ్చికం:** ఆరోగ్య సమస్యలుంటాయి. వృత్తి ఉద్యోగులకు బాగుంటుంది.

**ధనుస్సు:** రుణాలు చేస్తారు. సామాన్యంగా ఉంటుంది.

**మకరం:** ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది. రుణాలు చేయాల్సి వస్తుంది.

**కుంభం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. ఉన్నత పదవి లభిస్తుంది.

**మీనం:** ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది. ఆరోగ్య సమస్యలుంటాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:22/03/23

DAY - SINGAM SERIES Dr No:179
1st Prize Rs.100000/- 474329
2nd Prize Rs.7000/- 12477
3rd Prize Rs.3500/-
12133 18215 28389 29929 37442
47169 81676 92997 96342 98876
4th Prize Rs.200/-
0458 2988 4362 4817 5451 7316 7870
8667 8840 9924
5th Prize Rs.100/-
0325 0933 2580 3673 5848 6226 7448
8232 9221 9933
6th Prize Rs.50/-
0296 1689 3109 4517 5805 7334 9014
0493 1749 3383 4563 5809 7419 9039
0569 1872 3514 4689 6017 7484 9219
0616 1879 3541 4752 6091 7636 9307
0857 1896 3587 4933 6193 7637 9438
0859 1957 3748 5007 6237 7857 9481
1078 1969 3767 5097 6264 8052 9579
1163 1972 3866 5113 6473 8257 9599
1197 2042 3989 5123 6508 8333 9602
1230 2108 4024 5216 6602 8336 9965
1244 2467 4095 5585 6723 8470
1274 2611 4398 5635 6908 8515
1523 2661 4415 5673 6913 8713
1622 2770 4444 5765 6933 8982
1665 2802 4461 5804 7036 8990

DAY - KUIL SERIES Dr No:179
1st Prize Rs.100000/- 672836
2nd Prize Rs.7000/- 09291
3rd Prize Rs.3500/-
24349 35097 35490 42062 59420
61108 72146 81826 86092 99345
4th Prize Rs.200/-
1502 3062 3097 3807 5680 5689 6048
9016 9827 9932
5th Prize Rs.100/-
0466 1654 2189 3126 4254 5458 6708
8435 8617 9570
6th Prize Rs.50/-
0029 0936 2447 3504 5073 7425 8826
0105 1069 2457 3534 5148 7448 8860
0325 1130 2514 3959 5195 7737 8889
0345 1227 2516 4019 5574 7839 8906
0368 1491 2589 4082 5634 7985 8920
0430 1686 2599 4089 5649 8048 8996
0448 1708 2702 4209 5954 8093 9277
0506 1768 2753 4238 6323 8250 9370
0512 1773 2789 4321 6561 8315 9765
0662 1837 2940 4610 6623 8378 9990
0760 1855 3025 4650 6685 8387
0775 2152 3051 4719 7052 8442
0821 2234 3222 4879 7085 8460
0830 2337 3262 4969 7092 8682
0842 2427 3429 5018 7194 8704

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:22/03/23

DAY - ROSA SERIES Dr No:179
1st Prize Rs.100000/- 839452
2nd Prize Rs.7000/- 52294
3rd Prize Rs.3500/-
03106 07146 18874 22010 24956
40286 43605 98463 98980 99346
4th Prize Rs.200/-
0323 0359 1936 2401 2476 2785 5529
5735 5783 6732
5th Prize Rs.100/-
0892 2704 3650 3963 4602 6032 7179
8335 8977 9876
6th Prize Rs.50/-
0012 1209 2483 4314 4917 6643 8663
0238 1268 2535 4325 5308 6726 8865
0283 1412 2607 4403 5451 6750 8968
0342 1604 3161 4470 5491 6863 9142
0426 1685 3244 4501 5492 7291 9412
0451 1689 3272 4525 5738 7384 9432
0480 1729 3278 4529 5853 7395 9526
0482 1732 3324 4562 5909 7614 9537
0548 1798 3418 4590 6059 7787 9778
0669 1873 3565 4693 6154 7813 9825
0860 1877 3577 4771 6157 7957
0923 2024 3668 4774 6236 8037
0963 2255 3942 4777 6562 8222
1014 2365 4132 4862 6574 8449
1154 2477 4149 4878 6605 8653

DAY - DEAR SERIES Dr No:179
1st Prize Rs.100000/- 136943
2nd Prize Rs.7000/- 94800
3rd Prize Rs.3500/-
18754 21815 25111 34882 35557
36928 42618 65501 78676 86324
4th Prize Rs.200/-
0257 0588 0646 4394 4766 5917 7041
8720 8943 9667
5th Prize Rs.100/-
1534 1748 2211 2821 2835 3970 5356
7814 8125 9454
6th Prize Rs.50/-
0333 2476 4127 5471 6582 8122 8790
0370 2553 4129 5653 6738 8132 8837
0584 2571 4253 5716 6864 8325 8927
1085 2617 4390 5721 6883 8396 9075
1329 3106 4566 5779 7079 8429 9266
1479 3223 4703 5850 7101 8448 9313
1575 3227 4724 5963 7280 8493 9354
1595 3317 4785 5976 7287 8554 9361
1640 3321 4849 6034 7487 8560 9660
1663 3842 4852 6153 7527 8649 9899
1838 3880 5039 6172 7557 8704
1867 3896 5192 6186 7579 8727
1943 3921 5252 6190 7600 8742
2293 3950 5322 6482 7796 8771
2455 4107 5408 6576 8111 8785

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:22/03/23

DAY - THANGAM SERIES Dr No:179
1st Prize Rs.100000/- 934567
2nd Prize Rs.7000/- 97154
3rd Prize Rs.3500/-
02643 25510 41978 43039 56301
56566 58803 59193 66934 84330
4th Prize Rs.200/-
1021 2246 2496 3748 4550 6554 6914
7316 8326 8336
5th Prize Rs.100/-
0100 0627 2176 2705 4037 4204 4321
4502 6241 7538
6th Prize Rs.50/-
0131 1571 2922 4607 6513 7702 9073
0153 1652 3158 4642 6608 7704 9106
0231 1783 3221 4660 6625 7771 9122
0290 1965 3256 4664 6665 7846 9131
0527 2010 3370 4685 6699 7943 9140
0545 2061 3559 5009 6701 7957 9165
0705 2084 3659 5077 6703 7963 9735
0854 2310 3798 5080 6850 8005 9752
0880 2370 3982 5083 6859 8103 9846
0901 2383 3997 5219 7254 8242 9930
0975 2527 4380 5624 7315 8395
1093 2627 4396 5728 7354 8482
1186 2757 4426 5920 7416 8761
1464 2766 4449 5930 7541 8897
1487 2860 4531 6325 7648 9026

DAY - VAIRAM SERIES Dr No:38
1st Prize Rs.50000/- 358695
2nd Prize Rs.7000/- 29400
3rd Prize Rs.3500/-
27726 32047 49213 52390 55445
59762 61319 65410 78655 97459
4th Prize Rs.200/-
0844 1142 1499 2018 2274 2655 4171
5005 5882 9468
5th Prize Rs.100/-
1093 1306 1532 4264 4663 5655 6134
6429 7108 9382
6th Prize Rs.50/-
0237 1758 3652 4974 6630 7989 9277
0269 1789 3862 4991 6650 8149 9293
0287 1824 4000 5042 6775 8150 9307
0518 1891 4099 5149 6836 8153 9320
0602 2042 4296 5304 6860 8159 9374
0644 2241 4299 5308 6971 8168 9529
0676 2601 4312 5526 7053 8171 9683
1145 2636 4436 5604 7291 8191 9712
1154 3100 4584 5640 7313 8462 9749
1185 3117 4628 5784 7458 8794 9765
1510 3190 4629 5838 7628 8828
1617 3372 4630 5849 7665 8886
1667 3431 4673 6255 7853 8978
1745 3519 4772 6452 7895 8997
1754 3569 4780 6511 7938 9001

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:22/03/23

DAY - NALLANERAM SERIES Dr No:179
1st Prize Rs.50000/- 562196
2nd Prize Rs.7000/- 59104
3rd Prize Rs.3500/-
02322 03035 06282 12396 40026
44134 45424 46672 62846 88905
4th Prize Rs.200/-
0991 2047 2075 2120 3544 4829 5917
5959 6420 9536
5th Prize Rs.100/-
1699 1997 3037 3180 3791 4211 4679
5550 6400 7977
6th Prize Rs.50/-
0128 1247 2728 3921 5272 6991 8893
0272 1426 3098 4019 5281 7161 9002
0315 1514 3109 4059 5325 7241 9151
0363 1524 3190 4079 5446 7331 9207
0463 1651 3258 4311 5498 7371 9400
0536 1681 3277 4413 5549 7383 9423
0537 1754 3278 4498 5572 7408 9585
0563 1776 3406 4599 5934 8218 9693
0652 1880 3540 4666 6172 8223 9862
0728 1959 3556 4786 6284 8485 9914
0737 1963 3608 5009 6386 8517
0760 2066 3803 5022 6561 8524
1070 2506 3866 5121 6829 8631
1210 2574 3897 5158 6830 8808
1242 2633 3911 5251 6904 8858

DAY - MANI SERIES Dr No:38
1st Prize Rs.50000/- 499592
2nd Prize Rs.7000/- 83868
3rd Prize Rs.3500/-
18835 26588 28099 32520 34458
52453 75691 79784 80164 90250
4th Prize Rs.200/-
0338 1716 2056 2866 6180 6736 8231
8245 9334 9899
5th Prize Rs.100/-
2012 2920 3190 4280 4483 5046 5745
6454 8898 9865
6th Prize Rs.50/-
0001 2283 4051 5383 6722 7497 9255
0026 2551 4061 5409 6805 7547 9376
0134 2617 4157 5466 6809 7656 9476
0243 2704 4281 5593 6812 7806 9523
0260 3000 4355 5604 7025 7945 9629
0568 3004 4593 5633 7076 8035 9635
0907 3151 4917 5650 7095 8137 9787
0994 3345 4967 5698 7110 8301 9824
1071 3442 4977 5838 7137 8482 9845
1471 3481 5123 5906 7143 8706 9931
1512 3536 5194 6036 7252 8732
1651 3564 5196 6188 7291 8809
1659 3768 5223 6390 7371 9027
2188 3993 5331 6498 7385 9182
2223 4003 5359 6598 7413 9198

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:22/03/23

DAY - KUMARAN SERIES Dr No:179
1st Prize Rs.50000/- 164549
2nd Prize Rs.7000/- 42634
3rd Prize Rs.3500/-
08723 12531 16252 17261 27625
47230 55768 59283 67660 98109
4th Prize Rs.200/-
0058 3323 3689 3912 3997 4295 5367
6216 7849 8427
5th Prize Rs.100/-
2704 3067 4876 5886 5960 6052 7291
7534 8234 8857
6th Prize Rs.50/-
0065 1628 3577 4738 6035 7757 9248
0230 1854 3606 4758 6094 7904 9300
0258 1978 3755 5092 6268 7938 9307
0279 2049 3938 5101 6317 8169 9445
0296 2165 4035 5105 6456 8181 9472
0376 2332 4050 5129 6462 8185 9666
0417 2623 4289 5225 6634 8340 9769
0617 2698 4337 5229 6637 8355 9841
0666 2858 4486 5256 6844 8413 9904
0722 2972 4499 5332 6885 8450 9925
0747 3133 4542 5371 6906 8465
0755 3233 4587 5460 6954 8553
0955 3316 4609 5634 7071 8730
1202 3348 4639 5831 7086 8834
1311 3497 4676 5982 7750 8865

DAY - VISHNU SERIES Dr No:179
1st Prize Rs.50000/- 243824
2nd Prize Rs.7000/- 85375
3rd Prize Rs.3500/-
01126 09490 11280 12455 24462
28862 42863 50320 87938 93030
4th Prize Rs.200/-
0306 1431 1593 2196 6132 6138 6720
7757 8674 8745
5th Prize Rs.100/-
2163 3106 3327 4223 5286 5344 5376
7146 8019 9196
6th Prize Rs.50/-
0118 1451 2888 4956 6357 8066 9215
0348 1645 2924 4991 6395 8103 9233
0482 1789 3088 5027 6731 8131 9259
0611 1796 3172 5089 6755 8283 9311
0612 1905 3219 5277 6808 8344 9312
0631 2075 3270 5283 6827 8348 9428
0665 2252 3367 5314 6967 8383 9516
0777 2388 3495 5406 7089 8685 9534
1030 2559 3799 5629 7133 8737 9668
1074 2638 4190 5690 7165 8904 9680
1085 2669 4377 5729 7357 8923
1092 2688 4464 5821 7414 8974
1110 2690 4594 5853 7774 8975
1236 2817 4802 5891 7793 9117
1359 2879 4886 6197 8024 9137

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:22/03/23

SWARNALAXMI SERIES Dr No:179
1st Prize Rs.50000/- 625983
2nd Prize Rs.7000/- 35872
3rd Prize Rs.3500/-
13685 24506 35792 37556 42687
55741 63248 64325 89451 94678
4th Prize Rs.200/-
3549 4754 5653 6317 6365 6902 8518
8568 8731 9447
5th Prize Rs.100/-
0245 0382 2078 3730 4255 4773 5857
5862 6833 7108
6th Prize Rs.50/-
0105 1433 3124 4428 5784 6863 8719
0238 1605 3263 4535 5890 7054 8774
0251 1812 3382 4540 5996 7181 9000
0261 1865 3445 4622 6012 7303 9009
0372 1901 3560 4725 6065 7403 9498
0405 1914 3584 4822 6227 7499 9581
0412 2001 3622 4856 6403 7564 9678
0441 2062 3799 5048 6410 7638 9694
0568 2080 3859 5085 6439 7873 9790
0609 2301 4008 5392 6527 7934 9989
0746 2328 4043 5477 6698 7973
1064 2339 4052 5490 6763 8028
1147 2414 4191 5621 6796 8148
1210 2657 4264 5735 6845 8329
1300 2862 4298 5742 6853 8504

DAY - LION SERIES Dr No:38
1st Prize Rs.50000/- 946581
2nd Prize Rs.7000/- 59804
3rd Prize Rs.3500/-
13631 21674 30475 42357 46953
64283 72856 76734 84790 95795
4th Prize Rs.200/-
0636 1058 2248 2865 5880 7583 7766
7816 8030 9714
5th Prize Rs.100/-
2072 2296 2383 3820 6850 7754 9151
9595 9748 9842
6th Prize Rs.50/-
0106 1475 3170 4493 6286 7732 9319
0377 1668 3203 4658 6536 7748 9457
0407 1713 3305 4771 6801 7771 9568
0605 1754 3341 4786 6893 7837 9578
0674 1789 3621 4792 6922 8001 9584
0703 1865 3666 5157 7030 8098 9589
0974 1879 3683 5194 7143 8196 9765
1009 2118 3696 5267 7328 8297 9811
1080 2255 3768 5335 7341 8340 9813
1132 2360 3956 5479 7380 8460 9877
1184 2570 3961 5521 7489 8656
1234 2645 4128 5664 7518 8918
1273 2707 4265 5710 7560 8989
1287 2939 4310 6068 7614 9228
1412 3167 4423 6115 7634 9247

# 'లీకేజి'లో మరికొందరు?

ఈ స్కాంలో అరెస్టయిన తొమ్మిది మంది నిందితులను సిట్ అధికారులు ఐదవ రోజు ఏడు గంటల పాటు వి చారించారు. రాష్ట్రంలో సంచలనం రేపి అటు నిరుద్యోగులు, ఇటు రాజకీయ పార్టీల నుంచి తీవ్ర ఆందోళనకు కారణమైన టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ స్కాం రోజుకో మలుపు తిరు గుతోంది. ఈ గోల్‌మాల్‌లో నిందితులుగా వున్న టిఎస్‌పిఎస్‌సి కార్యదర్శి అనితా రామచంద్రన్ పిఎ ప్రవీణ్, సిస్టం అడ్మినిస్ట్రేటర్‌గా వున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగి రా జశేఖర్, మహబూబ్‌నగర్‌లో గురుకుల పాఠశాలలో హిందీ టీచర్‌గా వున్న రేణుక, వికారాబాద్ జిల్లాలో డిఆర్‌డిఎ ఉద్యోగిగా వున్న ఆమె భర్త డాక్యా నాయక్, వీరి బంధువులైన మహబూబ్‌నగర్ వాస్తవ్యులు కేతావత్ నీలేష్ నాయక్, కేతావత్ రాజేశ్వర్, పతివత్ గోపాల్ నాయక్, మేడ్చల్ పోలీసు స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా వున్న కేతా వత్ శ్రీనివాస్, మరో బంధువు కేతావత్ రాజేందర్ నాయక్‌లను సిట్ అధికారులు ఐదు రోజులుగా భిన్న కోణాల్లో విచారిస్తుండడం తెలిసిందే. వీరి విచారణ గురువారం తో ముగియనుంది. అనంతరం వీరిని తిరిగి కోర్టులో హాజరుపరిచి చంచల్‌గూడ జైలుకు తరలించాల్సి వుండడంతో ఈ లోపుగా ఈ స్కాంలో మరిన్ని నిజాలు వెలికి తీసేందుకు సిట్ అధికారులు ప్రయత్నాలు చేయసాగారు. వీరి విచారణ హిమాయత్‌నగర్‌లోని సిట్ కార్యాలయంలో జరుగుతుండగా ఇదే సమయంలో కొందరు నింది తులను నాంపల్లిలోని టిఎస్‌పిఎస్‌సి కార్యాలయానికి తీసుకువెళ్లి నేరం జరిగిన తీరును వారిచేత మళ్లీ చేయించి పరిశీలించారు. టిఎస్‌పిఎస్‌సి ఛైర్మన్ జనార్ధన్ రెడ్డి పేషీలో సెక్షన్ ఆఫీసర్‌గా వున్న శంకరలక్ష్మి కంప్యూటర్‌ను రాజశేఖర్, ప్రవీణ్‌లు హ్యాక్‌చేసి దాని నుంచి గ్రూప్ వన్ ప్రిలిమ్స్‌తో పాటు ఏఈ, టౌన్ ప్లానింగ్, వెటర్నరీ అసి స్టంట్ పరీక్షల ప్రశ్నా పత్రాలను కాజేయడం తెలిసిందే. దీంతో పాటు మరికొన్ని పరీక్షల ప్రశ్నా పత్రాలను కూడా వీరు కాజేసినట్లు సిట్ విచారణలో తేలింది. ఈ క్రమం లో రాజశేఖర్, ప్రవీణ్, రేణుకల ఇళ్లలో సోదాలు చేసిన సిట్ అధికారులు అక్కడ లభించిన ప్రశ్నా పత్రాలను జప్తు చేశారు. ఈ విచారణ ఇలా కొనసాగుతుండగానే టిఎ స్‌పిఎస్‌సి నిర్వహించిన గ్రూప్ వన్ పరీక్షలో ప్రవీణ్ 103 మార్కులు సాధించడంపై అనుమానాలు వచ్చాయి. ఇదే సమయంలో రాజశేఖర్ సొంత గ్రామం సిరిసిల్లాలో ని మల్యాలలో కూడా కొందరికి వందకు పైగా మార్కులు రావడం సంచలనం రేపాయి. దీంతో పాటు మంత్రి కెటిఆర్ పిఎ తిరుపతి స్వగ్రామంలో కూడా అనేక మం దికి వందకు పైగా మార్కులు వచ్చాయని పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌లు ఆరోపించడం సంచలనం రేపింది. ఈ ఆరోపణలపై వి చారణ చేసిన సిట్ అధికారులకు ఇందులో కొంతవరకు నిజం వుందని తేలినట్లుగా తెలిసింది. సిరిసిల్లాలోని ఒక మండలంలో వంద మందికి పైగా అభ్యర్థులకు గ్రూప్ వన్ ప్రిలిమ్స్‌లో వందకు పైగా మార్కులు వచ్చాయని, వీరంతా మెయిన్స్‌కు క్వాలిఫై అయ్యారని సిట్ విచారణలో తేలినట్లు సమాచారం. వీరందరి వివరాలు సేకరిం చిన సిట్ అధికారులు వీరిని విచారణ చేసేందుకు సిద్ధమవుతున్నారు. వీరంతా నిజంగానే కష్టపడి చదివి ఇన్ని మార్కులు సాధించారా...? లేదా రాజశేఖర్, ప్రవీణ్‌ల నుంచి ప్రశ్నా పత్రం కొనుగోలు చేసి మార్కులు అందుకున్నారా...? అనే కోణంలో విచారణకు సిట్ అధికారులు సిద్ధమవుతున్నారు. ఇదే సమయంలో టిఎస్‌పిఎస్‌సిలో పనిచేస్తున్న పది మందికి పైగా ఉద్యోగులు గ్రూప్ వన్ ప్రిలిమ్స్ రాసి అందరు మెయిన్స్‌కు క్వాలిఫై అయినట్లు సిట్ విచారణలో తేలింది. ఇందులో కొందరు రాజశేఖర్, ప్రవీ ణ్‌ల నుంచి గ్రూప్ వన్ ప్రిలిమ్స్ పేపర్ తీసుకుని దీని ఆధారంగా క్వాలిఫై అయినట్లు సిట్ అధికారులు అనుమానిస్తున్నారు. వీరిలో సురేష్ అనే ఉద్యోగి అందరి కంటే ఎక్కువ మార్కులు సాధించినట్లు సిట్ అధికారులు గుర్తించి అతన్ని విచారణకు పిలిపించి పలు అంశాలపై ప్రశ్నించింది. పేపర్ లీక్ అంశంపై టిఎస్‌పిఎస్‌సి ఛై ర్మన్ జ నార్ధన్ రెడ్డి పేషీలో సెక్షన్ ఆఫీసర్ శంకరలక్ష్మిని సిట్ అధికారులు మంగళవారం గంటకు పైగా విచారించడం తెలిసిందే. శంకరలక్ష్మి కంప్యూటర్‌ను హ్యాక్ చేసిన రాజశే ఖర్, ప్రవీణ్‌లు పాస్‌వర్డ్‌ను తస్కరించి ప్రశ్నా పత్రాలు ఎలా కాజేశారనే దానిపై సిట్ అధికారులు ఆమెను ప్రశ్నించి వివరాలు సేకరించారు. తాజాగా ఇదే కేసు కు సం బంధించి బుధవారం నాడు సురేష్ అనే ఉద్యోగిని విచారించారు. వీరితో పాటు టిఎస్‌పిఎస్‌సిలో పనిచేస్తున్న 42 మందిని విచారించేందుకు సిట్ నిర్ణయించి వీరందరి కి నోటీసులు జారీ చేసింది. వీరిని గురువారం నుంచి వరుసగా విచారించే వీలుంది. మరోవైపు ఈ స్కాంలో అరెస్టయిన తొమ్మిది మంది నిందితులను సిట్ అధికారులు ఐదవ రోజు ఏడు గంటల పాటు విచారించారు. హిమాయత్‌నగర్‌లోని సిట్ కార్యాలయంలో ఈ విచారణ జరిగింది. నిందితుల నుంచి మరింత సమాచా రం రాబ ట్టిన సిట్ అధికారులు దీని ఆధారంగా టిఎస్‌పిఎస్‌సిలో పనిచేస్తున్న పది మందికి పైగా ఉద్యోగులు గ్రూప్ వన్ ప్రిలిమ్స్ పరీక్ష రాసి మెయిన్స్‌కు క్వాలిఫై అయినట్లు నిర్ధారణకు వచ్చారు. ఇందులో కొందరు రాజశేఖర్, ప్రవీణ్‌ల నుంచి ప్రశ్నా పత్రం అందుకుని తదుపరి పరీక్షకు అర్హత సాధించినట్లు సిట్ అధికారులు తేల్చారు.

**నిందితుల బ్యాంకు లావాదేవీలు, ఆస్తులపై విచారణ, సెల్‌ఫోన్, వాట్సాప్ చాటింగ్‌లపై విశ్లేషణ**

ఇదిలావుండగా టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ స్కాంలో సిట్ అధికారులను ఓవైపు నిందితులను ఒకే చోట వుంచి ప్రశ్నించడంతో పాటు వేరు వేరుగా వుంచి విచారించారు. ఈ స్కాంలో ముఖ్య భూమిక వహించింది రాజశేఖర్, ప్రవీణ్, రేణుక కావడంతో వీరిపైనే సిట్ ప్రధానంగా దృష్టి సారించింది. వీరి బ్యాంకు లావాదేవీలు, ఆస్తులపై విచారించిన సిట్ అధికారులు ఇదే సమయంలో సెల్‌ఫోన్, వాట్సాప్ చాటింగ్‌లపై విశ్లేషణ చేబట్టారు. దీంతో పాటు అందరు నిందితుల బ్యాంకు లావాదేవీలు, ఆస్తుల పై విచారణ చేయడంతో పాటు వారి సెల్‌ఫోన్, వాట్సాప్ చాటింగ్‌లపై విశ్లేషణ చేయసాగారు. ఈ కేసులో రాజశేఖర్, ప్రవీణ్‌లు కీలకంగా వ్యవహరించడంతో వారి గత చరిత్ర గురించి సిట్ అధికారులు ఆరా తీయసాగారు. రాజశేఖర్ టిఎస్‌పిఎస్‌సిలోకి ఎవరిసిఫార్సుతో ఉద్యోగంలోకి చేరాడనే దానిపైనా సిట్ అధికారులు విచారణ చేబట్టారు. కెటిఆర్ పిఎ తిరుపతి సిఫార్సుతోనే రాజశేఖర్‌టిఎస్‌పిఎస్‌సిలో టెక్నాలజి విభాగంలో సిస్టం అడ్మినిస్ట్రేటర్‌గా ఉద్యోగం పొందాడని ఆరోపణలు రావడం తెలిసిందే. ఇందులోని నిజానిజాలను సిట్ అధికారులు వెలికితీయసాగారు. కాగా ఈ కేసులో తొమ్మిది మంది నిందితుల విచారణ గురువారంతో ముగియనుంది.

# వ్యయం జనానికి

పంచాంగం చెప్పుకొచ్చారు. పరస్పరం రాజకీయ విమర్శలతో సాగిన వీరిద్దరి పంచాంగం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. కవిత ఈడీ విచారణ, టిఎస్‌పిఎస్సీ ప్రశ్నపత్రం లేకేజీ వ్యవహారం రాజకీయ వర్గాల్లో కా రేపుతున్న సమయంలో తాజాగా ఉగాది పంచాంగం రాజకీయ వేడిని మరింత పెంచింది.

**మంత్రి కెటిఆర్ చెప్పిన పంచాంగం ఇలా...**

ఉగాది వేళ ఐటీ శాఖ మంత్రి కెటిఆర్ వినూత్నంగా కెటిఆర్ ట్వీట్ చేశారు. **'ఆదాయం:** ఆదానికీ, వ్యయం: జనానికి, బ్యాంకులకు, అవమానం: నెహ్రూకి,రాజపూజ్యం: గుజరాతీ గుంపుకి. బస్, బ్రజీమానం భజగోవిందం! దేశీయ ఉగాది పంచాంగం సమాప్తం' అని ట్విట్టర్‌లో పేర్కొన్నారు.

**బండి సంజయ్ ట్వీట్....**

'ఆదాయం: కల్వకుంట్ల కుటుంబానికి,వ్యయం: తెలంగాణ రాష్ట్రానికి,అవమానం:ఉద్యమ వీరులకు,అమరుల త్యాగాలకు, రాజపూజ్యం: ఉద్యమ ద్రోహులకు, దొంగలకు. తుస్... పిట్టల దొర,తుపాకీచంద్రుల గడీల పంచాయితీ లెక్క. తెలుడే తరువాయి. పతనం ఇక షురావాయే!!' అని ట్వీట్ చేశారు.

# రద్దు చేయాలి

అప్లికేషన్ ఇచ్చినట్లు తెలిపారు. మంత్రి కెటిఆర్‌తో పాటు టిఎస్‌పిఎస్‌సి ఛైర్మన్ జనార్ధన్‌రెడ్డి, సెక్రటరీ అనితా రామచంద్రన్‌ను ప్రాసిక్యూట్ చేయడానికి కాంగ్రెస్‌కు అవకాశం ఇవ్వాలని గవర్నను కోరామని తెలిపారు. టిఎస్‌పిఎస్‌సి బోర్డు సభ్యులు కేసును ప్రభావితం చేసే అవకాశం ఉన్నందున విచారణ పూర్తయ్యే వరకు గవర్నర్ తనకున్న విశేష అధికారాలతో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను రద్దుచేయాలని కోరామన్నారు. ఇందుకు గవర్నర్ సానుకూలంగా స్పందించారని, లీగల్ ఒపినియన్ తీసుకుని నిర్ణయం తీసుకుంటామని గవర్నర్ చెప్పారని రేవంత్ తెలిపారు.

# సత్వర కార్యాచరణ

220.65 కోట్ల వ్యాక్సిన్‌డోసులు వేసినట్లు కూడా వివరించారు. ప్రస్తుతం వాతావరణపరిస్థితుల దృష్ట్యా వచ్చే మార్పులతోకూడా కేసులుపెరుగుతున్నాయని, ప్రత్యేకించి ఇన్‌ఫ్లుయేంజాపై రాష్ట్రాలను అప్రమత్తంచేస్తున్నట్లు ఆరోగ్యశాఖ అధికారులు మోడీకి వివరించారు. సమీక్షలో వైద్యఆరోగ్యశాఖ మంత్రిమన్సుక్ మాండవీయ, ప్రిన్సిపల్ కార్యదర్శి రాజేష్‌భూషణ్, ఐసిఎంఆర్, ఇన్సాకాగ్ ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు. ఇప్పటికే దేశంలోని ఆరు రాష్ట్రాల్లో కేసుల ఉధృతిపై కేంద్ర ఆరోగ్యశాఖ లేఖలు రాసింది. తక్షణ కార్యాచరణ అమలుచేయాలని వైరస్ కట్టడి సన్నద్ధతను పెంచుకోవాలనిసూచించింది.

# ప్రపంచదేశాలకు కేస్‌స్టడీగా 'జామ్'

## టెలికాం కార్యక్రమంలో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, మార్చి 22:** టెలికాం వినియోగదారుడి స్థాయిలో ఉన్న భారత్ ఆ సాంకేతికతను ఇపుడు భారీగా ఎగుమతులు చేసేదిశగా అడుగులు వేస్తోందని ప్రధానమంత్రి నరేంద్రమోడీ పేర్కొన్నారు. భారత్‌లో అమలయిన జామ్, అంటే జన్‌ధన్, ఆధార్, మొబైల్ లింకింగ్ ప్రపంచదేశాలకు ఒక అధ్యయన పథకంగా నిలిచిందన్నారు. ఢిల్లీలోని ఇంటర్నేషనల్ టెలికమ్యూనికేషన్ యూనిట్ ప్రాంతీయ కార్యాలయం ఇన్నొవేషన్ సెంటర్‌ఇుప్రారంభించిన ఆయన 5జి సాంకేతికతను అత్యంత వేగంగా అందుబాటులోకి తెస్తున్న దేశాల్లో భారత్‌కూడా ఒకటని అన్నారు. 5జి మొదలుపెట్టిన 120 రోజుల్లోనే 125 నగరాలకు ఈసేవలు విస్తరించామన్నారు. 4జి కంటే ముందు భారత్‌కేవలం ఒక టెలికాం యూజర్ మాత్రమేనని కానీ ఇపుడు టెలికాం టెక్నాలజీని భారీ స్థాయిలో ఎగుమతిచేసేదిశగా వేగంగా ముందుకుపోతున్నామన్నారు. రానున్న రోజుల్లో కొత్తంగా 100కుపైగా 5జి ల్యాబ్‌లు ఏర్పాటుచేస్తామని, దేశీయ అవసరాలకు అనుగుణంగా విభిన్నమైన 5జి అప్లికేషన్లను అభివృద్ధి చేసేందుకు ఈ ల్యాబ్‌లు తోడ్పడతాయన్నారు. 2014లో దేశంలో 25 కోట్లమంది ఇంటర్నెట్ యూజర్లు ఉంటే ప్రస్తుతం అది 85 కోట్లకు చేరిందని, 5జి టెక్నాలజీ అందుబాటులోకి తెచ్చిన ఆరునెలల్లోనే మనం 6జి గురించి మాట్లాడుతున్నామన్నారు. గత తొమ్మిదేళ్లలో ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో 25 లక్షల కిలోమీటర్ల ఆప్టికల్ ఫైబర్‌ను వేసామని, జెఎ ఎం(జామ్) జన్‌ధన్, ఆధార్ మొబైల్ ఈ మూడింటివల్ల సాధించిన ప్రగతి ప్రపంచానికే ఓ కేస్‌స్టడీగా మారిందని ప్రధానిమోడీ పేర్కొన్నారు. టెలికాం రంగంలో ఎంతో పురోగతి సాధిస్తున్న ఈ దశాబ్దాన్ని టెకేడ్‌గా అభివర్ణించిన ప్రధానిమోడీ భారత్ 6జి విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించారు. దీనితోపాటు 6జి పరిశోధన అభివృద్ధి టెస్ట్‌బెడ్‌ను కూడా ప్రారంభించారు. ఇదిలా ఉంటే ఐటియు అనేది ఐక్యరాజ్యసమితి లోని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీస్‌కు సంబంధించిన ప్రత్యేక విభాగమని దీని ప్రధానకార్యాలయం జెనీవాలో ఉంది. గతంలో ఐటియుతో చేసుకున్న ఒప్పందం ప్రకారం భారత్‌లోప్రాంతీయ కార్యాలయం ఏర్పాటు చేసారు. భారత్‌తోపాటు నేపాల్, భూటాన్, బంగ్లాదేశ్, శ్రీలంక, మాల్దీవులు, ఆఫ్ఘనిస్తాన్, ఇరాన్‌దేశాలకు ఈకార్యాలయం సహాయ సహకారాలను అందిస్తోంది.

# మన్‌కీబాత్ 100వ ఎపిసోడ్ ప్రపంచ వ్యాప్తంగా ప్రసారం




**న్యూఢిల్లీ, మార్చి 22:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రతి నెలవారీగా నిర్వహించే రేడియో కార్యక్రమం మన్‌కీబాత్‌గాప్రసారం అవుతున్న సంగతి తెలిసిందే. ఈసారి మన్‌కీబాత్ 100వ ఎపిసోడ్ ఇపుడు ప్రపంచ వ్యాప్తంగా ప్రసారం చేసేందుకు కేంద్ర సమాచారశాఖతోపాటు భారతీయ జనతా పార్టీకూడా సన్నాహాలు చేస్తున్నాయి. ప్రధానమంత్రి మోడీ ఇపుడు గ్లోబల్‌నేత అని ఆకారణంగానే ప్రపంచవ్యాప్తంగా మన్‌కీబాత్ కార్యక్రమం ప్రసారం చేయనున్నామని, మోడీ పనితీరును ప్రపంచదేశాలన్నీ అభినందిస్తున్నాయని, ప్రజలు ఆయన మాటలను వినాలనుకుంటున్నారని, ప్రధాని మన్‌కీబాత్ కార్యక్రమం సాధ్యమైనన్ని దేశాల్లోప్రసారంచేయడమే మాలక్ష్యం అని బిజెపి నేతలు చెపుతున్నారు. మన్‌కీబాత్‌సిరీస్‌లో మోడ ప్రస్తావించిన ప్రతిభావంతులందరినీ గౌరవించడంతోపాటు ముఖ్యమంత్రులు, గవర్నర్‌లు ఆయా రాష్ట్రాల్లో వారిని ఆహ్వానిస్తారని, అంతగాప్రచారానికి నోచుకోని ఈప్రముఖులందరినీ ఢిల్లీకి కూడా ఆహ్వానిస్తామని ఆ వర్గాలు తెలిపాయి. అనేక విశేషాలతో 100వ ఎపిసోడ్ ప్రసారంచేయనున్నట్లు బిజెపి ప్రకటించింది. ప్రతి లోక్‌సభ నియోజకవర్గంలో 100 ప్రాంతాల్లో100 మంది చొప్పున కూర్చుని ప్రధాని మన్‌కీబాత్ వినే ఏర్పాట్లుచేస్తున్నారు. డాక్టర్లు, ఇంజనీర్లు, టీచర్లు, సామాజిక కార్యకర్తలు ఇతర వర్గాలవారు ఈకార్యక్రమంలో పాల్గొంటారు. పద్మభూషన్, పద్మవి భూషణ్ గౌరవం అందుకున్నవారి స్పందనలు కూడా వినే అవకాశం ఉంది. ఈనెల 30వ తేదీ 100వ ఎపిసోడ్‌ప్రసారం అవుతుంది. ఈ ఎపిసోడ్ విజయవంతంగా ప్రసారంచేసేందుకు వీలుగా లక్షకుపైగా బూత్‌లలో టెలికాస్ట్‌చేయాలని బిజెపి కసరత్తులు ముమ్మరంచేసింది. 2014 అక్టోబరు3న మన్‌కీబాత్ తొలి ఎపిసోడ్ ప్రారంభించారు. వివిధ రంగాల్లో ప్రతిభావంతులైనప్పటికీ ఏమాత్రం గుర్తింపునకు రాని వారిసేవలను మన్‌కీబాత్‌ద్వారా వెలుగులోకి తేవడం జరుగుతోంది. వీటితోపాటు వాతావరణ మార్పులు, వ్యవసాయం కళలు, సంస్కృతి, ఆరోగ్యం వంటి అంశాలను సందర్భానుసారంగా ఈకార్యక్రమంలో ప్రస్తావించారు. యావత్‌దేశాన్ని ఏకతాటిపైకి తీసుకురావడం, సమిష్టి అభివృద్ధి సాధన లక్ష్యంగా మన్‌కీబాత్‌ముందుకు సాగుతోందని బిజెపి మద్దతిస్తోంది.

## ఢిల్లీ లిక్కర్ స్కాం...సిసోడియా జుడీషియల్ రిమాండు పొడిగింపు

**హైదరాబాద్, మార్చి 22, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా జుడిషియల్ రిమాండు మరోసారి పొడిగించారు. గడచిన వారం రోజులుగా ఈడీ కస్టడీలో వున్న సిసోడియా ఈ గడువు ముగియడంతో బుధవారం నాడు ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో ఈడీ అధికారులు హాజరు పరిచి రిమాండును పొడిగించాలని కోరారు. ఈడీ అధికారుల వినతిని మన్నించిన కోర్టు సిసోడియాకు ఏప్రిల్ ఐదవ తేదీ వ రకు రిమాండు విధించింది. దీని తరువాత సిసోడియాను భద్రత మధ్య తీహార్ జైలుకు తరలించారు. మరోవైపు సిసోడియా బెయిల్ పిటిషన్‌పై సిబిఐ ప్రత్యేక కోర్టు వి చారణను శనివారానికి వాయిదా వేసింది. సిసోడియాకు లిక్కర్ స్కాంలో బెయిల్ వస్తుందా? లేదా? అనేది శనివారం తేలనుంది.

## మహాత్మాగాంధీ మనవరాలు ఉషాగోఖని కన్నుమూత



**ముంబయి, మార్చి 22:** మహాత్మాగాంధీ మనవాలు ఉషా గోకని ముంబయిలో కన్నుమూశారు. ఆమె వయసు 89 సంవత్సరాలు. గత అయిదేళ్లుగా ఆమె అనారోగ్యంతో బాధపడుతున్నారు. రెండేళ్లుగా మంచానికే పరిమితమ య్యారు. ముంబయిలోని గాంధీ స్మారక నిధికి గతంలో ఆమె ఛైర్ పర్సన్‌గా పనిచేశారు. గాంధీ స్థాపించిన వార్ధా సేవాగ్రామ్ ఆశ్రమంలో గోకనీ బాల్యం గడించింది.

## సీమలో ప్యాసింజర్ రైళ్ల రద్దు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, మార్చి 22 ప్రభాతవార్త :**రాయలసీమ ప్రాంతంతోపాటు, నైరుతి రైల్వేలలో జరుగుతున్న రైల్వే అభివృద్ధి పనుల కారణంగా ఇప్పటికే రద్దు చేసిన పలు రైళ్లను ఈనెల ఆఖరు పొడిగించడంతోపాటు, మరికొన్ని రైళ్లను దారి మళ్ళించి నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. నంద్యాల-కడప-నంద్యాల మధ్య తిరిగే నెంబర్ 07284/85 ప్రత్యేక ప్యాసింజర్ రైలును, గుంతకల్లు-రాయచూరుల మధ్య తిరిగే నెంబర్ 07799 ప్రత్యేక ప్యాసింజర్ రైలును, బీజాపూర్- రాయచూరుల మధ్య తిరిగే నెంబర్ 07663 ప్రత్యేక ప్యాసింజర్ రైలు సర్వీసుల రద్దును ఈ నెల 31 వరకు పొడిగించారు. అలాగే రాయచూరు-గుంతకల్లు మధ్య తిరిగే నెంబర్07800, రాయ చూరు నుంచి బీజాపూర్ వెళ్లే నెంబర్ 07664 ప్రత్యేకప్యాసింజర్ రైళ్లరద్దును ఏప్రిల్ 1 వరకు పొడిగించామన్నారు. వీటితోపాటుగా, బెంగుళూరు- ధర్మవరం-బెంగుళూరులకు ఏప్రిల్ 01, 06, 29 తేదీల్లో బయల్దేరాల్సిన నెంబర్ 06595/96 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను కూడా రద్దు చేశారు. ఈ నెల 31న శుక్రవారం పూరి నుంచి యశ్వంత పూర్‌కు బయల్దేరే నెంబర్ 22883 పూరి గరీబ్ రథ్ వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలును నంద్యాల, యర్రగుంట్ల, రేణిగుంట, జోలార్‌పేట, హెబ్బల్, బన్స్‌వాడిల మీదుగా మళ్లించారు.

## మోడీ వ్యతిరేక పోస్టర్ల కలకలం

### 100 ఎఫ్‌ఐఆర్‌లు, ఆరుగురి అరెస్టు

**న్యూఢిల్లీ, మార్చి 22:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి వ్యతిరేకంగా దేశ రాజధానిలో వేల సంఖ్యలో పోస్టర్లు వెలవడం కలకలం సృష్టించింది. మోడీ హటావో దేశ్ బచావో పేరుతో నగరంలోని పలు ప్రాంతాల్లో కొన్ని రోజులుగా పోస్టర్లు దర్శనమిస్తున్నాయి. వీటిపై చర్యలకు ఉపక్రమించిన ఢిల్లీ పోలీసులు ఇప్పటి వరకు 100 ఎఫ్‌ఐఆర్‌లు నమోదు చేశాయి. ఆరుగురిని అరెస్టు చేసి విచారిస్తున్నామని ఢిల్లీ పోలీసులు వెల్లడించారు. పోస్టర్లకు సంబంధించి ఆమ్ ఆద్మీ పార్టీ కార్యాలయం నుంచి బయటకు వస్తోన్న ఓ వ్యానును అడ్డుకున్న పోలీసులు అందులో ఉన్న వారిని అదుపులోకి తీసుకున్నారు. వ్యానులో ఉన్న కొన్ని వేల పోస్టర్లను సీజ్ చేశారు. అయితే ప్రింటింగ్ ప్రెస్‌కు సంబంధించిన సమాచారం ఆ పోస్టర్లపై లేదని ఢిల్లీ పోలీస్ ప్రత్యేక కమిషనర్ దీపేంద్ర పాఠక్ వెల్లడించారు. ఇప్పటివరకు మోడీకి వ్యతిరేకంగా అంటించిన 2వేల పోస్టర్లను తొలగించామని చెప్పారు. పోస్టర్ల వ్యవహారంపై పోలీసు చర్యను ఆమ్ ఆద్మీ పార్టీ తీవ్రంగా ఖండించింది. కేంద్ర ప్రభుత్వం నియంతలా వ్యవహరిస్తోందన్న ఆప్, ఆ పోస్టర్లలో అభ్యంతరకరం ఏముందని ప్రశ్నించింది. వీటికి సంబంధించి ఎఫ్‌ఐఆర్‌లు నమోదు చేయడంపైనా మండిపడింది. భారత్ ప్రజాస్వామ్య దేశమనే విషయం మీకు తెలియకపోవచ్చని, ఒక్క పోస్టర్‌కే ఎందుకంత భయం అంటూ ట్వీట్ చేసింది.

## తమిళనాడు ప్రభుత్వం కొత్త పథకం

## గృహిణులకు ప్రతినెల రూ.1000

**చెన్నై, మార్చి 22 ప్రభాతవార్త :** తమిళనాడు ప్రభుత్వం మహిళల కోసం బడ్జెట్‌లో ఓ కొత్త పథకాన్ని ప్రవేశపెట్టింది. ఇంటి బాధ్యతలు నిర్వర్తించే మహిళల కోసం మగళిర్ ఉరిమై తొగై (మహిళ హక్కుగా నగదు) ప్రకటించింది. ఇందులో భాగంగా ఇంట్లో కుటుంబ పెద్దగా ఉన్న మహిళలకు ప్రతినెల రూ.1000 చొప్పున పంపిణీ చేస్తారు. వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి అర్హులైన మహిళలకు ఈ పథకాన్ని వర్తింపజేస్తారు. అన్నాదురై జయంతిని పురస్కరించుకుని సెప్టెంబరు 15న ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ దీనిని ప్రారంభిస్తారు తమిళనాడు అసెంబ్లీలో మంగళవారం ఆర్థిక మంత్రి పళినివేల్ త్యాగరాజన్ రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు అందులో ఈ పథకాన్ని ప్రస్తావిస్తూ వివరాలు వెల్లడించారు. ఈ పథకం కోసం రూ.7 వేల కోట్లు కేటాయించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఈ పథకాన్ని ప్రకటిస్తున్నట్లు తెలిపారు. పెరిగిన గ్యాస్ ధరలతో ఇబ్బంది పడుతున్న మహిళలకు ఈ పథకం ద్వారా కొంత ఊరట లభిస్తుందన్నారు. కాగా, యుద్ధంలో ప్రాణాలు కోల్పోయిన తమిళ సైనికులకు ఇచ్చే రాష్ట్ర ప్రభుత్వ ఎక్స్‌గ్రేషియాను రూ.20 లక్షల నుంచి రూ.40 లక్షలకు పెంచారు. అలాగే, సేవా పతకాలు పొందిన తమిళ సైనికులకు ఇచ్చే గ్రాంటును నాలుగు రెట్లు పెంచుతున్నట్లు మంత్రి ప్రకటించారు.

# రైతుకు పరిహారం శూన్యం!

### రాష్ట్రంలో అమలులో లేని పంటల బీమా

### వర్షాలు, వడగళ్లతో అన్నదాతల వ్యధ

### రాష్ట్రంలో అమలు చేయని కేంద్ర పథకం

### బాధ్యతల నుండి తప్పుకున్న వ్యవసాయ శాఖ

**హైదరాబాద్, మార్చి 22, ప్రభాతవార్త:** తెలంగాణలో ఇటీవల కురిసిన అకాల వర్షాలు, వడగండ్ల వానాలకు దెబ్బతిన్న పంటలకు సంబంధించి రైతులకు పరిహారం అందే పరిస్థితి లేకుండా పోయింది. రైతులను ఆదుకుంటామని చెబుతున్నా పంటల బీమా కింద వచ్చే పరిహారం మొత్తం ఇచ్చే అవకాశాలు మాత్రం కనిపించడం లేదనే అభిప్రాయం అధికారవర్గాలు సైతం స్పష్టం చేస్తున్నాయి. రాష్ట్రంలో ప్రధానంగా పంటల బీమా పథకం అమలు చేయకపోవడంతో అన్నదాతలకు ఈ పరిస్థితి తలెత్తింది. ఉపరితల ద్రోణి ప్రభావంతో ఇటీవల రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు, పెద్ద పెద్ద వడగళ్ల వానలకు వరి, మిర్చి మొక్కజొన్న, మినుము, మామిడి, పత్తి, బొప్పాయి, జొన్న, కూరగాయల తదితర పంటలు దాదాపు 4.10 లక్షల ఎకరాల్లో దెబ్బతిన్నాయనేది రైతు సంఘాల అంచనా. వీటి విలువ దాదాపు 1,500 కోట్ల రూపాయలుగా ఉంటుందని లెక్కకట్టాయి. అయితే ప్రభుత్వం మాత్రం 2.80 లక్షల ఎకరాల్లో దెబ్బతిన్నట్లు నివేదిక రూపొందించింది.న కాగా గత మూడేళ్లుగా తెలంగాణలో పంటల బీమాకు దిక్కు లేకుండా పోయింది. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని (పీఎంఎఫ్‌బీవై) రాష్ట్రంలో అమలు చేయడంలో వ్యవసాయ శాఖ తీవ్ర ఉదాశీన వైఖరి అవలంబించడంతో దెబ్బతిన్న పంటలకు నష్ట పరిహారం అందక అన్నదాతల పరిస్థితి దయనీయంగా తయారైంది. భారీ వర్షాలు, వరదలు తదితర ప్రకృతి వైపరీత్యాలు, తెగుళ్ల వంటి వాటితో పంటలు దెబ్బతినడంతో వాటికి పెట్టిన పెట్టుబడులను కోల్పోయి రైతాంగం ఆర్థికనష్టాల ఊబిలో కూరుకుపోతోంది. దేశ వ్యాప్తంగా 2016-17 సంవత్సరం నుండి పీఎం ఫసల్ బీమా యోజన పథకం పేరుతో కేంద్రం వ్యవసాయ పంటలకు బీమా పథకాన్ని అమలు చేస్తుస్తోంది. ఈ పథకం కింద టెండర్ల ద్వారా ఖరారు చేసిన ప్రీమియం మొత్తంలో రైతులు వానాకాలం పంటలకు గరిష్టంగా 2 శాతం, యాసంగి పంటలకు 1.5 శాతం, వాణిజ్య, ఉద్యాన పంటలకు 5 శాతం ప్రీమియంను చెల్లించాల్సి ఉంటుంది. మిగిలిన ప్రీమియం సొమ్మును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమానంగా భరించాలి. ఈ పథకాన్ని 2020 సంవత్సరం నుండి కేంద్రం అమలు చేసే విషయంలో కేంద్రం స్వచ్ఛందం చేసి రాష్ట్రాలకే నిర్ణయాన్ని వదిలివేసింది. తుపాన్లు, వరదలు, అకాల వర్షాలు, వడగళ్ల వానలు, సహజంగా జరిగే అగ్ని ప్రమాదాలు, తెగుళ్ల వంటి వాటి వల్ల జరిగే పంట నష్టాలకు ఈ బీమా పరిహారం అందుతుంది. అయితే మూడేళ్లుగా ఈ పథకాన్ని అమలు చేసేందుకు తెలంగాణ వ్యవసాయ శాఖ ఆసక్తి చూప లేదు. ఇక ఆంధ్రప్రదేశ్, బీహార్, పశ్చిమబెంగాల్, గుజరాత్, జార్ఖండ్ తదితర కొన్ని రాష్ట్రాలు ఈ పథకం స్థానంలో తమ సొంత పథకాలను ప్రారంభించి అమలు చేస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో రైతులకు కేవలం ఒక్క రూపాయి ప్రీమియంతోనే పంటల బీమాను అమలు చేస్తోంది. కానీ తెలంగాణలో మాత్రం కేంద్ర బీమా పథకాన్ని అమలు చేయకుండా, సొంత బీమా పథకాన్ని తీసుకురాకపోవడంతో పంటలు దెబ్బతిన్న రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా తయారైంది. ప్రస్తుత యాసంగి సీజనులో అతి భారీ వర్షాలు, వడగళ్ల కారణంగా కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 4.10 లక్షల ఎకరాల్లో పత్తి, వరి, మిర్చి, మొక్కజొన్న తదితర పంటలు దెబ్బతిన్నాయి. ఆరబెట్టిన మొక్కజొన్న, మిర్చి, మినుములు నీటి పాలుకాగా, మామిడి కాయలు రాలిపోయి, చెట్లు సైతం నేలవాలాయి. ఈ నేపధ్యంలో వరద దెబ్బతిన్న పంటల విలువ సుమారు 1.200 కోట్ల రూపాయల వరకూ ఉంటుందని అంచనా వేశాయి. ఈ పరిస్థితుల్లో పంటల బీమా లేకపోవడంతో భారీగా నష్టపోయే అవకాశాలు ఉన్నాయని రైతాంగం ఆందోళన వ్యక్తం చేస్తోంది.

# పోలీసులకు సవాల్‌గా మారుతున్న మైనర్ డ్రైవింగ్

**కలవరపరుస్తున్న వరుస ఘటనలు**

**పాఠశాలలు, కాలేజీలలో కౌన్సెలింగ్ ఇస్తున్నా కానరాని ప్రయోజనం**

**హైదరాబాద్, మార్చి 22, ప్రభాతవార్త:** రాష్ట్ర పోలీసులకు మైనర్‌ల డ్రైవింగ్ సవాల్‌గా మారుతోంది. శివార్లలోని నాగోల్‌లో రెండు నెలల క్రితం ఇద్దరు మైనర్లు ద్విచక్ర వాహనాన్ని వేగంగా నడపడం వల్ల ఓ బాలుడు మరణించిన ఘటన మరువక ముందే వారం రోజుల తరువాత మేడ్చల్‌లో మరో మైనర్ బాలుడు ఇన్నోవా కారును అతి వేగంగా నడిపి రోడ్డు డివైడర్‌ను ఢీకొని ఎదురుగా వస్తున్న బైక్‌ను ఢీకొనడంతో ఇద్దరు యువకులు మరణించారు. ఈ రెండు ఘటనలు మూడు కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపగా వీటిపై పోలీసుల విచారణ జరుగుతోంది. మొదటి ఘటనలో న్యూజీలాండ్ నుంచి వచ్చిన ఓ కుటుంబంలో పసివాడైన బాలుడు మరణించగా రెండవ ఘటనలో ఇద్దరు యువకులు అన్యాయంగా బల య్యారు. ఈ రెండు ఘటనలే కాదు హైదరాబాద్‌తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా మైనర్లు వాహనాలను నడపడం వల్ల పలువురు ప్రాణాలు కోల్పోయిన ఉదంతాలు అనేకం వున్నాయి. మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని, ఒకవేళ మైనర్లు డ్రైవింగ్ చేసినా, ప్రమాదాలకు కారకులైనా వారి తల్లిదండ్రులతో పాటు వాహనాల యజమానులను బాధ్యులను చేస్తామని పోలీసులు ఓవైపు చెబుతున్నా ఈ తరహా ఘటనలు ఆగడం లేదు. ఆఖరుకు మైనర్లు డ్రైవింగ్ చేస్తూ ప్రమాదాలకు కారకులైన ఘటనల్లో వారి తల్లిదండ్రులను జైలుకు పంపుతున్నప్పటికీ మైనారిటీ తీరని బాలలు వాహనాలను నడపడం వల్ల పోలీసులకు కొత్త చిక్కులు తెచ్చిపెడుతున్నాయి. ఈ తరహా ఉదంతాలకు ఫుల్‌స్టాప్ పెట్టేందుకు పాఠశాలలు, కాలేజీలలో మైనర్లకు పోలీసులు కౌన్సిలింగ్ ఇస్తున్నా దీనివల్ల ఆశించిన స్థాయిలో ప్రయోజనం కనిపించడం లేదు.

నాలుగేళ్ల క్రితం డిసెంబర్ 31వ తేదీన వికారాబాద్‌లోని అనంతగిరి వద్ద నలుగురు మైనర్లు తప్పతాగి, గంజాయి సేవించి పో లీసులకు దొరక్కుండా వుండేందుకు ఏకంగా వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్‌ఐనే ఢీకొట్టారు. ఈ ఘటనలో ఎస్‌ఐ తీవ్రంగా గాయపడగా ప్రమాదానికి కారణమైన నలు గురిని పోలీసులు కటకటాల్లోనెట్టారు. ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపింది. అంతకు నెల రోజుల ముందు రాజేంద్రనగర్‌లోని డైరీఫాం చౌరస్తా వద్ద మాదా పూర్‌లోని నారాయణా ఐఐటి శిక్షణా కేంద్రంలో చదువుతున్న కొందరు మైనర్లు ఓ కారులో శంషాబాద్‌కు లాంగ్ డ్రైవ్‌కు వెళ్లి తిరిగి వస్తుండగా ప్రమాదానికి లోనయ్యా రు. వీరు ప్రయాణిస్తున్న కారు డైరీఫాం వద్ద బోల్తాపడగా ఇద్దరు విద్యార్థులు మరణించారు. మరో నలుగురు గాయపడ్డారు. ఈ కారు నడిపిన విద్యార్థికి 16 ఏళ్లే కావడం గమనార్హం. ఆ విద్యార్థి తండ్రి నగర శివార్లలోని కొంపల్లికి చెందిన ఓ బడా కాంట్రాక్టర్. ఈ ఘటనలకు సరిగ్గా ఏడాది ముందు పాతబస్తీలో ఓ స్కార్పియో వాహనాన్ని మైనర్లు ఇంట్లో పెద్ద వారికి చెప్పకుండానే రోడ్డుపైకి తీసుకువచ్చారు. వారికి అంతంత మాత్రంగానే డ్రైవింగ్ రావడం, రద్దీ ట్రాఫిక్ మధ్య వాహనాలు నడిపిన అనుభవం లేక పోవడంతో ఒత్తిడికిలోనై రోడ్డు పక్కన వున్న డివైడర్‌ను, చెట్టును ఢీ కొట్టారు. ఈ ప్రమాదంలో ఎవరికి ఎలాంటి గాయాలు కాకున్నా త్రుటిలో పెద్ద ప్ర మాదం తప్పింది. ఈ ఘటనలకన్నా తీవ్రమైన దుర్ఘటన ఐదేళ్ల క్రితం పంజగుట్ట ఫ్లై ఓవర్ వద్ద జరిగింది. ఫ్లై ఓవర్ పైనుంచి వెళుతున్న ఓ కారు అదుపుతప్పి పంజగుట్ట వద్ద గల స్మశానవాటిక వద్ద కింద వెళుతున్న మరో వాహనంపై పడగా ఈ ఘటనలో ఓ చిన్నారితో పాటు మరో వ్యక్తి మరణించాడు. ఈ దుర్ఘటనకు కారణమైన కారును నడిపిన విద్యార్థి మైనర్ కావడం గమనార్హం. ఇదే ఘటనలో మరో నలుగురు తీవ్రంగా గాయపడి ఆరు నెలల పాటు ఆసుపత్రిలో చికిత్స పొందారు. దీని త రువాత ఉత్తర మండల పరిధిలో రెండేళ్ల క్రితం మైనర్ బాలుడు ద్విచక్ర వాహనం నడిపి ఓ వ్యక్తి మరణానికి కారకుడవడంతో పోలీసులు ఆ బాలుడి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేశారు. ఆ బాలుడి తండ్రిని జైలుకు కూడా తరలించారు. ఈ తరహా ఘటనలు గడచిన కొన్నేళ్లలో అనేకం జరిగాయి. ఈ ఘటనలపై పోలీసులు మీ డియాతో పాటు సోషల్ మీడియా ద్వారా బాగానే ప్రచారం చేస్తున్నా మైనర్లు వాహనాలు నడపడం ఆగడం లేదు. ఇక ప్రమాదాలలో మైనర్లు మరణించడం లేదా గాయాల పాలైనా సందర్భాలలో కూడా బీమా కంపెనీల నుంచి ఎలాంటి నష్ట పరిహారం అందడం లేదని పోలీసులు అంటున్నారు. శాంతి భద్రతల నిర్వహణతో పాటు నేరాల నివారణ ఇతరత్రా అనేక అంశాల తో నిత్యం బిజీగా వుంటున్న పోలీసులకు మైనర్ల డ్రైవింగ్ కొత్త ఇబ్బందులు సృష్టిస్తుండడం చెప్పుకోదగ్గ అంశం.

### కౌన్సెలింగ్‌లతో కానరాని ప్రయోజనం మరింత కఠిన శిక్షలు ఒక్కటే పరిష్కారమా?

ఇదిలావుండగా మైనర్లు వాహనాలను నడపడం వల్ల జరిగే ప్రమాదాలపై పోలీసులు పాఠశాలలు, కాలేజీలలో ఇస్తున్న కౌన్సిలింగ్‌లు పెద్దగా ప్రయోజనం ఇవ్వడం లేదు. మైనర్లు వాహనాలు నడుపుతూ పోలీసులకు పట్టుబడిన సమయంలో వాహనాలను జప్తు చేస్తుండడంతో పాటు నెల రోజుల తరువాత ఈ తరహా కేసుల్లో నింది తులుగా వున్న బాలలతో పాటు వారి తల్లిదండ్రులను పోలీసు స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ ఇస్తుండడం తెలిసిందే. అయినప్పటికీ కొందరు మైనర్లు ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తూ తల్లిదండ్రులను ఇరకాటంలో పెడుతుండడంతో పాటు పోలీసులకు చుక్కలు చూపుతున్నారు. ఈ నేపథ్యంలో మైనర్ల డ్రైవింగ్ విషయంలో ఇకముందు మరింత కఠినంగా వ్యవహరించాలని విశ్రాంత పోలీసు అధికారులు, రవాణా రంగ నిపుణులు చెబుతున్నారు. మైనర్ల డ్రైవింగ్ పై ఆయా ప్రాంతాలలోని ట్రాఫిక్ పోలీసులు తప్పనిసరిగా స్పెషల్ డ్రైవింగ్ నిర్వహించాలని, ఇదే సమయంలో పాఠశాలల్లో అవగాహన కార్యక్ర మాలు నిర్వహించాలని, దీంతో పాటు మైత్రి, శాంతిసంఘాల సమావేశాల్లో ప్రజలకు అవగాహన కలిగేలా చూడాలని అప్పటికీ పరిస్థితుల్లో మార్పు రాకుంటే కఠినంగావ్యవహరించాలని నిపుణులు సూచిస్తున్నారు.



## వేడుకగా ఉగాది ఆస్థానం

### నూతన పట్టువస్త్రాల్లో మెరిసిన వైకుంఠవాసుడు

**తిరుమల,మార్చి 22ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు నూతన సంవత్సరం 'శోభకృత్' నామ ఉగాది పర్వ దినం ఆస్థానం బుధవారం ఉదయం కలియుగ వైకుంఠవాసుడు ఆలయంలో వేడుకగా జరిగింది. ఉదయం శ్రీదేవిభూదేవి సమేత మలయప్ప స్వామి వారికి, విశ్వక్సేనులకు విశేష సమర్పణ చేశారు. విమానప్రాకారం, ధ్వజస్తంభం చుట్టూ ఊరేగిం పుగా ఆలయంలోనికి ప్రవేశించారు. ఉత్స వర్లను బంగారువాకిలిలో గరుడాళ్వార్‌కు అభి ముఖంగా సర్వభూపాల వాహనంపై వేంచేపు చేశారు. మరో పీఠంపై సర్వసైనాధ్యక్షుడు విశ్వక్సేనులను వేంచేపు చేశారు. అనంతరం మూలవిరాట్టు వెంకన్నకు, ఉత్సవమూర్తులకు నూతన వస్త్రాలను ధరింపజే శారు. పంచాంగశ్రవణం జరిగింది. ఉగాది ఆస్థానం ముగిసింది. ఈ కార్యక్రమంలో పెద్ద జీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి దంపతులు, ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, జెఇఒ సదాభార్గవి, ఆలయ డిప్యూటీ ఇఒ రమేష్‌బాబు, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, ఎస్‌ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి అర్చకులు పాల్గొన్నారు.

**ఆకట్టుకున్న ఫలపుష్ప ఆకృతులు:** ఉగాది పర్వదినం సందర్భంగా ఆలయం వెలుపల ముందుభాగంలో, వాహనమండపానికి చేరువలో టిటిడి ఉద్యానవన విభాగం ఏర్పాటుచేసిన ఫల, పుష్ప ఆకృతులు భక్తులను ఆకట్టుకున్నాయి, దశావ తారాలు,కొబ్బరిపూలతో అలంకరణలు, పద్మావతి శ్రీనివాసుల కల్యాణ ఘట్టం, లక్ష్మీదేవితో శ్రీనివా సులు, పౌరాణిక ఘట్టాలుఅద్భుతంగా తీర్చిదిద్దారు.

## తెలుగుప్రజలకు ఉగాది ఆనందం వెల్లివిరియాలి: ఏపి మాజీ మంత్రి పేర్ని నాని

**తిరుమల,మార్చి 22ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు నూతన సంవత్సరం "శోభకృత్"ఉగాది పర్వదినం తెలుగుప్రజల్లో ఆనందం వెల్లివిరియాలని మాజీమంత్రి పేర్నినాని ఆకాంక్షించారు. ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించా లని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఉగాది పర్వదినాన నాని కుటుంబ సభ్యులతో కలసి తిరుమల శ్రీవేంకటేశ్వరుని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శనం చేయిం చారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసా దాలు అందజేశారు.

# వడ్డీల రూపంలో పెరిగిన వెంకన్న ఆదాయం!

## రానున్న మూడునెలలు సిఫార్సు లేఖలు తగ్గించండి: ఛైర్మన్

**తిరుమల,మార్చి 22ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామికి భక్తులు కానుకల రూపంలో సమర్పిస్తున్న హుండీ ఆదాయం, ఆ ఆదాయం బ్యాంకుల్లో డిపాజిట్ల ద్వారా సమకూరే వడ్డీలతో కలిపి స్వామివారి ఆదాయం గణనీయంగా రెట్టింపయ్యింది. తాజాగా 2023-24 వార్షిక బడ్జెట్ ఆమోదించిన వివరాలను బుధవారం ఉదయం తిరుమల అన్నమయ్యభవన్‌లో టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి ,జెఇఒ సదాభార్గవితో కలసి మీడియాకు వెల్లడించారు. కోవిడ్‌కు ముందు ఏడాదికి 1,200కోట్లు రూపాయలు కానుకలుద్వారా లభించగా గత ఏడాది అనూహ్యంగా 1,500కోట్లు రూపాయలు చేకూరింది. బ్యాంకుల్లో ఉన్న టిటిడి డిపాజిట్లపై కూడా వడ్డీరేట్లు పెరిగాయి. టిటిడి చరిత్రలోనే తొలిసారిగా 4,411.68కోట్ల రూపాయల భారీ అంచనాలతో రికార్డుస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్ పద్దులో రోజువారీగా హుండీకానుకల ద్వారానే దాదాపు 1,591 కోట్ల రూపాయలు ఆదాయం గడించవచ్చని అంచనావేశారు. ఇక వడ్డీరూపంలో వెయ్యికోట్లు రూపాయలు వరకు ఉంటుంది. ఈ బడ్జెట్ అంచనాలతో టిటిడిలో శ్రీలక్ష్మీశ్రీనివాస మాన్‌పవర్ సొసైటీ క్రింద సేవలందిస్తున్న ఉద్యోగులకు వేతనా లకు 1,532కోట్ల రూపాయలు వ్యయం చేస్తారు. స్విమ్స్, బర్డ్ ఆస్పత్రుల్లో వసతుల కల్పన, వైద్యం, విద్యకు, ఇంజనీరింగ్ పనులకు, ధర్మప్రచారానికి నిధులు కేటాయించారు. తిరుపతిలో నిర్మాణమవుతున్న శ్రీనివాససేతుకు నిధులు విడుదలచేశారు. తిరుపతిలో నిర్మిస్తున్న శ్రీనివాససేతు ఏప్రిల్ ఆఖరుకు పూర్తిచేసి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డితో ప్రారంభిస్తామన్నారు. అలిపిరి నుంచి వకుళ మాత ఆలయానికి రోడ్డు నిర్మాణానికి మంజూరు తెలిపారు. వేసవిలో రానున్న ఏప్రిల్, మే, జూన్ నెలలో భక్తుల రద్దీపెరిగే అవకాశం ఉన్నందున సామాన్యభక్తుల దర్శనాలకు ప్రాధాన్యతనిస్తామన్నారు. విఐపిల సిఫార్సు లేఖలు బాగా తగ్గించాలని కోరారు. శ్రీవాణి టిక్కెట్లు కూడా 500కి తగ్గిస్తామన్నారు. విఐపిలు స్వయంగావస్తే దర్శనాలను కల్పిస్తామని, ప్రజాప్రతినిధులు కూడా సిఫార్సు లేఖలు తగ్గించాలని కోరారు.


**-రూ.5.25కోట్లతో అదనపు లడ్డూకౌంటర్లు:** తిరుమలలో భక్తుల రద్దీకి తగ్గట్లు లడ్డూప్రసాదాల అదనపు కౌంటర్లు ఏర్పాటు అవసరమని గుర్తించామని టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి తెలిపారు. తిరుపతిలోని ఎస్‌జిఎస్ ఆర్ట్సు కళాశాల ఎడమవైపు మూడో అంతస్తు నిర్మాణం, ల్యాబ్ ఆధునీ కరణ, గ్రంధాలయం, ఇండోర్ గేమ్స్ భవనాల నిర్మాణానికి 4.71కోట్లు ఖరారు చేశారు. ఏప్రిల్ 5వతేదీ కడప జిల్లా ఒంటిమిట్ట కోదండరామాలయంలో కోదండరామ కల్యాణోత్సవం సందర్భంగ ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాలతలంబ్రాలు సమర్పిస్తారన్నారు. సామాన్యభక్తులకు మరింత మెరుగైన సేవలందించేందుకు ప్రాధాన్యతనిస్తామని సుబ్బారెడ్డి తెలిపారు.

వార్త

ప్రారంభంలో ప్రతీకారం తృప్తిగా, తీయగా ఉంటుంది. ముందుకెళ్లే కొద్దీ అది వగరుగా, చేదుగా విషతుల్యమవుతుంది.
-మిల్టన్

# మద్యాన్ని అరికట్టే మార్గమే లేదా?

ధర్మాధర్మాలు తెలియనివి కావు. ఒకటి వంటపట్టడం లేదు, మరొకటి వదిలి పెట్టడం లేదు అన్నట్లుగా ఉంది మద్యం విషయంలో పాలకులు వ్యవహరిస్తున్నతీరు. మద్యం వల్ల ఎన్ని అనర్థాలు జరుగుతున్నాయో ఎన్ని లక్షల కుటుంబాలు ఈ మద్యం రక్కసికోరల్లో చిక్కుకుని చితికి పోతున్నాయో పాలకులకు తెలియనిది కాదు. అయినా పాలకులు ఈ వ్యాపారాలను వదలిపెట్టలేకపోతున్నారు. ఈపార్టీ ఆపార్టీ అని కాదు ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా ఈ మద్యం వ్యాపారం ఆగడం లేదు. అంతకంతకూ పెరిగిపోతున్న మద్యాదాయమే మహాప్రసాదంగా భావించే దురదృష్టపు రోజులు దాపురించాయి. దేశంలో పెరుగుతున్న నేరాలుఘోరాలకు ముఖ్యంగా మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలకు మద్యమే ప్రధాన కారణాల్లో ఒకటనేది కాదనలేని వాస్తవం. మానవజాతిని పట్టిపీడిస్తున్న రక్కసిని పారద్రోలేందుకు గతంలో కూడా ఎన్నో ప్రయత్నాలు జరిగాయి. జాతికి మహాత్ముడు అందించిన అమృత సందేశం ఈ మద్యపానాన్ని కూకటివేళ్లతో పెకిలించివేయాలనేదే. ప్రతి ఏడాది క్రమం తప్పకుండా మహాత్ముని వర్ధంతి ఎంతో అట్టహాసంగా చేసుకునే పాలకులు మద్యాన్ని ప్రోత్సహించి పోషిస్తున్నారంటే ఏమనుకోవాలి? సంపాదనకు ఎన్నో మార్గాలుంటాయి. వ్యక్తులకు కానీ, సంస్థలకు కానీ అందులోనూ ప్రజల చేత ఎన్నికైన ప్రజాప్రభుత్వాలకు మరింత కీలకబాధ్యత ఉంటుంది. ఒకపక్క ప్రజాసంక్షేమం కోసం ఆరోగ్యం కోసం అభ్యున్నతి కోసం వేలాదికోట్ల రూపాయలు డబ్బు ఖర్చుపెడుతూ మరోపక్క మద్యం సేవించి ఆరోగ్యం పాడు చేసుకునే విధంగా ప్రభుత్వాలు వ్యవహరిస్తే ఎవరిని నిందించాలి? ఇదంతా ఒక ఎత్తు అయితే మద్యం మత్తులో జరుగుతున్న నేరాలు ఘోరాలు అన్నీ ఇన్నీ కావు. మహిళలపై జరుగుతున్న హత్యలు, అత్యాచారాలు తదితర నేరాల్లో నిందితుల్లో తొంభైశాతం పైగా మద్యం మత్తులో ఉన్న వారే. ఢిల్లీలో జరిగిన నిర్భయ కేసులో కానీ, ఆ తర్వాత హైదరాబాద్ శివార్లో జరిగిన దిశ అత్యాచార, హత్యకేసులో కానీ నిందితులు మత్తులో తూలుతున్నవారే. మొన్న హైదరాబాద్ శివార్లలో తోటి స్నేహితుడిని ఒక యువతి కోసం దారుణంగా అత్యంతకిరాతకంగా చంపిన కేసులో కూడా నిందితుడు మద్యం మత్తులోనే ఉన్నాడు. చంపడమే కాదు అవయవాలను కోసేశాడు. గుండెలయటికి తీశాడు. ఇంత దారుణానికి కర్తకర్మ మద్యం మత్తు తోడైందని దర్యాప్తు అధికారులు భావిస్తున్నారు. అంతకు ముందు మద్యం మత్తులో సొంత కూతురుపైనే అత్యాచారానికి పాల్పడిన ఒక కన్నతండ్రికి ఇటీవలనే న్యాయస్థానం ఉరిశిక్ష కారాగార శిక్ష విధించింది. ఇలా ఒకటి కాదు రెండు కాదు నిత్యం ఎక్కడో ఒక చోట జరుగుతూనే వున్నాయి. ఇదంతా ఒక ఎత్తు అయితే ప్రమాదాల విషయం చెప్పనక్కర్లేదు. దేశవ్యాప్తంగా ఇటు రాష్ట్రాల్లో కాని జరుగుతున్న ప్రమాదాల్లో అధికశాతం మద్యం మత్తుకు సంబంధించినవే. మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ అన్యం పుణ్యం ఎరుగని అమాయకులను బలితీసుకుంటున్నారు. లక్షలాది కుటుంబాల్లో చిచ్చుపెడుతున్నారు. హైదరాబాద్ నగర, దాని పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న ప్రమాదాలను పరిశీలిస్తే విస్తుపోయే విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. బాధిత కుటుంబాలు ఏళ్లతరబడి కోలుకోలేకపోతున్నాయి. ఎవరు ఎన్ని సంతాపాలు తెలిపినా ఎన్ని ఓదార్పుమాటలు చెప్పినా పోయిన ప్రాణాలు తిరిగి రావు. వారి గర్భశోకాన్ని తీర్చలేరు. ఆమధ్య హైదరాబాద్‌లో పగలంతా పనితో అలసిపోయి రోడ్డుపక్కన ఉన్న చిన్న పాకలో నిద్రిస్తున్న యువకుడిని తాగిన మత్తులో కారును నడిపి పొట్టన పెట్టుకున్నాడు మరో యువకుడు. భర్తను కోల్పోయిన ఆ అభాగ్యురాలు [illegible] మద్యం మత్తులో [illegible] దూసుకెళ్లి నలుగురి ప్రాణాలు పొట్టన పెట్టుకున్న సంఘటన కడప జిల్లాలో జరిగింది. ఇక మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నవారిపై పోలీసులు కేసులు పెట్టి జరిమానా కట్టించి, శిక్షలు వేయిస్తున్నా అవేమీ ఆగడం లేదు. మొన్ననే నల్గొండలో పట్టుబడిన వ్యక్తికి న్యాయస్థానం రెండురోజుల జైలుశిక్ష కూడా విధించింది. ఇక మద్యం తాగడం వల్ల ఎన్ని లక్షలమంది అనారోగ్యం పాలవుతున్నారో పాలకులకు తెలియంది కాదు. ఇన్ని అనర్థాలకు కారణమైన ఈ మద్యాన్ని పారద్రోలేందుకు పాలకుల మనసు ఒప్పుకోకపోవడం దురదృష్టకరం. మద్యపాన నిషేధం అమలులో ఆచరణలో ఎన్నో కష్టనష్టాలు ఉన్నాయని, ప్రధానంగా పొరుగు రాష్ట్రాల్లో నిషేధించకుండా తెలుగురాష్ట్రాల్లో నిషేధిస్తే ఆశించిన ప్రయోజనాలు నెరవేరవని ఒక వాదన. అది వాస్తవమూ కావచ్చు. అక్కడ నుంచి మద్యం వ్యాపారులు నిషేధించిన రాష్ట్రానికి ఈ మద్యాన్ని తరలించవచ్చు. ఎక్కడో ఒక చోట మొదలు కావాలి. ఆ ప్రారంభం తెలుగురాష్ట్రాల్లో ఎందుకు కాకూడదని ఆలోచించాలి. మద్యపాన నిషేధం మొట్టమొదటి సారి అమల్లోకి వచ్చినప్పుడు అప్పుడు ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో 16 ఆంధ్రజిల్లాల్లో విజయవంతంగా నిషేధాన్ని అమలు చేశారు. మద్యపానం వల్ల ఎదురయ్యే కష్టనష్టాల గురించి వివరించేందుకు పెద్ద ప్రయత్నమే చేశారు. మద్యం రక్కసికి తావులేదనే పరిస్థితిని తీసుకొచ్చారు. ఆ తర్వాత మద్యనిషేధం ఎన్నికల నినాదంగా మిగిలిపోయింది. దశలవారీగా తగ్గిస్తామని చెప్పిన వారే వేదికలెక్కి ఉపన్యాసాలిచ్చిన పెద్దలే అంచలంచెలుగా విస్తరిస్తున్నారు. జూదం, వ్యభిచారం, మత్తుపదార్థాలు, లాటరీలాంటి ప్రభుత్వ ఆదాయ వనరులు కారాదని రాజ్యాంగంలోని 47వ నిబంధన స్పష్టం చేస్తున్నది. ఆ అటు రాజ్యాంగాన్ని కాని ఇటు ప్రజారోగ్యాన్ని పట్టించుకోకుండా ఇన్ని అనర్థాలకు మూలమైన మద్యపాదాయమే పరమార్థంగా పాలకులు వ్యవహరించడం అత్యంత బాధాకరం.



అతి తక్కువగా అధికారం చెలాయించేది ఉత్తమ ప్రభుత్వం. అతి ఎక్కువ వసతులు సమకూర్చేది అత్యుత్తమ ప్రభుత్వం.
- వాల్ట్ విట్‌మన్



ప్రతి వ్యక్తి కన్నీటిని తుడవటమే ప్రభుత్వం చేయవలసిన కార్యక్రమం.
- స్వామి వివేకానంద

# ప్రజావాక్కు



## దౌర్జన్యాలకు స్వస్తి పలకాలి

ఎక్కడైనా, ఎప్పుడైనా హింసను ప్రోత్సహించే రాజకీయాలు ఎల్లకాలం సాగవని గతంలో జరిగిన కొన్ని సంఘటనలు నిరూపించాయి. చరిత్రలో ఎంతోమంది హింసామార్గాన్ని అవలంబించి, కొంతకాలంపాటు ఎదురులేకుండా తమపలుకుబడిని పెంచుకున్నా, చివరికి ఘోర పరాజయం పాలుకావడం ఎన్నో చోట్ల మనకు కనిపిస్తుంది. దౌర్జన్యాలకు పాల్పడుతూ హింసను ప్రోత్సహించే వారివల్ల ప్రజలు భయాందోళనలకు గురవుతారు. స్వల్పకాలిక ప్రయోజనాలకోసం రాజకీయవాదులుఆడే నాటకం ఎంత దారుణంగా ఉంటుందో స్పష్టమవుతుంది. వీరివల్ల దేశానికి కలిగే నష్టం అపారమైనది. ఇప్పటికైనా గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని హింసారాజకీయాలకు స్వస్తి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రాజకీయ నాయకులు తమ నాయకత్వ లక్షణాలను, రాజకీయ చాతుర్యాన్ని హింసామార్గంవైపు కాకుండా అహింసాపద్ధతుల వైపు మళ్లిస్తే దేశం బాగుంటుంది.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

## సర్టిఫికెట్‌లో సవరణలు

తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు, నిరుద్యోగులు, వివిధ ఉద్యోగాలకు దరఖాస్తులు చేసుకుంటున్నారు. వారి సర్టిఫికెట్లలో కొన్నిచోట్ల ఇంటిపేరు, అభ్యర్థి పేరు, ముందు, వెనకాల పేర్లు, ఇంటి పేర్లుగా ఉన్నాయి. వాటిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ ద్వారా సవరించాలి. లేదా ఏదైనా న్యాయవాది నుండి అఫిడవిట్‌లో వివరాలు రాసుకుంటే సరిపోయే విధంగా ప్రభుత్వం ఒక జీవో జారీ చేయాలి. దరఖాస్తుదారులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు.

-రాపాక రవీందర్, జనగం

## సెల్‌ఫోన్ మాట్లాడుతూ ప్రయాణం

రాష్ట్రవ్యాప్తంగా ఇటీవల కాలంలో జరుగుతూ ఉన్న అనేక రోడ్డు ప్రమాదాలకు కారణం అధికంగా సెల్‌ఫోన్ వాడుతూ వాహనాలు నడపడంప్రమాదాలకు కారణాలుగా సర్వేలు చెబుతున్నాయి. సంబంధిత అధికారులు పెనాల్టీలు విధించకపోవడం, ట్రాఫిక్‌సిగ్నల్ వద్దకూడా ఫోన్ మాట్లాడినా జరిమానా విధించకపోవడం. కారు ప్రయాణం చేసే వారు గంటల తరబడి ఫోన్ మాట్లాడుతూ మృత్యువాత పడిన సంఘటనలు కోకొల్లలు. ఆర్టీసీ బస్ డ్రైవర్లు కూడా అధికంగా ఫోన్ మాట్లాడుతూ బస్‌లను తోలుతూ ఉన్నారు. అధికారులు స్పందించి సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపేవారి మీద చర్యలు తీసుకోవాలి.

-కె. సతీష్‌రెడ్డి, జడలపేట, భూపాలపల్లిజిల్లా

## ఆత్మవిమర్శ చేసుకోవాలి

ఎప్పటిలానే ఈసారి కూడా లోక్‌సభ సమావేశాలు పక్కదారి పడుతున్నాయి. సమావేశాలను ఇలా పక్కదారి పట్టించడానికి చట్టసభ సభ్యులకి ఏదో ఒక పనికిమాలిన అంశం దొరుకుతూనే ఉంటుంది. ఆ అంశం ప్రజలకు అసలు ఉపయోగపడేదై ఉండదు. ఈదఫా లండన్‌లో రాహుల్‌గాంధీ అన్నమాట. ఆ మాటను పట్టుకుని అధికార బిజెపి సభ్యులు చాలా గొడవ చేస్తున్నారు. ప్రజా సమస్యలను విస్మరిస్తున్నారు. అనవసర రాద్ధాంతం చేస్తూ ప్రతిపక్ష పార్టీని విమర్శిస్తున్నారు. తమవైపు చూస్తున్న మూడువేళ్లను గమనించకుండా ఎదుటివారివైపు వేలును చూపుతున్నారు. వివాదస్పద వ్యాఖ్యలు చేయడంలో బిజెపి నాయకులకి మించిన వారు మరో పార్టీలో లేరని అందరికి తెలుసు.

-మిథునం, హైదరాబాద్

## అటకెక్కిన ఆసరా?

రాష్ట్రాభివృద్ధి, వై.ఎస్.ఆర్ ఆసరా పథకం కింద 2019కు ముందు స్వయం సహాయక బృందాలు తీసుకున్న రుణాలను నాలుగు వాయిదాలలో చెల్లిస్తామని ప్రతిపక్ష నేతగా జగన్ మోహన్ రెడ్డి హామీ ఇచ్చారు. అయినా అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరం ఇవ్వలేదు. ఇప్పటివరకు రెండు దఫాలు మాత్రమే ఇచ్చారు. మూడవ వాయిదా గడచిన జనవరి మాసంలో చెల్లించాల్సి ఉండగా ప్రభుత్వం ఆదిశగా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ముఖ్యమంత్రి మాట తప్పరని మహిళలంతా ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు. కనీసం రానున్న మార్చి మాసంలో చెల్లించినా మహిళలకుఎంతో ఉపశమనం కలుగుతుంది. ముఖ్యమంత్రి చెల్లింపులకు వెంటనే ఆదేశాలు జారీ చేయాలి.

-జి.కృష్ణా, ఏలూరుజిల్లా

## చట్టాలు అమలవుతున్నాయా?

ఉద్యోగుల వేతనాల చెల్లింపులకు చట్టం చేయాలని ఉద్యోగ సంఘాల నేతలు కోరుతున్నారు. అయితే అసలు చట్టాలు సరిగా అమలు అవుతున్నాయా? న్యాయస్థానం తీర్పులే అమలు కాని దుస్థితి ఉంది. గతంలో లేని సమస్య ఇప్పుడు ఎందుకు వచ్చింది? వేల కోట్ల రూపాయల అప్పు తీసుకువస్తున్నా వేతనాల చెల్లింపులు సక్రమంగా జరగడం లేదంటే అది పాలకుల లోపం కానీ చట్టాల లోపం కాదు. బాధ్యతాయుతమైన ప్రభుత్వాన్ని ఎన్నుకుంటేనే పాలన సజావుగా సాగుతుంది. రెండుచేతులతో ఓట్లు వేసి అధికారంలోకి తీసుకువచ్చామని నర్మగర్భంగా చెప్పిన ఉద్యోగ నేతలు ఒసారి ఆత్మవిమర్శ చేసుకోవాలి. దురాశ దుఃఖానికి చేటు అనేది ఉద్యోగుల విషయంలో మరోసారి రుజువైంది.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

# ప్రభావాన్ని కోల్పోతున్న అంతర్జాతీయ సంస్థలు!

*సుమారు 85 శాతం వివిధ రంగాల్లో అభివృద్ధి చెందుతున్న భారతదేశం మూడవ వంతు జనాభా కలిగి 75 శాతం వ్యాపార సామర్థ్యం కలిగిన ఈ జి-20 దేశాలకు నాయకత్వం వహిస్తున్న నేటి భారతదేశం కొన్ని విషయాల్లో నిర్ణయాత్మక శక్తిగా మారుతుందని భావిద్దాం. వన్ ఎర్త్, వన్ ఫ్యామిలీ, వన్ ఫ్యూచర్ అనే నినాదంతో తలకెత్తుకున్న భారతదేశం ప్రపంచ భవిష్యత్తును మార్చడంలో క్రియాశీలకంగా వ్యవహరించాలి. ప్రస్తుతం ప్రపంచాన్ని పీడిస్తున్న పేదరికం, పర్యావరణ సమస్యలు, ఆకలి కేకలు, ఉగ్రవాదం, ఆర్థిక అసమానతలు, ఆర్థిక మాంద్యం, సైనికపోరు, ఆధిపత్య ధోరణి, నిరుద్యోగం, నీటికొరత, అడవులు నరికివేత, ప్రకృతి వనరుల దోపిడీ, వివిధ కాలుష్యాలు, కుల,మత, జాతి, లింగ,భాషా, ప్రాంతీయ అసమానతలు వంటి సమస్యలపై మంచి అవగాహనతో శాశ్వత ప్రాతిపదికన మంచి నిర్ణయాలుతీసుకోవడం ద్వారా తమ సామర్థ్యాన్ని, సారధ్యాన్ని ప్రపంచ చరిత్రలో చిరస్థాయిగా నిలిచేటట్లు చేయాలి.*



ఐ.ప్రసాదరావు

మనదేశంలో రాజ్యాంగం ప్రకారం ఏర్పాటు అయిన ఎలక్షన్ కమిషన్, కొన్ని స్వతంత్ర ప్రతిపత్తి సంస్థలు ఈ.డి, సిబిఐ, ఇన్‌కంటాక్స్ వంటివి ఇటీవల కాలంలో అధికార పార్టీ ప్రభుత్వాల కనుసన్నల్లో నడుస్తూ, ప్రతిపక్ష పార్టీలు, నేతలను టార్గెట్ చేస్తూ దాడులు చేయడం ద్వారా తమ ప్రభావాన్ని, ప్రమాణాలు కోల్పోతూ జవాబుదారీతనం లేనట్లు, దేశ ప్రజల్లో విశ్వసనీయతను కోల్పోతూ పారదర్శకతకు పాతరవేస్తున్న వేళ అందరూ అవాక్కు అవుతున్నారు. ఇటువంటి పరిస్థితే అంతర్జాతీయ సంస్థలు అయిన ఐక్యరాజ్యసమితి,ప్రపంచ ఆరోగ్య సంస్థ, వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్, ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్, వరల్డ్ బ్యాంక్, ఇంటర్నేషనల్ మానిటరీ ఫండ్, యూ.ఎన్.సి.సి.సి. యునెస్కో వంటివి కూడా అభివృద్ధి చెందిన దేశాల అదుపు ఆజ్ఞలతో నడుస్తూ ఇతర దేశాలకు అన్యాయం చేస్తూ, సరైన సమయంలో సరైన న్యాయం చేయడంలో విఫలమవుతూ విమర్శల పాలవుతున్నవేళ, ఇకనైనా తమ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలని కోరుకుందాం. కొన్ని విషయాలు పరిశీలిస్తే ముఖ్యంగా ఇటీవల కాలంలో ప్రపంచాన్ని వణికించిన (ఇంకా చెప్పాలంటే) ఇంకా వణికిస్తున్న 'కరోనా వైరస్' ఎలా ఎక్కడ ఉద్భవించింది అనే విషయం డబ్ల్యూహెచ్‌ఓ నేటికీ తేల్చలేకపోవడం తాజా ఉదాహరణ. సహజంగా కరోనా వైరస్ పుట్టిందా, లేక కృత్రిమంగా సృష్టించిందా అని తేల్చలేకపోవడం నిజంగా నేటికీ అందరినీ వేధిస్తున్న ప్రశ్న.ఇదే అదనుగా భావించిన అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ డబ్ల్యూహెచ్‌ఓకు నిధులు తగ్గించడంతో నిధుల లేమితో అనేక దేశాల్లో చేపట్టవలసిన ఆరోగ్య కార్యక్రమాలు, వ్యాక్సినేషన్ కార్యక్రమాలు నిలిచిపోయాయి. చైనా కూడా కరోనా విషయంలో సరైన సమాచారం అందివ్వకపోవడం శోచనీయం. ముఖ్యంగా పేద దేశాలు ఆఫ్రికా దేశాల ప్రజలకు ఎంతో నష్టం వాటిల్లిందో చెప్పలేని స్థితి. మన భారతదేశమే గుడ్డిలో మెల్లలా అనేక దేశాలకు కరోనా వ్యాక్సిన్ అందించింది. అభివృద్ధి చెందిన దేశాల ఆర్థిక సహకారంతో నడిచే ఇటువంటి అంతర్జాతీయ సంస్థల పరిస్థితి నేడు దిక్కుతోచని స్థితిలో ఉంటున్నాయి. దీంతో వీటి లక్ష్యాలు గాలిలో దీపంలా ఉంటుంది. ఇక ప్రపంచ పర్యావరణాన్ని చూసే సంస్థ అయిన యు.ఎన్.సి.సి.సి ఆధ్వర్యంలో ప్రతీ సంవత్సరం 'కాప్' సదస్సు నిర్వహిస్తూ ఆయా సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలు నేటికీ ముఖ్యంగా అభివృద్ధి చెందిన దేశాలు అమలు చేయడం లేదు. 2012లో కార్బన్ ఉద్గారాలు తగ్గించాలి అని తీసుకున్న క్యోటో ప్రోటోకాల్ నిర్ణయం నేటికీ అమలు జరగడం లేదు. గతంలో ఇరాక్,వియత్నాం,క్యూబా, లిబియా,అఫ్ఘానిస్థాన్, ఇతర కొన్ని గల్ఫ్‌దేశాలపై అమెరికా దాడులు,పెత్తందారీ విధానాన్నిఐక్యరాజ్య సమితి కట్టడి చేయలేకపోయింది. ఇకతాజాగా రష్యా,ఉక్రెయిన్ యుద్ధాన్ని అరికట్టడంలోకూడా నేటికీ ఐక్యరాజ్య సమితి సరైన చర్యలు చేపట్టలేకపోయింది. దీంతో ఈ




సంస్థపైనా ప్రజలకు విశ్వాసం సన్నగిల్లుతుంది. ప్రపంచ కార్మిక సంస్థ కూడా వివిధ దేశాల్లో కార్మికులకు వ్యతిరేకంగా తీసుకుంటున్న నిర్ణయాలపై నోరు మెదపకుండా ఉంటుంది.పని ప్రదేశాల్లో సరైన సౌకర్యాలు లేకపోయినా, సరైన వేతనాలు ఇవ్వకపోయినా మహిళలు, బాలికలపై దాడులు జరుగుతున్నా, పనిగంటలు పెంచుతూ యాజమాన్యం శ్రమదోపిడీ చేస్తున్నా, నియమ నిబంధనలు పాటించకున్నా ఐ.యల్.ఓ తగు రీతిలో స్పందించకపోవడంతో ఈ సంస్థ పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇక ఐ.ఎమ్.ఎఫ్, వరల్డ్ బ్యాంక్ అభివృద్ధి చెందిన దేశాలు చెప్పినట్లు వారి చెప్పుచేతల్లో ఉన్న దేశాలకు ఆర్థిక సహకారం అందించేటట్లు చేస్తున్నారు. అధిక వడ్డీలు విధిస్తూ పేద, మధ్యతరగతి దేశాలకు రుణాలు అందించుట జరుగుతుంది. దీంతో ఆ దేశాలు అన్నీ జీవితాంతం వారి కనుసన్నల్లో నడిచే పరిస్థితి. శ్రీలంక, అఫ్ఘానిస్థాన్, పాక్ దేశాలు తాజా ఉదాహరణలు. ప్రపంచ దేశాలన్నీ ప్రజలు అందరూ సమానంగా అభివృద్ధిసాధించాలి అనే లక్ష్యం కోసం పనిచేసే ఈ అంతర్జాతీయ సంస్థల ఆశయాలు అన్నీ అడియాశలు అవుతున్నాయి. దీని అంతటికి ప్రధాన కారణం ఈ అంతర్జాతీయ సంస్థలు అన్నీ నేటికీ ప్రపంచంలో అభివృద్ధి చెందిన ఐదు లేదా ఆరు దేశాలు ఇచ్చే ఆర్థిక సహకారం మీదనే ఆధారపడి ఉండుట. ఈ సంస్థల ప్రధాన కార్యాలయాలు అన్నీ యూరప్, అమెరికా దేశాల్లో ఉండటమే. దాదాపు అన్ని అర్హతలు ఉన్నా భారత్‌కు భద్రతామండలిలో శాశ్వత సభ్యత్వం ఇవ్వకపోవడం గమనార్హం. ఇటువంటి పరిస్థితుల్లో ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా వివిధ రంగాల్లో అభివృద్ధి చెందుతున్న మన భారతదేశం తాజాగా జి-20 ప్రధాన బాధ్యతలు చేపట్టింది. సుమారు 85 శాతం వివిధ రంగాల్లో అభివృద్ధి చెందుతున్న భారతదేశం మూడవ వంతు జనాభా కలిగి 75 శాతం వ్యాపార సామర్థ్యం కలిగిన ఈ జి-20 దేశాలకు నాయకత్వం వహిస్తున్న నేటి భారతదేశం కొన్ని విషయాల్లో నిర్ణయాత్మక శక్తిగా మారుతుందని భావిద్దాం. వన్ ఎర్త్, వన్ ఫ్యామిలీ, వన్ ఫ్యూచర్ అనే నినాదంతో తలకెత్తుకున్న భారతదేశం ప్రపంచ భవిష్యత్తును మార్చడంలో క్రియాశీలకంగా వ్యవహరించాలి. ప్రస్తుతం ప్రపంచాన్ని పీడిస్తున్న పేదరికం, పర్యావరణ సమస్యలు, ఆకలి కేకలు, ఉగ్రవాదం, ఆర్థిక అసమానతలు, ఆర్థిక మాంద్యం, సైనికపోరు, ఆధిపత్య ధోరణి, నిరుద్యోగం, నీటికొరత, అడవులు నరికివేత, ప్రకృతి వనరుల దోపిడీ, వివిధ కాలుష్యాలు, కుల, మత, జాతి, లింగ,భాషా, ప్రాంతీయ అసమానతలు వంటి సమస్యలపై మంచి అవగాహనతో శాశ్వత ప్రాతిపదికన మంచి నిర్ణయాలుతీసుకోవడం ద్వారా తమ సామర్థ్యాన్ని, సారధ్యాన్ని ప్రపంచ చరిత్రలో చిరస్థాయిగా నిలిచేటట్లు చేయాలి. ఇప్పటికే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ రూపుదిద్దుకుంది. శాస్త్ర సాంకేతిక రంగాల్లో ముఖ్యంగా అంతరిక్ష పరిశోధనలలో, ఫార్మారంగంలో, సాఫ్ట్‌వేర్ రంగంలో ముందుకు సాగుతున్నది.అయితే కొన్ని అంతర్గత లోపాలు మత పరమైన అంశాలు, అణచివేత ధోరణులు సవరించుకుంటూ, ప్రపంచ భవిష్యత్తుకు దిశానిర్దేశం చేయడంలో జి-20 సారధ్యంలో మంచి నిర్ణయాలు తీసుకుని అంతర్జాతీయ సంస్థలకు, దేశాలకు దీటుగా భారత్ ఉంటుందని ఆశిద్దాం. జి-20 సారధ్యం ద్వారా ప్రపంచ ప్రజలకు నూతన జవసత్వాలు ఇద్దాం. విశ్వగురు అనే ఆశయం నెరవేరుతుందని అని భావిద్దాం. ●

# నీటిపాలవుతున్న రైతన్న కష్టం

వెంగల రణధీర్

దేశానికి అన్నం పెట్టే వ్యక్తి రైతు. రైతులు వ్యవసాయ చేయనిది విశ్వవ్యాప్తంగా నివసిస్తున్న ఏ జీవి కూడా తన మనుగడను సాగించలేదు. కానీ ప్రస్తుతం రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురిసి మామిడి, వరి, మిర్చి, మొక్కజొన్న, అరటి, జీడి మామిడి, ఇతర పంటలన్నీ సర్వనాశనమైపోయాయి. చేతికి అందివస్తుందన్న పంట ఈదురు గాలులతో మామిడి చెట్లకు ఉన్న కాయలు అన్నీ రాలిపోయాయి. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినా తట్టుకొని భూమిని నమ్ముకుని జాతికి తిండి పెట్టే రైతన్నలకు ఈ అకాల వర్షాలు కోలుకోలేని దెబ్బతీసాయి. అప్పు చేసి సాగు చేసే రైతున్నలు మనోధైర్యం కోల్పోయి ప్రాణత్యాగం చేసుకునేటువంటి దుర్భర పరిస్థితులు తెరమీదకు వస్తున్నాయి. పెట్టుబడులు భారీగా పెరిగి కనీస మద్దతు ధర లేకపోయినా ఒకవైపు ఎరువులు పురుగుమందుల ధరలు అధికంగా ఉండటం, మరొకవైపు గిట్టుబాటు ధరలు లేకపోవడం, ఈ రెండు పోను ఆరుగాలం కష్టపడి చెమటోడ్చిన పంట అకాల వర్షంతో నష్టపోతే రైతులు పడేబాధ అంతాఇంతా కాదు. గత నాలుగు రోజుల క్రితం కురిసిన వడగండ్ల వానల వలన చేతుకొచ్చిన పంటలు పూర్తిగా నేలకొరిగాయి. పంటలు నీటిలో కలిసి ముద్దాయ్యాయి. దీంతో రైతులు లబోదిబోమని సంబంధిత పంట పొలాల వద్దనే ఉక్కిరిబిక్కిరిగా ఏడ్చిన రైతులు వేలమంది ఉన్నారు. ఆ పరిస్థితిని చూసి అక్కడిక్కడే ప్రాణాలు వదిలిన రైతులు కూడా చాలా మందే ఉన్నారు. పెద్దలు చెప్పిన మాట పాటించక, ఆర్థిక స్తోమత లేక చదవకుండా తీవ్ర ఇబ్బందులు




ఎదుర్కొంటున్నామని, మా బిడ్డలు ఇలాంటి కష్టాలను అనుభవించవద్దని ఆరుగాలం కష్టపడి పనిచేసి పిల్లల చదువులకు ఇంకా కొన్నిరోజులలో ఫీజులు కట్టే తల్లిదండ్రుల కష్టం నీరుగారి పోయిందని రైతులు వాపోతున్నారు. పిల్లల చదువుల కోసం మళ్లీ ఆ తల్లిదండ్రులు అధికవడ్డీకి అప్పులు తెచ్చి అప్పులపాలు కావాల్సిన పరిస్థితి దాపురించింది. మానవులకు అనుకోకుండా ఏమైనా సంఘటనలు ప్రమాదాలు జరిగితే ఇన్సూరెన్స్ ఉంటుంది. అలాగే పంటలకు కూడా ఇన్సూరెన్స్ ఉంటుంది. భారతదేశ విషయానికొస్తే ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం ఉండేది. దేశంలో కొన్నిరాష్ట్రాల్లో ప్రస్తుతం కూడా కొనసాగుతుంది. కానీ తెలంగాణ రాష్ట్రంలో ఫసల్ బీమా యోజన పథకం అమలు కాకపోవడం మూలంగా చాలా మంది రైతులు అకాల వర్షాలు,వడగండ్ల వానలు, ఇతర చీడపీడల వలన కలిగేటువంటి నష్టాలను నష్టపరిహారం రూపంలో లబ్ధిచేకూర్చ లేకపోతున్నారు. కొన్ని ప్రాంతాల్లో ప్రైవేట్ ఇన్సూరెన్స్ సంస్థలు ఉన్నప్పటికీ ప్రైవేట్ సంస్థలను రైతులు నమ్మలేని స్థితిలో ఉన్నారు. కావున రైతులను ఆదుకునే పథకాలు అమలు చేయాలి. నష్టపోయిన రైతాంగ పంటలవివరాలను వ్యవసాయ,రెవెన్యూశాఖ అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం అందించి ఆత్మహత్యలను తగ్గించాలి. ముఖ్యంగా చెప్పాలంటే రైతులు పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధర ఉండి, అనుకూలమైన వాతావరణ పరిస్థితులుంటే రైతు లాంటి రాజు ఈ ప్రపంచంలో ఎవరూలేరు. రైతు అనేపదాన్ని రాజకీయాల కోసం ఇతర ఏ ప్రయోజనాల కోసం వాడుకోకుండా రైతుల శ్రేయస్సు కోసం ఉపయోగపడే పనులను చేయాలి. ●

# అనూహ్య విజయంతో కొత్త సమస్యలు!

కైలసాని శివప్రసాద్

ఉత్తరాంధ్ర, తూర్పు రాయలసీమ, పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎన్నికల్లో అధికార వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ ఘోరంగా ఓటమి పాలవడం గమనార్హం. ఈ పరిణామంతో వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీపై పట్టభద్రులలో ఉన్న వ్యతిరేకత తేటతెల్లమైంది. ఈమూడు నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీ అనూహ్యంగా ఘనవిజయం సాధించడం చర్చనీయాంశం.తమకు లభించిన ఈ అనూహ్య విజయంతో తెలుగుదేశం పార్టీశ్రేణుల ఆనందానికి అవధులు లేకుండాపోయాయి. టి.డి.పి.కార్యకర్తల సంబరాలు అంబరాన్ని అంటుతున్నాయి. తెలుగుదేశం పార్టీ సాధించిన ఈ విజయం వెనుక ఉన్న వాస్తవ పరిస్థితులు, భవిష్యత్తులోతమ పార్టీకి ఎదురయ్యే సమస్యలు తలచుకుంటే టి.డి.పి.కార్యకర్తలతో పాటూ తెలుగుదేశం పార్టీ అధిష్టానానికి కంటిమీద కునుకు లేకుండా చేస్తుందనేది నిర్వివాదాంశం. ఈ ఎన్నికల్లో మూడు పట్టభద్రుల నియోజకవర్గాల్లో 7,16,664 ఓట్లుపోలవ్వగా వీటిలో 6,63,782 మాత్రమే చెల్లిన ఓట్లుగా పరిగణింపబడ్డాయి. ఈ ఓట్లలో విశాఖపట్నం,విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకు చెందిన ఉత్తరాంధ్ర నుంచి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వేపాడ చిరంజీవి రావు 43.89 శాతంతో 82,967 ఓట్లు, వై.యస్.ఆర్.సి.పి అభ్యర్థి సీతంరాజు సుధాకర్ 29.49 శాతంతో 55,751 ఓట్లు, పి.డి.ఎఫ్ అభ్యర్థి రమాప్రభ 18.59 శాతంతో 35.153 ఓట్లు, బి.జె.పి అభ్యర్థి మాధవ్ 5.75 శాతంతో 10.885 ఓట్లు సాధించారు. ఈ నియోజకవర్గం నుంచి టి.డి.పి. అభ్యర్థి తన సమీప వై.యస్.ఆర్.సి.పి అభ్యర్థికంటే 27,216 (14.40శాతం) మొదటి ప్రాధాన్యత ఓట్లతో గెలుపొందారు. చిత్తూరు పొట్టి శ్రీరాములు నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు చెందిన తూర్పు రాయలసీమ నియోజక వర్గంలో టి.డి.పి.అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ 45.30శాతంతో 1,12,514 ఓట్లు, వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి 34.32శాతం ఓట్లతో 85.212 ఓట్లు, పి.డి.ఎఫ్ అభ్యర్థి మీగడ వెంకటేశ్వర్‌రెడ్డి 15.30శాతంతో 38.001 ఓట్లు, బిజెపి అభ్యర్థి సన్నారెడ్డి దయాకర్‌రెడ్డి విజయం సాధించడం గమనార్హం. వై.యస్.ఆర్. కడప, అనంతపురం, కర్నూలు జిల్లాలకు చెందిన పశ్చిమ రాయలసీమ నియోజకవర్గం నుంచి వై.యస్.ఆర్.సి.పి అభ్యర్థి నాగరాజు 8.28 శాతంతో 18.758 ఓట్లు,బిజెపి అభ్యర్థి రాఘవేంద్రరావు 3.27శాతం ఓట్లతో 7.412 ఓట్లు మొదటి ప్రాధాన్యతలో సాధించారు. మొదటి ప్రాధాన్యతలో వై.యస్.ఆర్.సి.పి అభ్యర్థికి కేవలం 1820ఓట్ల ఆధికత్యమాత్రమే లభించింది. ఏ అభ్యర్థికి విజయానికి అవసరం అయిన మెజార్టీ మొదటి ప్రాధాన్యత ఓట్లలో రాకపోవడంతో రెండవ ప్రాధాన్యత ఓట్లను లెక్కించడం జరిగింది.7,543 రెండవ ప్రాధాన్యత ఓట్లలో టిడిపి అభ్యర్థి సంచలన విజయం నమోదుచేశారు. 2024 ఎన్నికలకు కేవలం సంవత్సరం వ్యవధిగా ఉన్న ఈ సమయంలో లభించిన ఈ విజయం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో పాటూ దాని అధినేత నారాచంద్రబాబు నాయుడు ఖచ్చితంగా ఆనందించాల్సిన అంశమేఅనడంలో ఎటువంటి సందేహంలేదు.అదే సమయంలో ఈ విజయంతో ముడిపడిన అనేక అంశాలను పరిశీలిస్తే చంద్రబాబునాయుడు అదే 2024ఎన్నికల సమయంలో పెనుసవాళ్లు ఎదుర్కోవాల్సి వస్తుందని ఖచ్చితంగా చెప్పవచ్చు. ఉత్తరాంధ్ర, తూర్పు,పశ్చిమరాయలసీమ పట్టభద్రుల నియోజక వర్గాలలో తెలుగుదేశంపార్టీ అభ్యర్థులు 43.63శాతంతో 2,89,630 ఓట్లు పొందగా వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు 35.70 శాతంతో 2,36972 ఓట్లు పొందారు.ఈ మూడు నియోజక వర్గాలలో వై.యస్.ఆర్.సి.పికి చెందిన అభ్యర్థులకంటే తెలుగు



దేశం పార్టీ అభ్యర్థులు కేవలం 7.98శాతంతో 52.658 ఓట్లు మాత్రమే అధికంగా పొందారు. అదేవిధంగా ఆ ఓట్లన్నీ ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు కాదు అనికూడా ఖచ్చితంగా చెప్పవచ్చు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రస్తుత తెలుగుదేశం పార్టీలో రాష్ట్ర, జిల్లా,నియోజకవర్గ, మండలస్థాయి నాయకులలో కార్పొరేట్లు, కాంట్రాక్టర్లు, వ్యాపారస్తులు అధికభాగం ఉన్నారు. సహజంగా వీరిలో ఎక్కువశాతం ఏపార్టీ అధికారంలో ఉంటే ఆపార్టీతో లోపాయికారీ ఒప్పందం చేసుకుని వారి వ్యాపారాలు ఎటువంటి ఆటంకాలు లేకుండా నిరాటకంగా చేసుకుంటుంటారు. దానికి ప్రతిఫలంగా వీరు ఆ అయిదు సంవత్సరాలలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలు, ఇటువంటి మండలి ఎన్నికల్లో లోపాయికారీగా అధికార పార్టీకి సహకరిస్తుంటారు.సాధారణ ఎన్నికల సమయంలో మాత్రమే వీరు పార్టీ విజయానికి చిత్తశుద్ధితో కృషి చేస్తూ ఉంటారు. అదేవిధంగా చిత్తూరు,కడప, అనంతపురం జిల్లాలలోని అధినేత చంద్రబాబు నాయుడు స్వీయ సామాజిక వర్గానికి చెందిన పట్టభద్రులు కూడా వై.యస్.ఆర్.సి.పి అభ్యర్థుల నుండి ఓటుకునోటు తీసుకున్నట్లు అనేక వార్తలు షికారు చేస్తున్నాయి.అదే నిజంఅయితే వారు ఎవరికి ఓట్లు వేసి ఉంటారో వారేచెప్పాలి. కనుక తెలుగుదేశం పార్టీకి వేసిన ఓట్లు అన్నీ తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులనే అనడానికి ఆస్కారం లేదు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీకి, వై.యస్.ఆర్.సి.పిపార్టీకి వచ్చిన స్వల్ప ఓట్ల వ్యత్యాసాన్ని పరిశీలిస్తే పట్టభద్రులలో జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంపైతీవ్రస్థాయిలో వ్యతిరేకత ఉన్న దాఖలాలు కనిపించడం లేదు. ఈ పరిణామాలు ఆంధ్రప్రదేశ్ ప్రస్తుత రాజకీయాలు క్షుణ్ణంగా పరిశీలిస్తే జనసైనికుల వల్లే తెలుగుదేశం పార్టీకి ఈ విజయం సాధ్యమైనట్లు స్పష్టంగా తెలుస్తోంది.జనసేనపార్టీ తొంభైశాతం పైగా పట్టభద్రులైన యువతతో నిండి ఉందనేది నిర్వివాదాంశం. పవన్‌కళ్యాణ్ మీద ఈగ వాలన్వికుండా ప్రత్యర్థులపై మాటల తూటాలు పేలుస్తుంటారు. ఒకరకంగా వీరిని పవన్‌కళ్యాణ్ చుట్టూ వలయంలా ఉన్న భౌతిక దాడులు చేయని మిలిటెంట్లతో పోల్చవచ్చు. నిత్యం జగన్‌మోహన్‌రెడ్డికి వ్యతిరేకంగా జనసేనాని రాజకీయాలు చేస్తారనేది జగమెరిగిన సత్యం.ఈ పరిణామంతో రాష్ట్రంలో జనసేన, వై.యస్.ఆర్.సి.పికి వ్యతిరేకంగా ఓటు వేయమని జనసేనాని ఒకసభలో జనసైనికులకు ఇటీవల పిలుపు ఇవ్వడం జరిగింది. జనసేనాని పిలుపుమేరకు జగన్‌మోహన్‌రెడ్డిపై ఉన్న వ్యతిరేకతతో జనసైనికుల ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా కసితో నూటికి నూరుశాతం తెలుగుదేశం పార్టీకి ఓట్లువేసినట్లు తెలుస్తుంది. జనసేనబలం ఊహాకందని విధంగా గతంలోకంటే రెట్టింపుఅయ్యింది. ఈ పరిస్థితులలో 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించాలంటే జనసేనపార్టీ మద్దతు ఖచ్చితంగా అవసరం. జనసేనాని తెలుగుదేశంతో కలిసిపోటీ చేయాలంటే పవన్‌కళ్యాణ్‌కు కొద్దికాలమైన ముఖ్యమంత్రి పదవి టి.డి.పి.కేటాయించాల్సి ఉంటుంది. ముఖ్యమంత్రి పదవి కేటాయించకుండా నామమాత్ర సీట్ల కేటాయింపుతో తెలుగుదేశం పార్టీతో కలిసి పోటీచేసేందుకు జనసేనాని ముఖ్యమంత్రిగా చూడాలని ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న జనసైనికులు ఒప్పుకునే ప్రసక్తే ఉండదు. అదేవిధంగా తమ కులస్తుని ముఖ్యమంత్రి చేయాలని జనసేనానికి మద్దతు తెలుపుతున్న కాపు కులస్తులు కూడా తెలుగుదేశం పార్టీతో కలిసి పోటీచేసేందుకు ససేమిరా అనే పరిస్థితి నెలకొంది. చంద్రబాబు నాయుడు జాతీయ రాజకీయాలకు పోయి పవన్‌కళ్యాణ్‌ను ముఖ్యమంత్రి చేయాలని ఇటీవల కాపుకులానికిచెందిన అగ్రనేత హరిరామజోగయ్య వ్యూహాత్మకంగా ఇటీవల ఒక సభలో ప్రకటించడమే దీనికి నిదర్శనం. జనసేనాని టిడిపి పార్టీతో కలిసి పోటీ చేసేందుకు బిజెపి తీవ్రంగా వ్యతిరేకించే పరిస్థితి అధికంగా ఉంది. 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఓడిపోతే 2029 ఎన్నికలనాటికి తెలుగుదేశం పార్టీని బలహీనపర్చి తమపార్టీని తెలంగాణలో అధికారానికి చేరువ చేయవచ్చని బిజెపి అగ్రనేతలు వ్యూహం పన్నినట్లు అనేకరకాల వార్తలు ప్రజలలో బలంగా నానుతున్నాయి.ఒకవేళ తమ ఆలోచనకు వ్యతిరేకంగా జనసేనపార్టీ 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీతో కలిసి పోటీచేస్తే ఆ ఎన్నికల్లో నరేంద్రమోడీ, అమీత్‌షా ద్వయం జగన్ మోహన్‌రెడ్డిని తిరిగి గద్దెనెక్కించేందుకు తమ శక్తియుక్తులు ఉపయోగిస్తారనడంలో ఎటువంటి సందేహంలేదు. చంద్రబాబు నాయుడు ఇటువంటి విపత్కర పరిస్థితులను ఎదుర్కొని ఏ విధంగా 2024 ఎన్నికల్ల రాణిస్తారో వేచి చూడవలసిందే. ●

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# బ్రిటన్ దౌత్యకార్యాలయం ముందు బారికేడ్లు తొలగింపు

**న్యూఢిల్లీ, మార్చి 22:** లండన్‌లోని భారత రాయబార కార్యాలయంపైఖలిస్తాన్ మద్దతుదారుల దాడిపై తీవ్ర నిరసన తెలిపిన భారత్ భారత్‌లోని బ్రిటన్ దౌత్యకార్యాలయం ముందు ఉన్న బారికేడ్లను, సెక్యూరిటీని తొలగించింది. అయితే ఈ సమాచారం అందుకున్న కొందరు ఆందోళనకారులు బ్రిటన్ రాయబార కార్యాలయం వద్ద నిరసన తెలిపేందుకు వస్తున్నట్లు తెలియడంతో ఢిల్లీపోలీసులు భారీ ఎత్తున పోలీసులను మొహరింపచేసారు. పోలీస్ అధికారులు, లైజన్ అధికారులు,పెట్రోల్ అధికారులు బ్రిటన్ దౌత్యకార్యాలయం ముందు గస్తీతిరుగుతూ కనిపించారు. బ్రిటిష్ హైకమిషనర్ ఎలెక్స్ ఎల్లిస్ ప్రస్తుతం విదేశీ పర్యటనలో ఉన్నారు. లండన్‌లో అత్యంత రద్దీకలిగిన ప్రాంతంలోని భారత రాయబార కార్యాలయంపై ఖలిస్తాన్ మద్దతుదారులు దాడులుచేసి భారత జెండాను అపవిత్రంచేసిన సంఘటనపై భారత్ తీవ్రనిరసన వ్యక్తంచేసింది. అంతేకాకుండా ఢిల్లీలోని బ్రిటన్ రాయబారిని పిలిపించి తమ నిరసనను తెలియజేసింది. కేవలం భద్రతా వైఫల్యం వల్లనే ఈ దాడులు జరిగాయని భారత్ తన ఆందోళనను వ్యక్తంచేసింది. దీనితో బ్రిటన్‌లోని రాయబార కార్యాలయం ముందు భారీఎత్తున బందోబస్తును కూడా ఏర్పాటుచేసారు. ఈ సంఘటన జరిగిన వెనువెంటనే భారత్‌లోని రాయబార కార్యాలయం ముందున్న బారికేడ్లను తొలగించారు. ట్రాఫిక్‌లో పాదచారుల కదలికలకు ఇబ్బందిగా ఉన్నందున వీటిని తొలగించినట్లు అధికారులు తెలిపారు. దౌత్యకార్యాలయం ముందు భద్రత పటిష్టంగా ఉందని, అయితే పాత్‌వేలపై పెట్టిన బారికేడ్లు తొలగించామని ఢిల్లీపోలీసులు తెలిపారు. వీటిపై బ్రిటన్ హైకమిషన్‌ప్రతినిధి స్పందిస్తూ సెక్యూరిటీ అంశాల్లో తాము వ్యాఖ్యలుచేయబోమని అన్నారు.

# రూ.78,800 కోట్లతో ఢిల్లీ బడ్జెట్



## గత యేడాది కంటే అధికం

**న్యూఢిల్లీ, మార్చి 22:** కేంద్రంతో నెలకొన్న ప్రతిష్టంభన తర్వాత ఢిల్లీలోని ఆమ్ ఆద్మీప్రభుత్వం 78,800 కోట్ల బడ్జెట్‌ను ప్రతిపాదించింది. 2023:24 సంవత్సరానికిగాను బడ్జెట్ గత ఏడాది 69వేల కోట్లుకాగా ఈసారి మరింతపెరిగింది. చ2022:23 సంవత్సరానికిగాను 75,800గా నిలిచింది. తాజాగా ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తొమ్మిది కొత్త స్కీమ్‌లను కూడా ప్రవేశపెడుతున్నట్లు కేజ్రీవాల్‌ప్రభుత్వంప్రకటించింది. జి20 సన్నాహకాలతోపాటు ఈ తొమ్మిది పథకాలు కూడా ఇపుడు ఢిల్లీ బడ్జెట్‌లోకీలకం అవుతున్నాయి. ఆర్థిక మంత్రి కైలాస్‌గెహ్లాత్ బడ్జెట్‌నుప్రవేశపెట్టారు. ఇప్పటివరకూ డిప్యూటి ముఖ్యమంత్రిగా ఉన్న మనీష్ సిసోడియాను సిబిఐ అరెస్టుచేయడంతో ఆయన మంత్రిపదవులకు రాజీనామాచేసారు. దీనితో ప్రస్తుత ఆర్థికమంత్రి గెహ్లాత్ బడ్జెట్‌ను శాసనసభలో ప్రవేశపెట్టారు. ఆధునిక ఢిల్లీకోసం 19,466 కోట్లు రోడ్ల అప్‌గ్రేడేషన్‌కోసం ఖర్చుచేస్తున్నట్లు తెలిపారు. వచ్చేపదేళ్లలో 1400 కిలోమీటర్ల రోడ్లను ఆధునీకరిస్తామని మంత్రి వివరించారు. 2023:24 సంవత్సరంలో వివిధ మౌలికవనరుల ప్రాజెక్టులకోసం 2034 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. స్థానిక సంస్థలకు 8241 కోట్లు ఆర్థికసాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఢిల్లీమున్సిపల్‌కార్పొరేషన్‌కు అన్నివిధాలా సాయం అందిస్తామని, ముందు పర్వతం ఎత్తున గార్బేజి తొలగించేందుకు పూర్తిగా వనరులుకేటాయిస్తున్నట్లు తెలిపారు. అన్ని కాలనీలను మొత్తం సీవర్ నెట్‌వర్క్‌కు అనుసంధానంచేస్తామని, మురుగుశుద్ధి ప్లాంట్ల సామర్థ్యం పెంచి యమున నదిలోకి వ్యర్థజలాలను పంపిస్తామన్నారు. రోడ్‌నెట్‌వర్క్ అభివృద్ధి 26 ప్లై ఓవర్లు, మూడు డబుల్ డెక్కర్ ప్లై ఓవర్లు డిఎంఆర్‌సి సౌజన్యంతోపూర్తిచేస్తామన్నారు. 1600కిపైగా ఈబస్సులు,విద్యుత్ బస్సు డిపోలు, ప్రపంచస్థాయి ప్రమాణాలతో ఐఎస్‌బిటిలు, యమున శుద్ధి, వంటిపథకాలు ఏర్పాటుచేసినట్లు తెలిపారు. మొత్తం 26 ప్లై ఓవర్ల ప్రాజెక్టుల్లో పది ప్రాజెక్టులు నిర్మాణదశలో ఉన్నాయని, మరో 11 ప్రాజెక్టులప్లాన్‌లను యుటిటిఐపిఇసికి క్లియరెన్స్‌కోసం పంపించామన్నారు. భారీ ప్రాజెక్టులు చేపడుతున్నప్పటికీ కేంద్రం కేవలం కంటితుడుపుగా 325 కోట్లు ఢిల్లీకి కేటాయించిందని, కేంద్ర పన్నుల వాటాగా మాత్రమే అందించిందన్నారు. విద్యకోసం 16,575 కోట్లు, ఆరోగ్యంకోసం 9742కోట్లు, మౌలికవనరుల ప్రాజెక్టులకు 2034కోట్లు, రవాణారంగానికి 9333 కోట్లు, ప్రనభుత్వరవాణాకు 3500 కోట్లు, రోడ్ల ఆధునీకరణకు 19,466 కోట్లు, ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు ఈ ఏడాది కూడా కొనసాగిస్తారు. తొమ్మిది కొత్త ఆసుపత్రుల నిర్మాణం, 14వేలనుంచి 30 వేలకు ఆసుపత్రుల్లో పడకలపెంపు, 29 కొత్తప్లైఓవర్లు, 100కుపైగా మహిళా మొహల్లా క్లినిక్కులు, 350 ఢిల్లీప్రభుత్వ స్కూళ్లకు 20 కంప్యూటర్ల చొప్పున కేటాయింపు, మొత్తం టీచర్లు, ప్రిన్సిపాళ్లు, వైస్‌ప్రిన్సిపాళ్లకు ట్యాబ్‌ల అందచేత, యమునశుద్ధికి ఆరుసూత్రాల కార్యాచరణ, నీటికొరత ఉన్న ప్రాంతాల్లో వెయ్యిఇకపైగా ఆర్‌ప్లాంట్ల ఏర్పాటు వంటివ ఇఉన్నాయి. 2025నాటికి వార్షిక విద్యుత్ వినియోగంలో 25శాతం సోలార్‌పవర్‌తో భర్తీచేసుకోవడం వంటివి ఉన్నాయి. విద్యుత్‌శాఖకు 3348 కోట్లు, మంచినీటిసరఫరా, పారిశుధ్యానికి 6342 కోట్లు కేటాయించినట్లు కైలాస్ గెహ్లోత్ తెలిపారు.

# తమ బిడ్డను కొట్టాడని టీచర్‌పై తల్లితండ్రుల దాడి

**ట్యూటికోరన్, మార్చి 22:** తమ కుమారుడిని కొట్టాడని ఒక టీచర్‌పై విద్యార్థి తల్లితండ్రులు దాడికి పాల్పడిన ఘటన తమిళనాడులో జరిగింది. ట్యూటికోరన్‌జిల్లా ఎట్టాయ్‌పురం సమీపంలోని కీజా నంబిపురం హిందూ ప్రైమరీ ప్రభుత్వ ఎయిడెడ్ స్కూలు టీచర్ ఆర్‌భరత్‌పై విద్యార్థి తల్లితండ్రులు దాడిచేసిన విడియోప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. మూడు నిమిషాల నడివి ఉన్న విడియోలో తమ కుమారుడిని కొట్టారని తరగతి గదిలో టీచర్‌తో భార్యాభర్తలు వాగ్వాదానికి దిగడం కనిపిస్తుంది. పిల్లల్ని కొట్టడం చట్టవిరుద్ధమనీ ఆ హక్కు మీకు ఎవరిచ్చారు. నిన్ను నాచెప్పుతీసుకుని కొడతాను అని విద్యార్థి తండ్రి సెల్వీ గట్టిగా మాట్లాడటం,



తోటిపిల్లలుచూస్తుండగానే ఉపాధ్యాయుడిని తరగతి గదిలో పరుగెత్తించి ఆమెభర్త శివలింగం రాయితో కొట్టడం విడియోలో రికార్డయింది. భరత్‌పై దాడిచేయడంతో మరో ఉపాధ్యాయుడు సాయం కోసం కేకలు వేసారు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదుచేయడంతో కేసునమోదుచేసి దర్యాప్తుచేపట్టారు. విద్యార్థి తల్లితండ్రులతోపాటు తాత మునుసామిని కూడా అదుపులోకి తీసుకున్నారు. దాడి, నేరపూరిత బెదిరింపులు, కుట్ర, ప్రభుత్వ ఉద్యోగుల విధులకు ఆటంకం వంటి సెక్షన్లకింద కేసునమోదుచేసినట్లు ట్యూయికోరన్ ఎస్పీ ఎల్‌బాలాజీ శరవణన్ తెలిపారు. క్లాసులో పాఠాలు సక్రమంగా వినకపోవడం, ఇతర పిల్లలతో గొడవపడు తుండటంతో సీటుమారాలని ఏడేళ్ల చిన్నారిని టీచర్‌కోరినట్లు అధికారులు చెపుతున్నారు. సీటు మారుతున్న సమయంలో ఆమె పడిపోయిందని పోలీసులు తెలిపారు. అయితే తర్వాత ఇంటికివెళ్లిన చిన్నారి టీచర్ తనను కొట్టిందని తాత మునుసామికి ఫిర్యాదుచేసింది. హిందూ ప్రైమరీ స్కూలులో మొత్తం 21 మంది చదువుతున్నట్లు పోలీసులు తెలిపారు. పాఠశాలలో వీరపట్టికి చెందిన గురువామ్మాళ్ 53 హెడ్‌మాస్టర్‌గా ఉన్నారని, భరత్ ఉపాధ్యాఉడిగా పని చేస్తున్నారన్నారు. భరత్‌ను శివలింగం వెంబడించి కొడుతుంటే సెల్వీ చెప్పుతో ఇష్టమొచ్చినట్లు ఆతడిపై దాడిచేసిందన్నారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 1133, మృతి నలుగురు

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,98,118

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చ్22:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 1133 కేసులు నమోదయ్యాయి. మృతి నలుగురు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,98,118కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,60,279 మంది కోలుకోగా 7026 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,813కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,40,145కి చేరగా,79,90,227 మంది వరకు కోలుకున్నారు.1,48,429మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,32,679కి చేరింది.అందులో 67,59,161మంది కోలుకున్నారు.71,597మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,75,637కి చేరింది.అందులో 40,34,695 మంది కోలుకున్నారు.40,318మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,95,756కి చేరింది.అందులో 35,57,265 మంది కోలుకున్నారు. 38,050 మంది మరణించారు.

# 45 నిమిషాలు గురుద్వారాలో.. దుస్తులు మార్చుకుని అక్కడి నుండే పరారైన అమృత్‌పాల్

**చండీగఢ్, మార్చి 22:** పరారీలో ఉన్న ఖలిస్థానీ సానుభూతిపరుడు అమృత్‌పాల్‌సింగ్ శనివారం 45 నిమిషాలు ఓ గురుద్వారాలో గడిపినట్లు సమాచారం. నంగల్ అంబియన్ గురుద్వారాకు చెందిన గ్రంథి, ఆయన భార్య మీడియాకు వెల్లడించిన వివరాల ప్రకారం అమృత్‌పాల్ శనివారం మధ్యాహ్నం ఒంటిగంటకు గురుద్వారాలకు చేరుకున్నాడు. 1.45 గంటల వరకు మా దగ్గరే ఉన్నాడు. సాయంత్రం నాలుగు గంటల వరకు అతడి కోసం పోలీసుల వెతుకుతున్నట్లు మాకు తెలియదు. అమృత్‌పాల్ నలుగురు సహచరులతో అక్కడికి వచ్చాడు. వారేదైనా గొడవ సృష్టించడానికి వచ్చారని భావించాం. తాము ఒక ప్రోగ్రామ్‌కు వెళుతున్నామని, తమకు కొన్ని దుస్తులు కావాలని అడిగారు. మాకు ఆశ్చర్యమనిపించినా, మా కుమారుడి దుస్తులు ఇచ్చాం. తర్వాత మా ఫోన్ అడిగి తీసుకున్నారు. వారు వెళ్లడానికి ముందు దానిని తిరిగి ఇచ్చేశారు. అలాగే వారు ధరించిన నీలం, కాషాయం రంగు తల పాగాను తీసేసి, వేరే తలపాగాలను ధరించారు అని వారు తెలిపారు. అమృత్‌పాల్ కోసం శనివారం పంజాబ్ పోలీసులు పక్కా వ్యూహంతో ప్రత్యేక ఆపరేషన్ చేపట్టినప్పటికీ అతడు తప్పించుకున్న విషయం తెలిసిందే. పోలీసులు వచ్చినట్లు సమాచారం అందగానే తాను ప్రయాణిస్తున్న మెర్సిడెస్ వాహనాన్ని అమృత్‌పాల్ అక్కడే వదిలేసి బ్రెజా కారులో వేరే మార్గంలో ఉడాయించాడు. అతడు పరారైన దృశ్యాలు జలంధర్‌లోని టోల్‌ప్లాజా వద్ద రికార్డయ్యాయి. అమృత్‌పాల్ పరారయ్యేందుకు సహకరించిన నలుగురిని పంజాబ్ పోలీసులు అరెస్టు చేశారు. రూపు మార్చుకుని, నల్లని కళ్ల ద్దాలు ధరించి ఓ బైకు వెనుక కూర్చొని తప్పించుకున్నట్లు తెలిపారు.



# గల్లంతయిన 1.40 లక్షలఫోన్ అప్పగించిన రైల్వే కూలీ



**ముంబయి. మార్చి 22:** అమితాబ్‌బచ్చన్‌కు మేకప్ అసిస్టెంట్‌గాపనిచేసే ఉద్యోగి పోగొట్టుకున్న ఐఫోన్ తనకు దొరికినా నిజాయితీగా పోలీసుల సాయంతో అప్పగించిన రైల్వేకూలీ ఉదంతం ఇది. దాదర్‌స్టేషన్‌లో దశరత్ దౌండ్ అనే కూలీ రోజుకు 300 మాత్రమే సంపాదించుకుంటాడు. మూడు దశాబ్దాలుగా అక్కడే పనిచేస్తున్నాడు. సోమవారం ఒక అత్యంత ఖరీదైన ఫోన్ స్టేషన్ సీటింగ్‌ప్రాంతంలో పడి ఉండటాన్ని గుర్తించిన దౌవుండ్ ముందు తీసుకోలేదు. ఆ తర్వాత అందరినీ వాకబుచేసిన జిఆర్‌పి పోలీసులకు అప్పగించాడు. పోలీస్ అధికారులు తర్వాత ఆ హ్యాండ్‌సెట్ 1.4 లక్షల విలువైనదని, దీపక్‌సావంత్ అనే అమితాబ్ బచ్చన్ మేకప్ ఆర్టిస్టుకు చెందినదని తెలుసుకున్నారు. సావంత్ కుటుంబం ఆతనికి వెయ్యిరూపాయలు బహుమానం కూడా ఇచ్చింది. సహజంగానే విలువైన ఫోన్లు లభిస్తే ఎవ్వరికీతెలియకుండా జాగ్రత్తగా నొక్కేయడం రివాజు. కానీ వయసులో పెద్దవాడయిన దశరథ్ తన నిజాయితీని చాటుకున్నాడు. పోలీసులకు అప్పగించిన తర్వాత ప్లాట్‌ఫామ్‌పైనే నిద్రిస్తున్న ఆతడిని కొంతసేపటి తర్వాత పోలీసులు పిలిచి యజమాని దొరికాడని స్టేషన్‌కు తీసుకెళ్లారు. దీపక్ సావంత్ ఎంతో గౌరవంతో ఆతడిని మర్యాదపూర్వకంగా పలకరించి పోలీసుల సమక్షంలోనే ఆతడికి నగదు రివార్డును అందచేసాడు.



# సరిహద్దుల్లో చైనా చొరబాటును ముందే హెచ్చరించిన అమెరికా

**న్యూఢిల్లీ, మార్చి 22:** భారత సరిహద్దుల్లో చైనా చొరబాటు ప్రయత్నాలపై గత ఏడాదే అమెరికా భారత్‌ను అప్రమత్తంచేసిందని అందువల్లనే భారత్ దాడిని సమర్థవంతంగా తిప్పికొట్టిందన్న అంశంపై అమెరికా మీడియాలో వార్తలు వెల్లువలా వచ్చాయి. శ్వేతసౌధం ప్రతినిధి ఒకరు మాట్లాడుతూ అరుణాచల్‌ప్రదేశ్‌లోని తవాంగ్ సెక్టార్‌లో వాస్తవాధీన రేఖ వెంబడి ఇరుదేశాల సైనికులమధ్య గత ఏడాది డిసెంబరునెలల్లో ఘర్షణ చోటుచేసుకోగా రెండుదేశాలకు చెందినపలువురు సైనికులు గాయపడ్డారు. తవాంగ్ సెక్టార్‌లోని యాంగ్‌త్సే వద్ద గత ఏడాది డిసెంబరు 9న జరిగిన ఘర్షణ వివరాలు ఆలస్యంగా వెలుగులోకి వచ్చాయి.భారత్‌తోపోలిస్తే చైనా సైనికులు చాలా ఎక్కువమంది ఈఘర్షణలో గాయపడినట్లు తేలింది. సరిహద్దువద్దచైనా సైన్యం చొరబాటుకు సిద్ధంగా ఉందంటూ దేశ మిలిటరీ ముందుగానేభారత్‌కు సమాచారం ఇచ్చిందని అమెరికా మీడియా కథనం ఇపుడు సంచలనంగా మారింది. భారత్ అమెరికా సైన్యాలమధ్య సహకార విజయానికి ఇదొక నిదర్శనంగా రక్షణరంగ నిపుణులు చెపుతున్నారు. అమెరికా తొలిసారిగా పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ చొరబాటుకు ముందు చైనా స్థావరాలు, బలగాలపై భారతీయ మిత్రులకు వివరాలను అందించింది. అరుణా చల్‌ప్రదేశ్‌ప్రాంతంలో ఎన్ కౌంటర్ గురించి గతంలో నివేదించని యుఎస్ ఇంటెలిజెన్స్ సమీక్షపై తెలిసిన విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. సమాచారంలో చర్య తీసుకోదగిన శాటిలైట్ ఫోటోలు ఉన్నాయి. అమెరికా ఇంతకు ముందు భారత సైన్యంతో పంచుకున్న వాటికంటే మరింత వివరంగా పంపిణీచేసినట్లు భారత్ ఇంటెలిజెన్స్ కూడా అంగీకరిస్తోంది.

# నా భార్యను దోమలు కుడుతున్నాయ్ సాయం చేయండి

## ఆసుపత్రిలో చేరిన భార్యకోసం పోలీసులకు భర్త ట్వీట్

**చందౌసి(యుపి),మార్చి 22:** గర్భవతి అయిన తన భార్య ప్రసవంకోసం చందౌసీలోని ఆసుపత్రిలోచేర్పించానని, అయితే అక్కడ దోమలు ఎక్కువ కుడుతున్నాయని, సాయంచేయాలంటూ యుపి పోలీసులను ట్వీట్‌చేసిన భర్తకు పోలీసులు సముచితరీతిలో స్పందించారు. అసద్‌ఖాన్ అనే వ్యక్తి తన భార్యను హరిప్రకాష్ నర్సింగ్ హోమ్‌లో ప్రసవం కోసం చేర్పించాడు. పురిటి నొప్పులు ఓవక్క బాధ పెడుతుంటే మరోవక్క దోమలు కుడుతున్నాయని ఆతడు ఆందోళన చెందాడు. రాత్రి 2.45 గంటలు కావడంతో వెంటనే ఆతడికి ఆలోచన వచ్చి యూపి పోలీసులకు ట్వీట్ చేసాడు. 112కు కాల్‌చేసి తన బాధను వెళ్లబోసుకున్నాడు. యుపి పోలీసులకు తన ట్వీట్‌లో తనభార్య లిటిల్ ఏంజెల్‌కు జన్మనిచ్చిందని, ఆమెకు నొప్పులతోపాటు ఇపుడు విపరీతంగా దోమలు కుడుతున్నాయంటూ ట్వీట్‌చేసాడు. కొంతమేర తనకు మార్టీన్ కాయిల్ సాయంచేయాలని కోరుతూ ట్వీట్‌చేసాడు. రాజ్‌మొహల్లా ప్రాంతానికి చెందిన అసద్ యుపి పోలీసులు స్పందించిన తీరుకు కృతజ్ఞతలు తెలిపాడు. ట్వీట్‌చూసిన పోలీసులు ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు ఆతనికి వెంటనే మస్కిటో కాయిల్‌ను అందచేసారు. తాను ట్వీట్‌చేసిన పది15 నిమిషాలకే యుపి పోలీసులు స్పందించి తన ఆసుపత్రికి వచ్చిమరీ కాయిల్ అందించారని, యుపి పోలీసులు, సంభాల్‌పోలీసులు, 112పోలీసుల సాయాన్ని మరిచిపోలేనంటూ అసద్‌ఖాన్‌మరో ట్వీట్‌చేసాడు.



# 'ఏదైనా జరగొచ్చు' ఐసిసిని హెచ్చరించిన రష్యా



**క్యీవ్, మార్చి 22:** రష్యా భద్రతా మండలి డిప్యూటీ చైర్మన్ డిమిత్రి మెద్వెదేవ్ అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు (ఐసిసి)కి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఐసిపి ఇటీవల రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌పై అరెస్ట్ వారెంట్ జారీచేసిన నేపథ్యంలో తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. పుతిన్ విధేయుడైన మెద్వెదేవ్ టెలిగ్రామ్‌లో పెద్ద మనుషులు, ప్రతి ఒక్కరూ దేవునికి, క్షిపణి దాడులకు జవాబుదారీగా ఉంటారు. ఉత్తర సముద్రంలో రష్యన్ యుద్ధనౌక నుంచి రాబోయే హైపర్‌సోనిక్ ఒనిక్‌లు హేగ్‌లోని అంతర్జాతీయ క్రిమినల్ కోర్టుపై క్షిపణి పడవచ్చు. ఐసిసి న్యాయమూర్తులు ఆకాశం వైపు ఓ కన్నేసి ఉంచాలని వార్నింగ్ ఇచ్చారు. ఐసిఐసిఐ కోర్టును దయనీయమైన అంతర్జాతీయ సంస్థ అని పేర్కొన్నాడు. గత యేడాది ఫిబ్రవరిలో యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి పిల్లలను చట్టవిరుద్ధంగా బహిష్కరించడం, ఉక్రెయిన్ భూభాగం నుంచి రష్యన్ ఫెడరేషన్‌కు ప్రజలను చట్టవిరుద్ధంగా బదలీ చేయడం వంటి అనుమానాలపై పుతిన్‌ను అరెస్టు చేయాలని ఐసిసి పిలుపునిచ్చింది. గత యేడాది కాలంగా ఉక్రెయిన్ మీద రష్యా యుద్ధం ప్రకటించిన విషయం విదితమే. అయితే యుద్ధం ముసుగులో పలు నేరాలు జరుగుతున్నాయని వాటికి పుతిన్ కారణమని ఐసిసి ఆరోపించింది. అయితే ఉక్రెయిన్‌లో ఎటువంటి దుశ్చర్యలకు పాల్పడలేదని రష్యా ఐసిసి ఆరోపణలను ఖండించింది. ఇదిలా ఉండగా, ఈ అరెస్టు వారెంట్‌పై రష్యా ప్రభుత్వం ఐసిసి అధికార పరిధిని అంగీకరించేది లేదని స్పష్టం చేసింది. మరోవైపు పుతిన్‌పై అరెస్టు వారెంట్ జారీచేయడంపై అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ సమర్థించారు.




# తాజ్ చూపించి తల్లి కోరిక తీర్చిన తనయుడు!

**న్యూఢిల్లీ, మార్చి 22:** ప్రపంచానికి ప్రేమకుల చిహ్నమే కావచ్చు. గుజరాత్ రాష్ట్రంలోని కచ్ జిల్లా ముంద్రా ప్రాంతవాసి మహ్మద్ ఇబ్రహీంకు మాత్రం అమ్మ జ్ఞాపకాల గుర్తుగా మిగిలిపోతుంది. 32 ఏళ్లుగా మంచానికే పరిమితమైన రజియా 85 తాజ్‌మహల్‌ను చూడాలన్న తన చిరకాల వాంఛను కుమారుడి ముందు వెలిబుచ్చింది. నడవలేని స్థితిలో ఉన్న ఆమెను ఇబ్రహీం దంపతులు ఆగ్రాకు తీసుకువచ్చారు. ఇందుకోసం దాదాపు 1,200 కిలోమీటర్లు రోజంతా ప్రయాణం చేశారు. తల్లిని స్ట్రెచర్‌పైనే తిప్పుతూ తాజ్‌మహల్ మొత్తం చూపించారు. నిస్తేజంగా పడున్న రజియా ఆ పాలరాతి నిర్మాణాన్ని చూసి ఓ చిరునవ్వు నవ్వారు. తన తల్లి కోరిక తీర్చినందుకు చాలా సంతోషంగా ఉందని ఇబ్రహీం తెలిపారు. ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారడంతో ఇబ్రహీం దంపతులు మంచి పని చేశారని పలువురి నుంచి ప్రశంసలు అందుతున్నాయి.

# బాణాసంచా ఫ్యాక్టరీలో పేలుడు 8మంది మృతి, 15 మందికి తీవ్రగాయాలు

**కాంచీపురం, మార్చి 22:** తమిళనాడులోని కాంచీపురం జిల్లాలో ఘోరప్రమాదం చోటుచేసుకుంది. బాణాసంచా తయారీ యూనిట్‌లోపేలుడు జరిగింది. ఈ ప్రమాదంలో ఎనిమిది మంది కార్మికులు దుర్మరణం పాలయ్యారు. మరో 15 మంది గాయపడ్డారు. వీరిలో పలువురిపరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. పేలుడు ధాటికి సమీపంలో ఉన్న నాలుగు పూరిళ్లు ధ్వంసం అయ్యాయి. పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ప్రమాదం జరిగిన సమయంలో ఫ్యాక్టరీలో 35 మంది కార్మికులు ఉన్నట్లు తెలుస్తోంది. ప్రమాద సమాచారం అందగానే పోలీసులు, ఫైర్‌సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకున్నారు. ఫైరింజన్లతో మంటలను ఆర్పేందుకు యత్నిస్తున్నారు. పేలుడు ధాటికి భవనం కుప్పకూలింది. శిథిలాల్లో చిక్కుకున్నవారిని రక్షించేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయని తమిళనాడు ఫైర్ సర్వీసెస్ డిజిపి అభాష్‌కుమార్ తెలిపారు. కాంచీపురంనుంచి సుమారు పది కిలోమీటర్ల దూరంలో వజ్రోట్టంవద్ద ఉంది. యూనిట్‌కు సరైన లైసెన్సులు కూడా ఉన్నాయని అధికారులు చెపుతున్నారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

# పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐ రెండో ర్యాంకు స్థాయి అధికారి హతం!



**ఇస్లామాబాద్, మార్చి 22:** పాకిస్థాన్‌కు చెందిన నిఘా సంస్థ ఐఎస్ఐలో రెండో అత్యున్నత అధికారిని ఉగ్రవాదులు కాల్చి చంపారు. ఐఎస్ఐలో బ్రిగేడియర్ హోదాలో పనిచేస్తున్న ముస్తఫా కమాల్ బార్కీ ఉగ్రవాదులతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతి చెందినట్లు ఇంటర్ సర్వీస్ పబ్లిక్ రిలేషన్స్ పేర్కొంది. ఈ ఎన్‌కౌంటర్ దక్షిణ వజీరిస్థాన్‌లోని అంగూర్ అడ్డలో చోటు చేసుకొన్నట్లు తెలిపింది. ఈ ఎన్‌కౌంటర్‌ను ముస్తఫా లీడ్ చేస్తుండగా తూటాలు తగిలినట్లు వెల్లడించింది. ఈ ఎన్‌కౌంటర్‌లో మరో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. ముస్తఫా కౌంటర్ ఇంటెలిజెన్స్ వింగ్‌కు నాయకత్వం వహిస్తున్నట్లు పాక్ పేర్కొంది. ముస్తఫా క్షేత్రస్థాయిలో పనిచేసే అధికారి కాదు. ఆయన ప్రయాణానికి సంబంధించిన కచ్చితమైన ఇంటెలిజెన్స్ సమాచారం ఉగ్రవాదులకు లీకైంది. దీంతో వారు ఆయన్ను చుట్టుముట్టడంతో ఎన్‌కౌంటర్ మొదలైంది. తెహ్రీక్ ఇ తాలిబన్లపై పాకిస్థాన్ చేస్తున్న పోరాటంలో ఇదో పెద్ద ఎదురుదెబ్బ. ముస్తఫా మృతికి పాక్ విదేశీ వ్యవహారాల మంత్రి బిలావల్ భుట్టో జర్దారీ సంతాపం తెలిపారు. ఉగ్రవాదులు భారీ మూల్యం చెల్లిస్తారన్నారు. మరోవైపు పాక్ ప్రతిపక్ష నేత ఇమ్రాన్‌ఖాన్ కూడా ఈ ఘటనపై విచారం వ్యక్తం చేశారు. పాకిస్థాన్‌లో పోలీసులు, రక్షణ దళాలను లక్ష్యంగా చేసుకొని ఉగ్రదాడులు గణనీయంగా పెరిగిపోయాయి. ఇటీవల పెషావర్‌లోని మసీద్‌లో జరిగిన బాంబు పేలుడులో దాదాపు 100 మంది పోలీసులు మృతి చెందారు.

# ఆధార్‌తో ఓటర్ ఐడీ లింక్ గడువు పెంపు

**న్యూఢిల్లీ, మార్చి 22:** దేశంలో ఎన్నికల అక్రమాల నియంత్రణకు గుర్తింపు కార్డుగా ఉన్న ఆధార్ కార్డు ఐడీని ఓటర్ కార్డుతో అనుసంధానం చేసేందుకు కేంద్రం విధించిన గడువు ఈ నెలాఖరుతో పూర్తవుతోంది. దీంతో బుధవారం మరోసారి ఈ గడువును పెంచుతూ కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా ఆధార్-ఓటర్ ఐడీ అనుసంధానంలో ఎదురవుతున్న ఇబ్బందుల్ని దృష్టిలో ఉంచుకుని కేంద్రం గడువు పెంపు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఆఆర్ కార్డుతో లింక్ చేసేందుకు విధించిన గడువు ఈ నెలాఖరుతో పూర్తికానున్న నేపథ్యంలో కేంద్ర న్యాయశాఖ తాజాగా మరో యేడాది పాటు ఈ గడువు పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు నోటిఫికేషన్ కూడా విడుదల చేసింది. దీని ప్రకారం ఈ గడువు 2023 ఏప్రిల్ 1 నుంచి వచ్చే యేడాది మార్చి 31 వరకూ పెంచింది. దీంతో మరో యేడాది పాటు ఆధార్‌ఇఓటరు కార్డు లింక్ చేసుకునేందుకు జనానికి అవకాశం దొరికింది. దేశవ్యాప్తంగా ఆధార్ కార్డుల ఐడీతో ఓటరు కార్డు ఐడీతో అనుసంధానించేందుకు వీలుగా కేంద్రం జనం నుంచి వివరాలు సేకరిస్తోంది.

# ప్రపంచదేశాల్లో పెరుగుతున్న వైరస్ భయాందోళనలు

## 68.27 కోట్లకుపెరిగిన కరోనాకేసులు 68.21 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, మార్చి 22:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు మళ్లీ ఉధృతం అవుతున్నాయి. భారత్‌లోనే కాకుండా ఇతర దేశాల్లోకూడా కొత్తకేసులు పెరుగుతుండటంతో ఉపవేరియంట్లప్రభావంగానే వైద్యరంగ నిపుణులు భావిస్తున్నారు. బుధవారం నాటికి ప్రపంచదేశాల్లో మొత్తం 68.27 కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.21 లక్షలమందిచనిపోయారు. మరో 40,108 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.57 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.02 కోట్లమంది వరకూ ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.73 కోట్లమందికికరోనాసోకి వారిలో 20.26 లక్షలమందిచనిపోయారు. మరో 6472 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.30 కోట్లవరకూ ఉంటే మరో 23.59 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటం చేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం కరోనా 12.54కోట్లకుపైగా నమోదుకాగా 16.18 లక్షల మరణాలు సంభవించాయి. మరో 7330 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.08 కోట్లకుపైగా నమోదుకాగా 29.15 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.50 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.39 లక్షలమంది చనిపోయారు. మరో 15,525 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.96 కోట్లమందికిపైగా నమోదుకాగా మరో 1.38 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణఅమెరికా దేశాల్లో మొత్తం 6.82 కోట్లమందికి కరోనాసోకి వారిలో 13.52 లక్షలమంది చనిపోయారు. మరో 10,178 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.63 కోట్లకుపైగా నమోదుకాగా మరో 5,20,149 మంది పరిస్థితి ఇప్పటికీ ఆందోళనకరాంగానే మారుతోంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2,58,633 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,68,758మంది ఆందోళనకరపరిస్థితుల్లో ఉన్నారు. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.39 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 26,500 మందిచనిపోయారు. రికవరీలు 1.38 కోట్లవరకూ ఉంటే 1,26,720 మందిపరిస్థితి విషమంగా ఉంది.



బుధవారం భారత్‌జోడో ఆలిండియా క్రికెట్ టోర్నీని ప్రారంభిస్తున్న టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, చిత్రంలో మాజీ ఎంపి విహెచ్ తదితరులు

# రాహుల్‌గాంధీ భారత్‌జోడో యాత్ర చరిత్రలో నిలిచిపోతుంది

## టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, మార్చి 22 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ నిర్వహించిన భారత్‌జోడోయాత్ర చరిత్ర సృష్టించిందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, లోకసభ సభ్యుడు ఎ.రేవంత్‌రెడ్డి అన్నారు. భారత్ జోడో ఆల్ ఇండియా అండర్-19 ట్వెంటి-ట్వెంటి క్రికెట్ టోర్నీ బుధవారం అంబర్‌పేట వాటర్‌వర్క్స్ గ్రౌండ్‌లో లాంచనంగా ప్రారంభించారు. రాహుల్ గాంధీ భారత్‌జోడో,నఫరత్‌తోడో అనే నినాదం ప్రజల్లో సుస్థిర స్థానం సంపాదించారన్నారు. రాహుల్‌గాంధీ చూపిన స్ఫూర్తితో మాజీ ఎంపి వి.హన్మంతరావు భారత్ జోడో టోర్నమెంట్‌ను నిర్వహించడం అభినందనీయమన్నారు. వి.హన్మంతరావు మాట్లాడుతూ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు భారత్ జోడో యాత్రను రాహుల్‌గాంధీ పాదయాత్ర చేసి ప్రతి ఒక్కరిని కలవడం, వారి కష్టసుఖాలను తెలుసుకున్నారని అన్నారు. ఈ క్రికెట్ టోర్నమెంట్‌లో దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి 8జట్లు పాల్గొంటున్నాయి. ఈ కార్యక్రమంలో జెఎం హసన్, ఆర్.లక్ష్మణ్‌యాదవ్, జ్ఞానేశ్వర్‌గౌడ్, కార్యనిర్వాహక కార్యదర్శి శంభుల శ్రీకాంత్‌గౌడ్, సయ్యద్ సాధిక్ పాషా, అమర్‌జిత్‌కుమార్, ఆది అవినాష్, రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్నకు 14రోజుల రిమాండ్

## చర్లపల్లి జైలుకు తరలింపు

**హైదరాబాద్, మార్చి 22,ప్రభాతవార్త:** పోలీసులు అదుపులో ఉన్న తీన్మార్ మల్లన్న ఆయన తోపాటు మరోనలుగురిని బుధవారం మేడిపల్లి పోలీసులు హయత్‌నగర్ కోర్టులో హాజరుపర్చారు. ఈసందర్భంగా న్యాయమూర్తి వారికి 14రోజుల రిమాండ్ విధిస్తూ ఆదేశాలు జారీ చేశారు. దీంతో మల్లన్నతోపాటు మరోనలుగురిని చర్లపల్లికి జైలుకు తరలించారు. అంతకుముందు కుటుంబసభ్యుల డిమాండ్ మేరకు ఆయనపై నమోదైన ఎఫ్ఐఆర్ కాపీని పోలీసులు విడుదల చేశారు. సాయికిరణ్‌గౌడ్ అనే వ్యక్తి ఫిర్యాదు చేసినట్లుగా ఉన్న కంప్లైట్ లెటర్‌ను సైతం జతచేశారు. ఈ సందర్భంగా క్యూన్యూస్ సిబ్బంది నిర్భదించి దాడి చేశారని సాయికిరణ్ ఫిర్యాదులో పేర్కొన్నారు.

# బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఉగాది పంచాంగ వేడుకలు

## హాజరైన బండి సంజయ్, కిషన్‌రెడ్డి



**హైదరాబాద్, మార్చి 22 ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, సంస్థాగత జాతీయ సహ ప్రధాన కార్యదర్శి శివప్రకాష్, జాతీయ కార్యదర్శి అరవింద్‌మీనన్, తమిళనాడు సహ ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్‌రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యులు వివేక్ వెంకటస్వామి, ఎమ్మెల్సీ ఏవిఎన్ రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు గీతామూర్తి, సీనియర్ నేతలు కృష్ణప్రసాద్, బండారి శాంతికుమారిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంగళంపల్లి శ్రీనివాసశర్మ పంచాంగ శ్రవణంచేశారు. శ్రీ శోభకృత్ నామ సంవత్సరంలో ధరలు హెచ్చుతగ్గులు మినహా మిగిలినవన్ని శుభఫలితాలను ఇస్తుందన్నారు. మాగాణి మెట్ట పంటలు బాగా పండుతాయన్నారు. గాలి, దుమారం వంటి ప్రమాదం ఉందని, వెండి, బంగారం ధరలు పెరిగే అవకాశం ఉందన్నారు. లోక కళ్యాణార్థం యజ్ఞ, యాగాదులు విరివిగా నిర్వహిస్తారు. అయోధ్యలో సుందరమైన శ్రీరాముడి ఆలయాన్ని ప్రతిష్టిస్తారన్నారు. నిత్యావసర వస్తువులు, నూనె వస్తువుల ధరలు భాగా పెరిగే అవకాశం ఉందని, గోవులు సంరక్షించబడతాయన్నారు. శ్రీరామనవమి తరువాత నుంచి మూడ దినాలు ప్రారంభం అవుతాయని, ఏప్రిల్ 29 వరకు వివాహాలు ఉండవని, మే 1 నుంచి జూన్ 14వ తేది శుభకార్యాలయాలకు అనువైన రోజులు అన్నారు. వైశాఖ శుద్ధ విదియ నుంచి ఏప్రిల్ 22 నుంచి మే 2వ తేది వరకు గంగా పుష్కరాలు ప్రారంభం అవుతాయన్నారు. మంగళంపల్లి శ్రీనివాస శర్మ పంచాంగ శ్రవణం అనంతరం ఆయన చేతుల మీదుగా ఉగాది పచ్చడిని నేతలు స్వీకరించారు.



# గాంధీభవన్‌లో ఉగాది వేడుకలు

## పాల్గొన్న రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, మార్చి 22 ప్రభాతవార్త:** గాంధీభవన్‌లో శ్రీశోభకృత్ నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డితో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పండితులు చిలకూరి శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ నాలుగుకోట్ల తెలంగాణ ప్రజలకు శోభకృత్ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు అండగా ఉండడమే కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతమని అన్నారు. రాష్ట్రంలో బలహీన వర్గాల పక్షాన కాంగ్రెస్ పార్టీ నిలబడుతుందన్నారు. రాహుల్‌గాంధీ పాదయాత్ర సందేశాన్ని జనంలోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ప్రజలకు నచ్చేలా పనిచేస్తే తప్పకుండా ప్రజలు కాంగ్రెస్‌కు అధికారం ఇస్తారన్నారు.

# 'శోభకృత్'లో అందరి జీవితాలు శోభాయమానం కావాలి

## ఏరువాక కార్యక్రమంలో పాల్గొన్న భట్టి, గిరిజనులతోపాటు నాగలి పట్టి దుక్కి దున్నిన సీఎల్పీ నేత

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:** భట్టి విక్రమార్క హాథ్ సే హాథ్ జోడో యాత్ర ఆరు జోరుల పాటు వాడి వేడిగా గిరిజన ప్రజల సమస్యలపై స్పందిస్తూ, అధికార పార్టీ బిఆర్ఎస్ వైఫల్యాలను ఎండ గడుతూ నేనున్నాంటూ వారికి అభయహస్తం అందిస్తూ, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది. మీ సమస్యలను పరిష్కరిస్తామని, వారిలో మనం ధైర్యాన్ని నింపారు. బుధవారం రోజున హిందువుల తొలి పండుగ శోభకృత్ నామ సంవత్సర ఉగాది ఉన్నందున, పాదయాత్రలో భాగంగానే ఆసిఫాబాద్ జిల్లా కెరిమెరి మండలం బారే మూడి, ఝూరి గ్రామాల్లోని గిరిజన రైతులతో కలిసి, తాను రైతుగా మారి ఉగాది పండుగను ఎంతో ఉత్సాహంగా, సంప్రదాయబద్ధంగా జరిగే ఏరువాక కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ రోజున పశువులకు (కాడెద్దులకు) చేసే పూజలో పాల్గొని, వాటికి గట్కా బూరెలు వంటి ఆహారాన్ని అందించారు. కర్షకులు ఈ పండుగ రోజు వారికి సంవత్సరాంతం సహకరించే కాడెద్దులను అలంకరించి వాటిని ఆరాధిస్తారు. తొలి పూజ చేసి, జీవనాధారమైన, వృత్తిపరమైన, కట్టెలు కొట్టడం, భూమిని దున్నే ఈ ఆరుకోవడం కార్యక్రమంలో గిరిజనులతో పాటు ఆరుకొని(ఏరువాక) భూమిని దున్నడం, వారితో కలిసి సాంప్రదాయ వంటలను సహపంక్తి భోజనం చేసి వారిచ్చిన ఆతిథ్యాన్ని స్వీకరించి పిండి వంటలను ఆస్వాదించడం, వారి సంస్కృతి సాంప్రదాయాలను చూసి మెచ్చుకోవడం జరిగింది. భట్టితో పాటు జిల్లా, మండలంలోని ముఖ్యమైన కాంగ్రెస్ నాయకులు పాలుపంచుకోవడం జరిగింది. ఆ తర్వాత గ్రామ ప్రజలకు రాష్ట్ర ప్రజలకు ప్రపంచంలో నలుమూలల్లో ఉన్నటువంటి భారతీయులకు తొలి పండుగ ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పండుగ అందరి జీవితాల్లో సుఖసంతోషాలను, ఆయురారోగ్యాలను, మంచి భవిష్యత్తును ప్రసాదించాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నాని, దేవుడు తప్పకుండా కరుణిస్తాడని ఆయన పేర్కొన్నారు.



ఉగాది పర్వదినాన ఏరువాక కార్యక్రమంలో పాల్గొన్న భట్టి విక్రమార్క

# ఆర్టీసీ కార్గోలో జామకాయలు మాయం

**51 కేజీలకు 27 కేజీలే అందించిన సిబ్బంది**
**న్యాయం చేస్తామన్న బిజినెస్ హెడ్ సంతోష్**

**హైదరాబాద్, మార్చి 22, ప్రభాతవార్త :** టిఎస్ ఆర్టీసీ కార్గోలో జామకాయలు మాయమయ్యాయి. ఒక వినియోగదారుడు 51 కిలోల జామ కాయల బుట్టను ఆర్టీసీ కార్గో సర్వీసులో హైదరాబాద్ పంపిస్తే అక్కడకు చేరేసరికి అది కాస్తా 27 కేజీలకు తగ్గిపోవడం చర్చనీయాంశమైంది. రాష్ట్రంలోని తెలంగాణలోని కొత్తగూడెం జిల్లా ఇల్లెందు బస్టాండ్‌లో మురళి అనే ఆయన ఈ నెల 18వ తేదీన 51 కిలోల జామ కాయల బుట్టను హైదరాబాద్ పంపించేందుకు ఆర్టీసీ కార్గోలో బుక్ చేశారు. తూకం వేసి దాని ప్రకారం సొమ్మును కూడా చెల్లించారు. మరోసటి రోజు హైదరాబాద్ చేరాల్సిన ఈ పార్సిల్ ఓ రోజు ఆలస్యంగా అంటే ఈ నెల 20వ తేదీన చేరుకుంది. హైదరాబాద్‌లోని ఉప్పల్‌లో ఈ పార్సిల్ తీసుకునేందుకు అనిల్ అనే వ్యక్తి వచ్చారు. అయితే జామ కాయల బుట్ట బరువు తక్కువగా ఉన్నట్లు అనుమానించిన ఆయన అక్కడే దాన్ని తూకం వేయించారు. ఆ సమయంలో జామ కాయల బుట్ట 27 కిలోలు మాత్రమే తూకం చూపించింది. దీంతో 51 కిలోల బుట్ట పంపితే 27 కిలోలు మాత్రమే ఉండటం ఏమిటని ఆయన ఆర్టీసీకార్గో సిబ్బందిని నిలదీశారు. అయితే అవేమీ తమకు తెలి యవని, అక్కడ దీన్నే ఇస్తే తీసుకొచ్చామని, దాన్నే తీసుకెళ్లాలని సిబ్బంది స్పష్టం చేశారు. దీనిపై మురళి ఆర్టీసీ కాల్ సెంటర్‌కు ఫిర్యాదు చేయగా విచారిస్తామని సమాధానం వచ్చింది. ఈ సంఘటనపై ఆర్టీసీ కార్గో బిజినెస్ హెడ్ సంతోష్ స్పందిస్తూ జామ కాయల తూకం తక్కువ వచ్చినట్లు తమకు ఫిర్యాదు అందిందని, దీనిపై విచారించి పొరపాటు ఎక్కడ జరి గిందనేది కనుక్కుంటామని తెలిపారు. తదుపరి పార్శిల్ బుక్ చేసిన మురళికి న్యాయం చేస్తామని వెల్లడించారు.

# పంటల క్రెడిట్ లిమిట్ ఖరారు

**హైదరాబాద్, మార్చి 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పండించే పంటలకు బ్యాంకులు ఏ మేరకు రుణాలు ఇవ్వాలనే దానిపై తెలంగాణ రాష్ట్ర కోపరేటివ్ అపెక్స్ బ్యాంక్ (టిఎస్‌సిఎబి) స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ఖరారు చేసింది. ప్రధానంగా పత్తి, వరి, మొక్కజొన్న, మిర్చి, సోయాబీన్ పంటలకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్‌ను పెంచింది. వరి పంటకు ఇప్పటి వరకూ ఎకరానికి 40 వేల రూపాయలు ఇస్తుండగా, దీన్ని 45 వేల రూపాయలకు పెంచింది. శ్రీ పద్దతిలో సాగయ్యే వరికి ఎకరానికి 36 వేల రూపాయల నుండి 38 వేల రూపాయలకు, వరి సీడ్ సాగు నిమిత్తం ఇంత వరకూ ఇస్తున్న 45 వేల రూపాయలను తాజాగా 50 వేల రూపాయలు చేసింది. నీటి వసతి ఉన్న ప్రాంతాల్లో టమాటా సాగుకు ఎకరానికి 50 వేల రూపాయలు ఇస్తుండగా, దాన్ని 55 వేల రూపాయలకు, సాగు నీటి సౌకర్యం లేని భూముల్లో టమాటా సాగుకు 37 వేల రూపాయల నుండి 40 వేల రూపాయలు, మల్చింగ్ పద్దతిలో సాగుచేసే టమాటా పంటకు ఎకరానికి 65 వేల రూపాయల నుండి 70 వేల రూపాయలు, పత్తి సాగుకు 40 వేల రూపాయల నుండి 45 వేల రూపాయలకు, పత్తి విత్తనం సాగుకు ఎకరానికి 1.40 లక్షల రూపాయలనుండి 1.50 లక్షల రూపాయలకు, ఆయిల్ పామ్‌కు ఎకరానికి 40వేల రూపాయల నుండి 42 వేల రూపాయలకు, మిర్చి సాగుకు 75 వేల రూపాయల నుండి 80 వేల రూపాయలకు, మొక్కజొన్న సాగుకు ఎకరానికి 30 వేల రూగపయల నుండి 34 వేల రూపాయలకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్‌ను పెంచుతూ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్ నిర్ణయం తీసుకుంది.

# 2 మంగళవారాల్లో 11,121 మందికి స్క్రీనింగ్

## ఆరోగ్య మహిళకు విశేష స్పందన: హరీశ్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చి22:** ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకువచ్చిన 'ఆరోగ్య మహిళ' కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. గత రెండు మంగళవారాల్లో 11,121 మందికి స్క్రీనింగ్ నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈనెల 14న, 4,793 మంది మహిళలకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. 975 మందికి అవసరమైన మందులు అందజేశారు. ఉన్నత స్థాయి వైద్య అవసరం ఉన్నవారిని, సమీపంలోని రిఫెరల్ సెంటర్ అయిన పెద్దాసుపత్రికి తరలించి వైద్యం సేవలు అందేలా చూస్తున్నారు. ఈనెల 21న 6328 మంది మహిళలు ఆరోగ్య మహిళ క్లీనిక్స్‌ను సందర్శించారు. అందులో 3,753 మందికి రొమ్ము క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు,884 మందికి గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు, 3783 మందికి నోటీ క్యాన్సర్,718 మందికి మూత్రకోశ ఇన్ఫెక్షన్స్, 1029 మందికి సూక్ష్మ పోషక లోప నిర్ధారణ పరీక్షలు,777 మందికి థైరాయిడ్,477 మందికి విటమిన్-డీ లోపం, 1294 మందికి సీబీపీ పరీక్షలు నిర్వహించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున మంత్రి హరీశ్‌రావు కరీంనగర్‌లో కార్యక్రమాన్ని ప్రారంభించిన



విషయం విధితమే. తొలి దశలో రాష్ట్ర వ్యాప్తంగా 24 జిల్లాల్లో 100 కేంద్రాల్లో వైద్య సేవలు మొదలయ్యాయి. దశలవారీగా 1200 కేంద్రాలకు విస్తరించనున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యమన్నారు. సిఎం కెసిఆర్ ఆలోచనతో ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం 'ఆరోగ్య మహిళ' పేరుతో అద్భుతమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టి, విజయవంతంగా అమలు చేస్తుందన్నారు. అందులో భాగంగా ప్రతి మంగళవారం ప్రత్యేకంగా మహిళల కోసం 100 ఆరోగ్య కేంద్రాల ద్వారా వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. మహిళల సమగ్ర ఆరోగ్య పరిరక్షణ కోసం, మహిళలు ప్రధానంగా ఎదుర్కొనే ఎనిమిది రకాల ఆరోగ్య సమస్యలను గుర్తించి వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ప్రతి మహిళా సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఎబివిపి విద్యార్థులను తరలిస్తున్న వాహనాన్ని ప్రమాదం నుంచి కాపాడిన ఎస్ఐని అభినందించిన కొత్వాల్



ఎబివిపి విద్యార్థులను తరలిస్తున్న వాహనం ప్రమాదానికి లోనైన సమయంలో ధైర్యంగా వాహనాన్ని ఆపిన పంజాగుట్ట ఎస్ఐ కరుణాకర్ రెడ్డితో పాటు పంజాగుట్ట ఇన్‌స్పెక్టర్ హరిశ్చంద్రా రెడ్డిలను సత్కరిస్తున్న కొత్వాల్ ఆనంద్.

**హైదరాబాద్, మార్చి 22, ప్రభాతవార్త:** ప్రగతి భవన్ ముట్టడించేందుకు వచ్చిన ఎబివిపి కార్యకర్తలను అరెస్టు చేసి వారిని ఓ వాహనంలో తరలిస్తుండగా, ఆ వాహ నాన్ని నడుపుతున్న హోంగార్డు మూర్చ వ్యాధితో పడిపోవడంతో వాహనం అదుపుతప్పడం తెలిసిందే. ఈ సందర్భంగా ఆవానంలో వున్న పంజాగుట్ట ఎస్ఐ కరుణాకర్ రెడ్డి ఒక్క ఉదుటున వాహనాన్ని తన నియంత్రణలోకి తెచ్చుకుని రెప్పపాటులో దానిని అదుపులోకి తెచ్చి అందులో వున్న విద్యార్థులకు ఎలాంటి ప్రమాదం రాకుండా చూడడం విదితమే. మంగళవారం ఉదయం జరిగిన ఈ ఘటన ఎస్ఐ కరుణాకర్ రెడ్డి ధైర్య సాహసాలను ఎత్తి చూపింది. ఎస్ఐ కరుణాకర్ రెడ్డి ధైర్య సాహసాలపై బుధవారం మీడియాలో వార్తలు కూడా వచ్చాయి. ఈ ఘటనపై స్పందించిన సిటీ కొత్వాల్ ఆనంద్ బుధవారం రవీంద్ర భారతిలో ఉగాది వేడుకల సందర్భంగా జరిగిన ఓ కార్యక్రమంలో ఎస్ఐ కరుణాకర్ రెడ్డితో పాటు పంజాగుట్ట ఇన్‌స్పెక్టర్ హరిశ్చంద్రా రెడ్డిలను సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ కరుణాకర్ రెడ్డిని కొత్వాల్ ప్రత్యే కంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ మండల అదనపు డిసిపి ఇక్బాల్ సిద్ధిఖీ కూడా పాల్గొన్నారు.

# 'మా నౌకరీలు మాగ్గావాలె' నినాదంతో 25న ఇందిరాపార్కు వద్ద బిజెపి నిరుద్యోగ మహాధర్నా

## మంత్రి కెటిఆర్‌ను బర్తరఫ్ చేయాల్సిందే

### పార్టీ కార్యాలయంలో నేతలతో సమావేశమైన రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్

**హైదరాబాద్, మార్చి 22 ప్రభాతవార్త:** టిఎస్‌పిఎస్ పేపర్ లీకేజీ నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ మరో ఆందోళనకు సిద్దమైంది. మా నౌకరీలు మాగ్గావాలే నినాదంతో ఈనెల 25న ఇందిరపార్కు వద్ద నిరుద్యోగ మహాధర్న చేపట్టాలని నిర్ణయించారు. ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు జరిగే నిరుద్యోగ యువతతో కలిసి ఈ నిరుద్యోగ మహాధర్నాను నిర్వహించనున్నట్లు ప్రకటించింది. బుధవారం మధ్యాహ్నం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో పార్టీ అధ్యక్షులు ఎంపి బండి సంజయ్ నేతలతో ప్రత్యేకంగా సమావేశమై టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజీ, మీడియా సంస్థలతో దాడులు, జర్నలిస్టులు అరెస్టు వంటి అంశాలపై చర్చించారు. పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు వివేక్ వెంకటస్వామి, విజయశాంతి, మాజీ ఎంపిలు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, రవీంద్ర నాయక్, మాజీ ఎమ్మెల్సీ రాంచదర్‌రావు, పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్‌రెడ్డి, లీగల్ సెల్ రాష్ట్ర నాయకులు ఆంటోనీరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి జయశ్రీ, అధికార ప్రతినిధి సంగప్పలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిఎస్‌పిఎస్‌పి పేపర్ లీకేజీ నేపథ్యంలో 30 లక్షల మంది నిరుద్యోగులు తీవ్ర ఆందోళనలో ఉన్నందున, వారికి మద్దతుగా వివిధ రూపాలలో పోరాట కార్యక్రమాలను రూపొందించేందుకు సిద్దమయ్యారు. తొలుత ఈనెల 25ఇందిరాపార్కు వద్ద నిరుద్యోగ మహాధర్నా నిర్వహించాలని నిర్ణయించారు. టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజీలో సిఎం కొడుకు, మంత్రి కెటిఆర్ పాత్ర ఉన్నందున వెంటనే ఆయనను బర్తరఫ్ చేయాలని, సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని,పరీక్షలు రద్దుతో నష్టపోయిన నిరుద్యోగులను రూ.లక్ష చొప్పున పరిహారం అందించాలని, ఖాళీ ఉద్యోగలన్నీ భర్తీచేయాలనే ప్రధాన డిమాండ్‌లతో నిరుద్యోగ మహాధర్నా చేయాలని నిర్ణయించారు. అందుకు సంబందించి ఏర్పాట్లు చేయాలని బండి సంజయ్ పార్టీ నేతలను కోరారు. రాష్ట్రంలో ప్రభుత్వ తప్పిదాలను ప్రశ్ని స్తున్న మీడియా, సోషల్ మీడియా సంస్థలను, యూ ట్యూబ్ ఛానళ్ల బెదిం చడం,జర్నలిస్టులను అరెస్టుచేయడం వంటి పరిణామాలు జరుగుతున్న నేప థ్యంలో ఆయా సంస్థలు, జర్నలిస్టులను అండగా నిలవడంతో పాటు వారి పక్షాల పోరాటం చేయాలని ఈ సందర్భంగా పార్టీ నిర్ణయించింది. అందులో భాగంగానే ఆయా సంస్థల కార్యాలయాలను వెళ్లి జర్నలిస్టులకు సంఘీ భావడం తెలపాలన్నారు. అందులో భాగంగా వివేక్, విజయశాంతి, కొండా విశ్వేశ్వర్‌రెడ్డితో తదితరులతో బండి సంజయ్ బృందాన్ని ఏర్పాటు చేశారు.

# ప్రజలను, నిరుద్యోగులను నిండా ముంచిన ప్రభుత్వం

## కొనసాగుతున్న రెండవ విడత బహుజన రాజ్యాధికార యాత్ర

### బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 22 ప్రభాతవార్త:** తెలంగాణ అమరవీరుల త్యాగాల పునాదులపై ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో దొరల పాలన కొనసాగుతుందని, ప్రజలు, నిరుద్యోగులు నమ్మి 2014,2018లో అధికారమిస్తే అధికార దురంహకారానికి పాల్పడి ప్రజలను, నిరుద్యోగులను నిలువు దోపిడి చేస్తున్నారని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ అన్నారు. రెండవ విడత బహుజన రాజ్యాధికార యాత్ర 203వ రోజులో భాగంగా బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట మండలంలో ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో యాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజన రాజ్యాధికార యాత్రలో భాగంగా 1400 గ్రామాలు తిరిగిన ఎక్కడికి వెళ్లిన తల్లిదండ్రులు తమ పిల్లలకు ఉద్యోగాలు అడుగుతున్నారని, సీఎం కేసీఆర్ నోటిఫికేషన్లు వేసి ఉద్యోగాలు ఇస్తారని కుటుంబాలను వదిలి పట్టణాల్లో ఉండి ప్రిపేరేషన్లలో ఉంటే పేపర్ లీకేజీలు చేసి మా పిల్లల జీవితాలను గుగ్గిపాలు చేశారని ఆవేదన చెందుతున్నారని ఆయన పేర్కొన్నారు. గ్రూప్ 1 వెయ్యి హత్యల కంటే తీవ్రమైనదని, గ్రూప్ 1 ద్వారా ఉద్యోగం పొందిన వారు రేప సెక్రటరిలు, పెద్ద అధికారులు అవుతారు కానీ ఇలాంటి అధికారులు రాష్ట్ర ప్రభుత్వంలో ఉంటే రక్షణను ప్రమాదంలే పడేస్తుందన్నారు. ఓ దిన పత్రికలో యదావిధిగా గ్రూప్-1 అని ప్రకటించినప్పుడే ఏదో ఉందని అర్థమై మార్చి 15న అమరణ నిరాహార దీక్ష చేస్తుంటే అక్రమంగా అరెస్ట్ చేసి కార్యకర్తలపై దాడులకు పాల్పడ్డారని ఆయన పేర్కొన్నారు. నేను అమరణ నిరాహార దీక్ష నిలుపకపోవడంతో ప్రభుత్వం తలొగ్గి గ్రూప్-1 పరీక్షను రద్దు చేసిందన్నారు. పేపర్ లీకేజీలపై సీబీఐచే విచారణ జరుపించాలని డిమాండ్ చేస్తే పట్టించుకోవడం లేదని, సీఎం కేసీఆర్ ఎవరిని కాపాడాలని చూస్తున్నారో అతి త్వరలో తేలుస్తామన్నారు. హనీ ట్రాప్ కేవలం ఒక్క శాతమే, ప్రవీణ్, రాజశేఖర్‌రెడ్డి, రేణుకలు కాకుండా అసలు కథనాయకులు వేరే వారు ఉన్నారని, వారిని బయటకు తీసే వరకు ఉద్యమం కొనసాగుతుందన్నారు. పేపర్ లీకేజీని సీబీఐకి అప్పగించకపోతే పాలకులు, ప్రజలందరు సమ్మెకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు ఉన్నారు.

# ఆశాజనకంగా లేని పప్పుల సాగు

**హైదరాబాద్, మార్చి 22, ప్రభాతవార్త:** ప్రస్తుత యాసంగి సీజనులో పప్పు ధాన్యాల సాగు ఆశాజనకంగా లేదు. గత ఏడాది కంటే ఈసారి వీటి సాగు తగ్గడం విశేషం. ఈ యాసంగిలో రాష్ట్ర వ్యాప్తంగా ఈ సీజనులో 4,33,716 ఎకరాల్లో కంది,మినుము, పెసర తదితర పప్పు ధాన్యాలు సాగయ్యాయి. గత ఏడాది ఇదే సమయానికి 5,32,534 ఎకరాల్లో సాగు కాగా, ఈసారి అంతకన్నా దాదాపు లక్షఎకరాలు తక్కువ. కందిసాగు గతంలో కంటే సగానికి సగం తగ్గింది. గత ఏడాది 5,198 ఎకరాల్లో సాగు కాగా, ఈ సారి 2,583 ఎకరాలకే పరిమితంఅయింది. శెనగలు గత యాసంగి సీజనులో 3,77,051 ఎకరాల్లో సాగవ్వగా,ఈ సారి దాదాపు 10 వేల ఎకరాలు తగ్గి 3,64,095 ఎకరాల్లోసాగయ్యింది పెసలు 13,098ఎకరాలు, మినుములు 45,307 ఎకరాలు,ఉలవలు 1,185 ఎకరాలు, బొబ్బర్లు 7,307ఎకరాల్లో సాగయ్యాయి.

# సాగులో ఆధునిక టెక్నాలజీ: కేంద్రం కీలక నిర్ణయం

**హైదరాబాద్, మార్చి 22, ప్రభాతవార్త:** సాగులో ఆధునిక టెక్నాలజీని అమలు చేయాలని కేంద్ర వ్యవసాయ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఆర్టిఫిషియల్ ఇంటలీజెన్స్ స్థానంలో చాట్‌జీపీటీని రైతుల కోసం వినియోగించాలని భావిస్తోంది. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌తో నడిచే ఈ సాఫ్ట్‌వేర్ రైతుల వాట్సాప్‌కు అనుసంధానం చేసి ఓ చాబోబాట్‌ను సృష్టించేందుకు కేంద్ర వ్యవసాయ శాఖ అధికారులు సన్నాహాలు చేస్తోన్నారు. ఈ నిర్ణయం ద్వారా ప్రభుత్వ పథకాలపై రైతులకు అవగాహన రావడంతో పాటు, వ్యవసాయ తదితర వాటిలో ఎదురయ్యే సమస్యలు వంటి వాటిని పరిష్కరించనుంది. దీనికోసం కేంద్ర ఎలక్ట్రానిక్స్ ఇన్ఫర్మేషన్ మంత్రిత్వ శాఖ చాట్ జీపీటీపై పనిచేస్తోంది. ఏంఈఐటీవైలో భాషిణి అనే టెక్నాలజీ ఎక్స్‌పర్ట్స్ టీంచాట్ జీపీటీ ఆధారిత వాట్సాప్ చాట్‌బాట్‌ను తయారుచేస్తోంది.ఈ చాట్‌బాట్‌ని మొదట 12భాషల్లో అందుబాటులోకి తెచ్చి తర్వాతమరిన్ని భాషలకు విస్తరించనున్నట్లు ఎంఈఐటీవై తెలిపింది.

# మహిళా సాధికారత కోసం అందరూ చేతులు కలుపుదాం

## మహిళా రిజర్వేషన్లపై కవిత ట్వీట్టర్‌లో వీడియో పోస్ట్




**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, మార్చి22:** మహిళా రిజర్వేషన్ బిల్లుకు సంబంధించి కూడా కవిత ఓ వీడియోను తన ట్విట్టర్ ద్వారా పంచుకున్నారు. మహిళల చుట్టూ ఉన్న అడ్డంకులను తరిమి కొట్టేందుకు మహిళ సాధికారతకై అడుగులు వేసేందుకకు అందరూ చేతులు కలుపుదాం అని కవిత ట్వీట్ చేశారు. చట్ట సభల్లో మహిళా బిల్లుపై పోరాడుదాం అని పేర్కొన్నారు. అన్నింటా సగంగా ఉన్న మహిళలు కేవలం 33శాతం రిజర్వే షన్‌ను మాత్రమే అడుగుతున్నామంటూ కవిత ట్విట్టర్‌లో వీడియో పోస్ట్ చేశారు. ఈనెల 10వ తేదీన కూడా జంతర్‌మంతర్ వద్ద కవిత భారీ స్థాయిలో మహిళా రిజర్వేషన్ల బిల్ అమలు చేయాలంటూ ఆందోళన చేపట్టారు. మోడీ సర్కార్ ఎన్నికల హామీని గత ఎనిమిది ఏళ్లుగా తుంగలో తొక్కారని, వెంటనే మహిళా రిజర్వేషన్ బిల్‌ను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని ఆమె డిమాండ్ చేశారు.

## ఎస్ఎస్ కోడిగుడ్ల అట్టల ఫ్యాక్టరీలో ఘోర ప్రమాదం

# ఇరువురు దుర్మరణం ఒకరి పరిస్థితి విషమం

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :** బూర్గంపహాడ్ మండలంలోని లక్ష్మీపురంలో గల ఎస్ఎస్ అట్టల ఫ్యాక్టరీలో బుధవారం రాత్రి ఘోర ప్రమాదం చోటు చేసుకొంది. ప్రమాదవశాత్తు బావిలో పడి ఇద్దరు మృతి చెందగా, ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. ఈ మేరకు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రానికి చెందిన ఇద్దరు వ్యక్తులతో పాటు స్థానికంగా ఉన్న మరో వ్యక్తి కూలీ పనులు చేస్తుండగా ఫ్యాక్టరీలో ప్రమాదవశాత్తు బావిలో పడి కవాసీ బుద్దారామ్ (23), కవాసీ జోగి (21)లు అక్కడిక్కడే మృతిచెందగా, లక్ష్మీపురానికి చెందిన మరో వ్యక్తి గొగ్గినపల్లి రాంబాబు తీవ్రంగా గాయపడడంతో అతన్ని భద్రాచలంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించినట్లు తెలిసింది. ఈ సంఘటన సమాచారం తెలుసుకున్న ఎస్సై భూక్యా శ్రీను తన సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరు కుని మృతదేహాలను బూర్గంపహాడ్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘట నకుసంబంధించి పూర్తి వివరాల కోసం దర్యాప్తు జరుగుతున్నట్లు ఆయన తెలిపారు.



భద్రాద్రి శ్రీరామనవమి వేడుకలకు రావలసిందిగా సిఎం కెసిఆర్‌ను బుధవారం ఆహ్వానిస్తున్న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, ఆలయ అర్చకులు



ముంబయిలో బుధవారం ఆంధ్రమహాసభ ఉగాది వేడుకలను జ్యోతివెలిగించి ప్రారంభిస్తున్న డా.శంకరనారాయణ, మహాసభ అధ్యక్షుడు ఎస్.సుధాకర్, భోగ సహదేవుడు తదితరులు

# తెలుగు సంస్కృతికి హార్దిక రాజధాని ముంబయి

## ఘనంగా ముంబయి ఆంధ్రమహాసభ ఉగాది వేడుకలు

**హైదరాబాద్, మార్చి 22,ప్రభాతవార్త:** మహారాష్ట్ర రాజధాని ముంబాయి మన దేశానికి ఆర్థిక రాజధాని అంటారని..అంతకు మించి భారతీయ సంస్కృతికి తెలుగు సంస్కృతికి హార్థికరాజధాని అని హాస్యబ్రహ్మ డాక్టర్ శంకర్ నారాయణ అభివర్ణించారు. ది ముంబాయి ఆంధ్రమహాసభ ప్రపంచంలోని తెలుగు వారందరికీ గర్వకారణం అని అభివర్ణించారు. దేశాభాషలందు తెలుగు లెస్స అని శ్రీకృష్ణదేవరాయలు అన్నారని తాను దేశభాషలందూ తెలుగు తీపి అంటున్నానని కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ మాటలని ఉద హరించారు. బుధవారం దిముంబాయి ఆంధ్రమమాసభ ఆధ్వర్యంలో ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు.దీనికి డాక్టర్ శంకరనారాయణ ముఖ్య అతిధిగా హాజరై హాస్య,చతురోక్తులు విసిరి కడుపుబ్బా నవ్వించారు. కళ్లజోడు పవిత్రతే పరాయివాడి కన్నుడితే వాడి కళ్లు పోతాయ్ అని మినీ కవిత చెప్పి నవ్వించారు. ఈకార్యక్రమంలో భాగంగా కవిసమ్మేళనంలో పలువురు కవులు పాల్గొని ఆసక్తికరమైన కవితలు చదివారు. అనంతరం పంచాంగ పఠనం నిర్వహించి ఉగాది పచ్చడి వితరణ చేశారు. ప్రముఖ సాహిత్యవేత్త సంగినేని రవీంద్ర, మహాసభ అధ్యక్షులు సంకు సుధాకర్, ప్రధానకార్యదర్శి వేముల మనోహర్ కార్యవర్గ సారథుల ఆధ్వర్యంలో కార్యక్ర మం మనోహరంగా సాగగా, ఈకార్యక్రమంలో తానా కార్యక్రమాల కోఆర్డి నేటర్ చిగురుమళ్ల శ్రీనివాస్, దిముంబాయి ఆంధ్రమహాసభ ధర్మకర్తమండలి చైరనమన్ భోగ సహదేవుడు, ఉపాధ్యక్షులు ఏలేదేటి రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎవరి పంచాంగం వారిదే

ఆయా ప్రధాన రాజకీయ పార్టీల కార్యాలయాల్లో పంచాంగ శ్రవణం చేశారు. అయితే పంచాంగ శ్రవణం ఆయా రాజకీయ పార్టీల కార్యాలయాల్లో ఆయా పార్టీలకు, ఆ పార్టీల పెద్దలకు అనుగుణంగానే జరిగాయి. ఎవరి పంచాంగం వారికే ఆనందం కలిగించింది. ఆయా పార్టీ కార్యాలయాల్లో జరిగిన పంచాంగ పఠనాలు ఆసక్తిగానే ఉన్నాయి. రవీంద్రభారతిలో రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ ఉత్సవాల్లో మంత్రులు, ప్రజాప్రతినిధులు,ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ కారక్రమంలో భాగంగా బాచుపల్లి సంతోష్‌కుమార్ శాస్త్రి పంచాగ పఠనం చేశారు. ప్రభుత్వం సుస్థిరంగా పనిచేస్తుందని,ప్రజా ప్రయోజన కార్యక్రమాల రూపకల్పన చేస్తుందని శాస్త్రి చెప్పారు. ఆగిన పనులు,బిల్లుల పేమెంట్ సహా అన్ని పనులు పూర్తి అవుతాయన్నారు. ప్రభుత్వంలో సొంత వర్గంలోనే వ్యతిరేకత వచ్చే ప్రమాదం ఉందని,రాజు సమర్థుడు కావడం వల్ల వ్యతిరేకతను అణచివేసే అవకాశం ఉంటుందని తెలిపారు. కాళేశ్వరం నిండుగా ఉంటున్న సంతోష్ కుమార్ శాస్త్రి... అన్ని డ్యామ్‌లలో నీరు సమృద్ధిగా చేరుతుందన్నారు. రాష్ట్రం పాడి పంటలతో విరాజిల్లుతుందని తెలిపారు. ప్రభుత్వానికి రుణాలు చేయాల్సిన అవసరం ఉంటుందని వెల్లడించారు. ఈ ఏడాది విద్యార్థులకు మేలు జరుగుతుందని పేర్కొన్నారు. ఇందుకుగానూ అవకాశాలు, పరిశోధనలు పెరుగుతాయని స్పష్టం చేశారు. విద్యా రంగంలో సమూల మార్పులకు అనుకూలంగా ఉందని తెలిపారు. ఇందులో కొన్ని అవకతవకలు జరిగే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. రుణాలు చేయాల్సిన అవసరం ప్రభుత్వానికి ఏర్పడబోతుందని వివరించారు. ధార్మిక వ్యవస్థ బాగుపడుతుందని తెలంగాణ రాష్ట్రం సర్వతోముఖ అభివృద్ధి పథంలో సాగుతోందని చెప్పారు. ఈ ఏడాది న్యాయ వ్యవస్థ చక్కని తీర్పులు ఇవ్వబోతందని, సుప్రీంకోర్టు, హైకోర్టు ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పులు ఇవ్వబోతున్నాయన్నారు. ఈ ఏడాది ప్రతిపక్షాలు తమ ఉనికికి కూడా కష్టపడాల్సిన పరిస్థితి రాబోతుందన్నారు. ప్రకృతి ఉపద్రవాలు,మత కలహాలు తలెత్తే అవకాశం ఉందని, ఉత్తర భారతదేశంలో అగ్ని ప్రమాదాలు రానున్నాయని తెలిపారు. రానున్న అక్టోబర్,నవంబర్‌లలో తెలంగాణలో రాజకీయాల్లో కీలక మార్పులు రానున్నాయని చెప్పారు. ఈ మూడు మాసాల్లో విపరీతమైన ఒడిదుడుకులు జరగబోతున్నాయని, ప్రజలు ఆశ్చర్యకర ఘటనలు చూస్తారన్నారు. మత ఘర్షణలు జరిగే ప్రమాద ఉందని, పోలీస్,రక్షణ శాఖ సమర్థంగా పనిచేసి శాంతిభద్రతలు కాపాడుతారన్నారు. పాడి పరిశ్రమ బావుంటుందని,కానీ కల్తీ ఎక్కువగా పెరుగుతుందని,ఆహారంలో కూడా కల్తీ పెరుగుతుందని పేర్కొన్నారు. ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ 15 వరకు తుపానులు వస్తాయని హెచ్చరించారు. ఈ ఏడాది గంగానదికి పుష్కర కాలం వస్తోందన్నారు. కొత్త విశ్వ విద్యాలయాలు,ఉద్యోగ నియామకాల్లో కొన్ని ఒడిదుడుకులపై ప్రభుత్వం దృష్టి సారించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వంలో నిరుద్యోగులకు ఉద్యోగాలు పుష్కలంగా వస్తాయన్నారు. తెలుగు చిత్ర పరిశ్రమకు మరోమారు అంతర్జాతీయ ఖ్యాతి లభిస్తుందని పేర్కొన్నారు.

**గాంధీభవన్‌లో ఉగాది వేడుకలు:** గాంధీభవన్‌లో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ఉగాది వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ 4కోట్ల తెలంగాణ ప్రజలకు శోభకృత్ నామ సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో బలహీన వర్గాల పక్షాన కాంగ్రెస్ పార్టీ నిలబడాలని పిలుపునిచ్చారు. ప్రజలకు అండగా ఉండటమే కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతమన్నారు. రాహుల్‌గాంధీ పాదయాత్ర సందేశాన్ని జనం వద్దకు తీసుకెళ్లాలని తెలిపారు. ప్రజలకు నచ్చేట్టు పనిచేయడమే ముఖ్యమని, ప్రజలకునచ్చితే అధికారం ఇస్తారని తెలిపారు. చిలుకూరి శ్రీనివాస్త మూర్తి ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం జరిగింది. ఉగాది వేడులకు రేవంత్‌తో పాటు పిసిసి మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్‌గౌడ్, అంజన్‌కుమార్ యాదవ్,సంపత్‌కుమార్, మాజీ మంత్రి సుద ర్శన్‌రెడ్డి, మల్లు రవి, వేం నరేందర్‌రెడ్డి, రోహన్‌రెడ్డి, అనిల్ యాదవ్, మెట్టు సాయి, వినోద్‌రెడ్డి, వేణుగోపాల్ తదితరులు హాజరయ్యారు.

**బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఉగాది వేడుకలు :** బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఉగాది వేడుకలు ఘనంగా జరిగాయి. మంగళంపల్లి శ్రీనివాసశర్మ పంచాంగ పఠనం చేశారు. శ్రీశోభకృత్ నామ సంవత్సరంలో ధరల హెచ్చుతగ్గులు మినహా మిగిలినవన్నీ శుభ ఫలితాలను ఇస్తుందని ఆయన తెలిపారు. మాగాణి,మెట్ట పంటలు బాగా పండుతాయని, గాలి దుమారం వంటి ప్రమాదం ఉందని పేర్కొన్నారు. వెండి,బంగారం ధరలు పెరిగే అవకాశం ఉందని తెలిపారు. లోక కళ్యాణయార్థం యజ్ఞ,యాగాదాలు విరివిగా నిర్వహిస్తారని, అయోధ్యలోని సుందరమైన శ్రీరాముడి ఆలయాన్ని ప్రతిష్టిస్తారు. నిత్యావసర వస్తువులు,నూనె వస్తువుల ధరలు బాగా పెరిగే అవకాశం ఉందని, గోవులు సంరక్షింప బడతాయని పేర్కొన్నారు. శ్రీరామనవమి తర్వాత నుంచి మూఢ దినాలు ప్రారంభమవుతాయని, ఏప్రిల్ 29 వరకు వివాహాలు ఉండవని, మే 1 నుంచి జూన్ 14 వరకు శుభ కార్యాలకు అనువైన రోజులు అని తెలిపారు. వైశాఖ శుద్ధి విదియ ఏప్రిల్ 22 నుంచి మే 2 వరకు గంగానది పుష్కరాలు ప్రారంభమవుతాయని తెలిపారు. పంచాంగ శ్రవణ పాఠం వినిపించిన తర్వాత శ్రీనివాసశర్మ చేతుల మీదుగా బిజెపి రాష్ట్రఅధ్యక్షులు బండి సంజయ్‌తో సహామిగతానేతలు ఉగాది పచ్చడి సేవించారు.

**తెలంగాణ టిడిపి కార్యాలయంలో పంచాంగ శ్రవణం :** తెలంగాణ టిడిపి అధ్వర్యంలో బుధవారం ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో ఉగాది వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బ్రహ్మశ్రీ డాక్టర్ నాయకంటి మల్లిఖార్జున శర్మ పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఈ శోభకృత్ నామ సంవత్సరంలో జరగబోయే శుభ, అశుభ ఫలితాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన పంచాంగాన్ని విశ్లేషించారు. ఈ సంవత్సరం తెలుగుదేశం పార్టీకి సానుకూలంగా ఉంటుందన్నారు. చంద్రబాబునాయుడు,కాసాని జ్ఞానేశ్వర్ రాశి ఫలాలను బట్టి వారి నాయకత్వంలో తెలుగుదేశం పార్టీకి విజయం చేకూరే అవకాశాలు బలంగాఆ ఉన్నాయని చెప్పారు. రానున్న ఎన్నికల్లోనూ రెండు తెలుగు రాష్ట్రాల్లో టిడిపి మెరుగైన ఫలితాలను సాధిస్తుందని అన్నారు. ఇటు తెలంగాణ ,అటు ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాల్లోనూ రాజకీయాల్లో పరస్పరం గట్టిపోటీ ఉంటుందని తెలిపారు. రెండు రాష్ట్రాల్లోనూ ప్రధాన రాజకీయ పార్టీలు పొత్తులు పెట్టుకొని అధికార పార్టీలను ఢీకొంటాయని అన్నారు.ఆంధ్రాలో పోటీ ఉత్కంఠ భరితంగా ఉంటుందని, అధికారపార్టీకి ప్రతి పక్షంగట్టిపోటీ ఇస్తుందని, ప్రతిపక్షాలుపొత్తులు పెట్టుకొనిబలమైన ప్రతిపక్షంగా మారి అధికారపార్టీని ధీటుగాఎదుర్కొంటాయని ఆయన జోస్యంచెప్పారు.ఉగాది వేడుకల్లో టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులురావుల చంద్రశేఖర్‌రెడ్డి,పార్టీ సమన్వయ కర్త కంభంపాటిరామమోహన్‌రావు, మాజీ ఎమ్మెల్సీ కాట్రగడ్డ ప్రసూన తదితరులు పాల్గొన్నారు.

# వన్డే సిరీస్‌ను కైవసం చేసుకున్న ఆసీస్!

## 21 పరుగుల తేడాతో భారత్ జట్టు ఓటమి

## ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా ఆడమ్ జంపా

**చెన్నై:** భారత్‌ఆస్ట్రేలియాలమధ్య జరిగిన మూడో వన్డేలో ఆస్ట్రేలియాజట్టు గెలిచింది. 21 పరుగుల తేడాతో టీమిండియాను ఓటమి పాలుచేసి సిరీస కైవసం చేసుకుంది. వన్డేసిరీస్‌ని భారత్ వైఫల్యాల నడుమ చేజార్చుకుంది. టెస్టుల సిరీస్‌ని 2:1తో గెలిచిన భారత్‌జట్టు వన్డేసిరీస్‌లో మాత్రం బోల్తా పడింది. చెన్నైలోని చేపాక్‌స్టేడియంలోజరిగిన సిరీస్ విజేత నిర్ణయాత్మక మూడో వన్డేలో విజయంతో ఆసీస్ వన్డేసిరీస్ సొంతంచేసుకుంది. టెస్ట్‌సిరీస్‌లాగే వన్డేసిరీస్‌ని ఆస్ట్రేలియా 2:1 తేడాతో సొంతంచేసుకుంది. ఈమ్యాచ్‌తో రెండుజట్లమధ్య జరిగిన సిరీస్ మొత్తం ముగిసింది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్‌చేసిన ఆస్ట్రేలియా టీమ్ 49 ఓవర్లలో 269 పరుగులకి ఆలౌట్ అయింది. జట్టులో మిచెల్ మార్ష్ 47, ట్రావిస్ హెడ్ 33 , అలెక్స్ క్యారీ 38 పరుగులుచేసి చెప్పుకోదగిన స్కోరుచేయగా స్టీవ్‌స్మిత్ మినహా ఇతర ప్లేయర్లందరూ కనీసం పదిపరుగులపైనేచేసారు. దాంతో ఆసీస్ పోరాడగలిగే స్కోరును అందుకోగలిగింది. భారత బౌలర్లలో కుల్దీప్‌యాదవ్, హార్థిక్ పాండ్య, చెరొక మూడు వికెట్లు తీస్తే సిరాజ్, అక్షర్ చెరో రెండు వికెట్లుతీసారు. 270 పరుగుల లక్ష్యఛేదనలో భారత మాజీ కెప్టెన్ కోహ్లీ 54 పరుగులుచేసాడు. 72 బంతుల్లో రెండుఫోర్లు, ఒకసిక్స్‌కూడా సాధించాడు. అలాగే ఓపెనర్లు శుభమన్‌గిల్ 37, రోహిత్‌శర్మ 30, కెఎల్‌రాహుల్ 32, హార్థిక్ పాండ్య 40 పరుగులతోచెప్పుకోదగిన స్కోరుచేసారు. కానీ అక్షర్‌పటేల్ రెండు, సూర్యకుమార్‌యాదవ్‌లు తక్కువస్కోరుకే ఔట్ అయిపోయారు. చివరిలో రవీంద్రజడేజా 18 మహ్మద్‌షమీ 14పరుగులుచేసి కీలక సమయంలో వికెట్లు నష్టపోయారు.

దీనితో టీమిండియా ఓటమి ఖాయమైంది. చివరికి భారత్‌జట్టు 49.1 ఓవర్లలో 248 పరుగులకు ఆలౌట్ అయింది .ఆసీస్ జట్టు బౌలర్లలో ఆడమ్ జంపా నాలుగు వికెట్లు తీయగా ఆస్టన్ అగర్ రెండు, స్టాయినిస్ సీన్ అబ్బాట్‌లు చెరొకవికెట్‌తీసారు. ఇక ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా ఆడమ్‌జంపా నిలిచాడు.



# ఇకపై సంవత్సరం పొడవునా రాష్ట్రపతి భవనం సందర్శించొచ్చు

## బొల్లారం ఉగాది వేడుకల్లో వర్చువల్‌గా పాల్గొన్న ద్రౌపది ముర్ము



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చి22:** బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో జరిగిన ఉగాది ఉత్సవాల్లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వర్చువల్‌గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాలెడ్జ్ గ్యాలరీ, కిచెన్ టన్నెల్‌తో పాటు పలు కార్యక్రమాలను వర్చువల్‌గా రాష్ట్రపతి ప్రారంభించారు. గత నెలలో రాష్ట్రపతి నిలయంలో బస చేసే అవకాశం దొరికిొందని భవనం పూర్తి నిర్మాణ చరిత్ర తెలుసుకోవడం సంతోషకరమన్నారు. తన హయాంలో బట్టర్ ఫ్లైరాక్,నక్షత్ర గార్డెన్స్,స్టెప్ వెల్స్, తెలంగాణ సంప్రదాయ కిచెన్ టన్నెల్ పునర్మిరాణం, ప్రారంభించడం సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. అనంతరం గవర్నర్ తమిళిసైతో కలిసి ఉగాది పంచాంగ శ్రవణం కార్యక్రమంలో పాల్గొన్నారు. అక్కడ జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. డిసెంబర్ నెల మినహా అన్ని రోజుల్లో గురువారం నుంచి రాష్ట్రపతి నిలయాన్ని ప్రజల సందర్శనార్థం అనుమతించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. సోమ వారం, ప్రభుత్వ సెలవు దినాలు మినహా మిగతా అన్ని రోజుల్లో రాష్ట్రపతి నిలయాన్ని సందర్శించవచ్చునని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గవర్నర్‌తో పాటు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, రాష్ట్ర హోమ్ మంత్రి మహ్మమద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# రెండు లారీలు ఢీ: డ్రైవర్, క్లీనర్ మృతి

**కోవూరు(నెల్లూరు), మార్చి22 ప్రభాతవార్త :** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని కోవూరు జాతీయ రహదారిపై బుధవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. చెన్నై నుంచి కార్టూన్స్ బాక్స్‌లతో బయలుదేరిన టీఎన్ 88 ఏ 3483 అనే నెంబర్ గల లారీ కావలి వైపు ప్రయాణిస్తుండగా అదే మార్గంలో చెన్నై నుంచి విజయవాడ వైపు ఐరన్ ఫ్రేమ్స్‌తో వెళ్తున్న కేఏ 01 ఏఎన్ 8849 అనే నెంబర్ గల ట్రాలీ రహదారిపై స్లో కావడంతో వెనుక నుంచి వస్తున్న కార్టూన్ లోడు లారీ వేగంగా ఢీకొంది. ఈ సంఘటనలో లరీ డ్రైవర్ రాజీవ్, క్లీనర్ శివకుమార్‌లు లారీలోనే ఇరుక్కుని ప్రాణాలు కోల్పోయారు. సమాచారం తెలుసుకున్న కోవూరు సీఐ రామకృష్ణారెడ్డి ఎస్సై డి. వెంకటేశ్వరరావులు సిబ్బం దితో సంఘటనా స్థలానికి చేరుకున్నారు.లారీలో ఇరుక్కున్న రెండు మృతదేహాలను తీసేందుకు దాదాపు గంట పాటు పోలీసులు శ్రమించాల్సిన పరిస్థితి ఏర్పడింది.

# ఏడు సీట్లకు 8 మంది

## ఎపిలో ఎమ్మెల్సీ ఎన్నికలు నేడే

## ఎమ్మెల్యే ఓట్లతో జరిగే ఎన్నిక

## బలం లేకున్నా బరిలో టిడిపి

## ఏడు స్థానాల్లో గెలుస్తామంటున్న వైఎస్సార్సీ

**విజయవాడ,మార్చి22,ప్రభాతవార్తప్రతినిధి:** శాసనసభకు ఏడుగురు ఎంఎల్‌సీలను ఎన్నుకునేందుకు గురువారం ఎన్నికల పోలింగ్ జరుగుతుంది.మొత్తం ఏడు స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి.శాసనసభలో తగినంత బలం లేనప్పటికి ఒక ఎంఎల్‌సి స్థానాన్ని గెలుచుకునేందుకు టిడిపి రంగంలో దిగింది.ఎట్టి పరిస్థితుల్లో ఎన్నికల్లో అన్ని స్థానాల్లో గెలవాలని వైఎస్సార్సీ భావిస్తోంది.22 మంది ఎంఎల్‌ఎలను ఒక బ్యాచ్‌గా చేసి,వారందరిని ఓటు వేసేందుకు వీలుగా సన్నాహకతను నేర్పిస్తోంది.ఎంఎల్‌ఎలు పోలింగ్‌లో పొరపాట్లు చేయకుండా మాక్ పోలింగ్‌ను నిర్వహిస్తుంది.ఇప్పటికే అధికార పార్టీ తమన బ్యాచ్‌లుగా ఏర్పాటు చేసిన ఎంఎల్‌ఎలకు మంత్రులను, సినియర్ శాసనసభ్యులకు ఇన్‌చార్జీ బాధ్యతను అప్పగించింది.వారికి నాలుగు పర్యాయాలు మాక్ పోలింగ్ నిర్వహిస్తుంది.పట్టభద్రుల ఎంఎల్‌సీ ఎన్నికల నేపథ్యంలో అధికార పార్టీ చాలా జాగ్రత్తలు పాటిస్తుంది.పూర్తి అప్రమత్తతతో వ్యవహరిస్తోంది.ఇప్పటికే రెబల్‌గా కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ప్రభావం ఇతర ఎంఎల్‌ఏలపై పడకుండా నిఘాను పెట్టింది.అనుమానం ఉన్న ఎంఎల్‌ఏలపై హైకమాండ్ ప్రత్యేక దృష్టిపెట్టింది. కొంత మంది ఎంఎల్‌ఏలతో సిఎం జగన్ నేరుగా మాట్లాడుతున్నట్లు ప్రచారం జరుగుతుంది.అనుమానం ఉన్న ఎమ్మెల్యేలు,వారి బంధువులతో వైఎస్సార్సీ అధిష్టానం మాట్లాడిందంటున్నారు.ఏడుగురు సీనియర్‌నేతలకు ఒక్కొక్కరికి 22 మంది ఎమ్మెల్యేలను సమన్వయం చేసుకునే బాధ్యతను వైఎస్సార్సీ బాధ్యతను అప్పగించిందంటున్నారు.మాక్‌పోలింగ్‌లో ఇప్పటికే నాలుగు పర్యాయాలు శిక్షణ ఇచ్చినట్లు సమాచారం.తెలుగుదేశం పార్టీ వాస్తవంగా 23 సీట్లు ఉన్నా.నలుగురు అధికార పార్టీకి మద్దతుగానిలిచారు.దాంతో ఆ పార్టీ బలం 19కి పరిమితమైంది. అయితే ఇప్పుడు వైఎస్సార్సీ నుంచి తమకు క్రాస్ ఓటింగ్ జరుగుతుందని టిడిపి చేబుతుంది.ఆపార్టీ అనుకూల మాధ్యమాలు ఈ ప్రచారం సాగిస్తోంది.అయితే టిడిపి నిర్వహించిన మాక్ పోలింగ్‌కు 14మంది మాత్రమే హాజరైనట్లు సమాచారం. శాసనసభ నుంచి మండలి సభ్యులను ఎన్నుకునేందుకు రేపు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం పోలింగ్ జరుగుతుంది.

# ఎపి ప్రెస్ అకాడెమీ మాజీ చైర్మన్ దేవిరెడ్డి శ్రీనాథ్‌రెడ్డి కన్నుమూత



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చి22:** సీనియర్ జర్నలిస్టు, ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ మాజీ అధ్యక్షుడు దేవిరెడ్డి శ్రీనాథ్‌రెడ్డి బుధవారం రాత్రి కన్నుమూశారు. ఆయన మరణంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి తీవ్ర ద్రిగ్భాంతిని వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి సానుభూతిని వ్యక్తం చేశారు. దేవిరెడ్డి శ్రీనాథ్ స్వర్గస్థులయ్యారే వార్తనన్ను ఎంతో ద్రిగ్భాంతికి గురి చేసిందని ఆంధ్రప్రదేశ్ ప్రెస్‌అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాస్‌రావు పేర్కొన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. శ్రీనాథ్‌రెడ్డి మరణం పట్ల తెలంగాణ మీడియా అకాడమీ అల్లం నారాయణ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బెంగుళూరులో,ఆంధ్రప్రభ దినపత్రికలో వారితో కలిసి పనిచేసిన రోజులు గుర్తు చేసుకున్నారు. శ్రీనాథరెడ్డి గొప్ప జర్నలిస్టు అని ,రాయలసీమ కోసం పోరాటం చేసినయోధుడు అని చెప్పారు. హైదరాబాద్‌కు వచ్చి జర్నలిస్టుల సంక్షేమం కోసం తనతో చర్చించిన విషయం గుర్తు చేసుకున్నారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## పదవులకే వన్నెతెచ్చిన మహనీయుడు స్వర్గీయ గొట్టిపాటి

**అద్దంకి రూరల్, మార్చి 22, ప్రభాతవార్త:** కొందరికి పదవులు అలంకారమవుతాయి.. కాని స్వర్గీయ మాజీ మంత్రి గొట్టిపాటి హను మంతరావు తన పదవులకే వన్నె తెచ్చిన మహనీయుడని వక్తలు కొనియాడారు. దివంగత గొట్టిపాటి హనుమంతరావు 26వ వర్ధంతి కార్యక్రమాలను బుధవారం గొట్టిపాటి స్వగ్రామమైన యద్దనపూడి, నియోజకవర్గ కేంద్రమైన అద్దంకి, సంతమాగులూరు, బల్లికురవలలో ఘనంగా నిర్వహించారు.

# రూ. 4,411 కోట్లతో టిటిడి బాహుబలి బడ్జెట్

## ఆలయ చరిత్రలోనే రికార్డు స్థాయి అంచనాలు, దశాబ్ద కాలంలో అనూహ్యంగా పెరిగిన వెంకన్న ఆదాయం

తిరుమల ,ప్రభాతవార్త

కలియుగభవిష్యత్తును కొన్ని వందల సంవత్సరాల క్రిందటే ఊహించి వెల్లడించిన శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కాలజ్ఞానం ప్రకారం ఏడు కొండల శ్రీవేంకటేశ్వరస్వామి ప్రభ వెలిగిపోయేను అని చెప్పినట్లు....కలియుగప్రత్యక్షదైవం దర్శనానికి పెరుగుతున్న భక్తుల సంఖ్యకు తగ్గట్లు ప్రపంచ ప్రఖ్యాత పుణ్యక్షేత్రం తిరుమల తిరుపతి దేవస్థానం ఆలయచరిత్రలోనే తొలిసారిగా 4,411.68కోట్ల రూపాయల భారీఅంచనాలతో బాహుబలి బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. ఈ బడ్జెట్ పద్దులో అత్యధికంగా భక్తులు రోజువారీగా సమర్పించే హుండీకానుకల ద్వారానే దాదాపు 1,591కోట్ల రూపాయలు ఆదాయం సమకూరుతుందనే దిశగా అంచనాలు తయారుచేశారు. గత ఏడాది వార్షిక బడ్జెట్‌ను 3,096 కోట్ల రూపాయల అంచనాతో రూపొందించి ఆమోదించిన టిటిడి పాలకమండలి అందుకు భిన్నంగా 2022-23 మార్పుచేసిన బడ్జెట్ 4,385.25కోట్ల రూపా యలు ఆదాయం చేకూ రింది. ఇందులో హుండీ కానుకలు ద్వారా 1,613కోట్ల రూపాయలు చేకూరడంతో వార్షిక బడ్జెట్ అంచనాలను అధిగమించింది. 2022 ఏడాదిలో ఒక్క హుండీ కానుకల ద్వారానే 1450.14కోట్లు రూపాయలు ఆదాయం చేకూరడం రికార్డుస్థాయిలో నమోదైంది. ఈ అంచనాలతోనే 2023-24 వార్షిక బడ్జెట్ బాహుబలి పద్దును రూపొందించిన తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి,అధికారులు పెరుగుతున్న భక్తుల రద్దీకి అనుగుణంగా హుండీకి 1,591కోట్ల రూపాయలు కానుకల రూపంలో ఆదాయం చేకూరుతుందని భావిస్తున్నారు. ఇక వివిధ బ్యాంకుల్లో నిల్వ వున్న నగదు 291.85కోట్ల రూపాయలుగా వెల్లడించారు. కరోనాప్రభావం తరు వాత బ్యాంకులు పెంచిన వడ్డీరేట్ల ద్వారా డిపాజిట్ల ద్వారా 990కోట్లు రూపాయలు సమకూరుతుందని అంచనా. ప్రసాదాల విక్రయాల ద్వారా 500కోట్లు, దర్శనాల టిక్కెట్లు విక్రయాల ద్వారా 330కోట్లు ఆర్జితసేవల ద్వారా 140కోట్లు గదులు, కల్యాణ మండపాలద్వారా 129కోట్లు ఇలా భారీగా అంచనా లతో రూపొందించారు. 2023-24 వార్షిక బడ్జెట్ అంచనాలను అధికారులు తయారుచేసి, గత ఫిబ్రవరినెల 15వతేదీ టిటిడి పాలకమండలి ఆమోదం తీసుకున్నారు. శాసనమండలి ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో వెల్లడించలేదు. బుధవారం తెలుగునూతన సంవత్సరం 'శోభకృత్' నామ ఉగాది పర్వదినం ఆస్థానం అనంతరం తిరుమల అన్నమయ్యభవన్‌లో టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి బాహుబలి పద్దును వెల్లడించారు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆదాయం అంతకంతకూ ఏడాదికేడాది రెట్టింపవు తోంది. టిటిడి వార్షిక బడ్జెట్ రూపకల్పన ఏడుకొండల దేవునికి దేశ విదేశాల్లోని భక్తులు తమ మొక్కుబడుల్లో భాగంగా హుండీకి రోజువారీగా సమర్పిస్తున్న కానుకల రూపంలో చేకూరే విలువైన ఆభరణాలు, నగదు లెక్కింపు ఏటా వెయ్యికోట్ల రూపాయల నుంచి 1200కోట్లల్లోనే ఉంటుంది. ఇలా హుండీ తరువాత బ్యాంకుల్లో డిపాజిట్లుపై వడ్డీ రూపంలో వచ్చే ఆదాయం, గదుల అద్దెలు, కల్యాణమండపాలు, దుకాణాల అద్దె తదితర వాటి ఆదాయం ఆధారపడి వార్షిక పద్దును రూపొందిస్తున్నారు. గత పదిసంవత్సరాల టిటిడి వార్షిక బడ్జెట్ అంచనాలు పరిశీలిస్తే కలియుగదేవుని ఆదాయం అంతకంతకూ రెట్టింపవుతూ వస్తోంది. 2012-13 సంవత్సరానికి సంబంధించి టిటిడి వార్షిక బడ్జెట్ అంచనాలు 2,010.01కోట్ల రూపాయలు అంచనాతో రూపొందించారు. ఇందులో హుండీ కానుకల ద్వారా 808కోట్ల రూపాయలు ఆదాయం అంచనా వేయగ అందుకు భిన్నంగా అంచనాలు రెట్టింపై 859కోట్ల రూపాయలు ఆదాయం లభించింది. అంచనాలకు మించి అధిక ఆదాయం చేకూరడంతో ఆ ఏడాది సవరించిన వార్షిక బడ్జెట్ 2,160.97కోట్ల రూపాయలు సమకూరింది. 2013-14 వార్షిక బడ్జెట్‌ను 2,248.05కోట్ల రూపాయలు అంచనాలతో రూపొందించారు. అయితే ఆ ఏడాది హుండీ ఆదాయం అంచనాలకంటే తగ్గింది. 832.50కోట్లతోనే సరిపెట్టుకోవాల్సి వచ్చింది. బ్యాంకుల్లో డిపాజిట్లు ద్వారా వడ్డీరేటు పెరిగి అంచనా 555.20కోట్లు రూపాయలు ఉంటే అధిగమించి 588.50కోట్లు చేకూరింది. దీంతో 2013-14 సవరించిన బడ్జెట్‌తో 2,253.52 కోట్లు ఆదాయం లభించింది. 2014-15 వార్షిక పద్దును 2,401.70కోట్లు రూపాయల అంచనాతో రూపొందించారు. ఆ ఏడాది ఇంచుమించు కొంత అధిక మొత్తంలో ఆదాయం చేకూరింది. ఇక 2015-16 వార్షిక బడ్జెట్‌ను 2,530.10కోట్ల రూపాయల అంచనాతో రూపొందించారు. ఇందులో హుండీ ద్వారా 905కోట్ల రూపాయలు, వడ్డీల రూపంలో 744.91కోట్లు ఆదాయం వస్తుందని అంచనా వేయగా ఊహించినదానికంటే రెట్టింపుగా హుండీ కానుకల ద్వారా 1010కోట్లురూపాయలు, వడ్డీల రూపంలో 768.04కోట్ల రూపాయలు ఆదాయం చేకూరింది. సవరించిన బడ్జెట్‌తో ఆ ఏడాది 2,621.49కోట్ల రూపాయలు వార్షిక ఆదాయం టిటిడికి సమకూరింది. 2016-17 వార్షిక బడ్జెట్‌ను 2,678.07కోట్లు రూపాయల అంచనాతో అప్పటి టిటిడి పాలకమండలి, అధికారులు రూపొందించారు. ఇందులో 1,010కోట్లు రూపాయలు హుండీ కానుకలుద్వారా, 778.93కోట్లు వడ్డీరూపంలో సమకూరుతుందని పద్దు తయారు చేశారు. అయితే అప్పట్లోకూడా భక్తులు గణనీయంగా పెరగడం, హుండీ కానుకల రూపంలో 1,110కోట్లు రూపాయలు ఆదాయం లభించింది. దర్శనాల టిక్కెట్లు విక్రయాల ద్వారా 56లక్షలు రూపాయలు అదనంగా చేకూరింది. దీంతో ఆ ఏడాదికి సంబంధించి సవరించిన వార్షిక బడ్జెట్‌తో 2,812.60కోట్లు లభించింది. ఇక 2017-18 ఏడాదికి సంబంధించి 2,858.48కోట్ల రూపాయల పద్దు అంచనాలతో ఆమోదించగా, ఒక్క హుండీ ద్వారానే 1,110కోట్లు రూపాయలు, వడ్డీరూపంలో 807.72కోట్లు ఆదాయం లభిస్తుందని పద్దు తయారుచేశారు. దీంతో 2018-19 వార్షిక బడ్జెట్‌లో 3,034.04కోట్ల రూపాయలు ఆదాయం చేకూరింది. అయితే హుండీ కానుకలు అంచనాకంటే 46కోట్లు రూపాయలు, వడ్డీరూపంలో 54కోట్ల రూపాయలు అధికంగా ఆదాయం లభించింది. ఇక 2019-20 వార్షిక పద్దును 3,116.25కోట్ల రూపాయల అంచనాతో రూపొందించారు. ఈ బడ్జెట్‌లో 1,231కోట్ల రూపాయలు ఒక్క హుండీద్వారానే ఆదాయం గడించవచ్చని అంచనా. ఆతరువాత టిటిడి వార్షిక బడ్జెట్ అంచనాలను కరోనా మహమ్మారి ప్రభావం తారుమారుచేసింది. పూర్తిగా రెండేళ్ళు వెంకన్న ఆదాయంపై తీవ్ర ప్రభావం చూపింది.2020-21 వార్షిక బడ్జెట్‌ను 2,653.67 కోట్లతోనే సరిపెట్టుకోవాల్సి వచ్చింది. హుండీ కానుకల ఆదాయం 400కోట్ల రూపాయలపైగానే గణనీయంగా తగ్గింది. 2021-22 వార్షిక పద్దును 2,937.82కోట్ల రూపాయల పద్దుతో ఆమోదించగా కేవలం హుండీ కానుకల ఆదాయం 1,131కోట్ల రూపాయలు రావచ్చని అంచనా వేశారు. అయితే 933కోట్ల రూపాయలకే పరిమితమైంది. సుమారుగా వందకోట్ల రూపాయలు తగ్గింది. 2022-23వార్షిక బడ్జెట్‌ను 3,096.40కోట్ల రూపాయలు అంచనాతో పద్దురూపొందించగా, ఇందులో కానుకల రూపంలో హుండీ ద్వారా వెయ్యికోట్లు ,వడ్డీల రూపంలో 668.51కోట్లు అంచనా వేశారు. అయితే కరోనా పూర్తిగానిర్వీర్యం కావడంతో పెరిగిన భక్తుల సంఖ్యకు తగ్గట్లు హుండీ కానుకల ఆదాయం, వడ్డీల రూపంలో ఆదాయం భారీగా సమకూరింది. దీంతో గత ఏడాది వార్షిక బడ్జెట్ సవరింపులతో 4,385కోట్లు రూపాయలు అధికంగా ఆదాయం లభించింది. ఇందులో హుండీ కానుకలు 600కోట్లు రూపాయలు అంచనాలకు అధికంగా చేకూరడంతో వడ్డీకాసుల వెంకన్న ప్రపంచంలోనే అత్యంత సంపన్నవంతమైన దేవుడుగా నిలిచిపోయాడు. ఇక 2023-24 వార్షిక పద్దు అంచనాలను 4,411.68కోట్లరూపాయలతో ఆమోదించారు. ఈ అంచనాలను అధిగమించే సూచనలు లేకపోలేదనేది టిటిడి వర్గాల అభిప్రాయం.



# వెంకటేష్ ల్యాండ్ మార్క్ 75వ చిత్రం



విక్టరీ వెంకటేష్ ల్యాండ్ మార్క్ 75వ చిత్రం సైంధవ్.. టాలెంటెడ్ దర్శకుడు శైలేష్ కొలను దర్శకత్వంలో నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై వెంకట్ బోయనపల్లి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.. కొద్ది రోజుల క్రితం పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది... ఉగాదిని పురస్కరిం చుకుని మేకర్స్ అప్‌డేట్ ఇచ్చారు. రెగ్యులర్ షూటింగ్ ను గురువారం నుంచి ప్రారంభించనున్నట్టు తెలిపారు. సినిమా టైటిల్ పోస్టర్, గ్లింప్స్‌కు మంచి స్పందన వచ్చింది.. సైంధవ్ భారీ బడ్జెట్‌తో భారీస్థాయిలో రూపొందుతోంది.. వెంకటేష్ కెరీర్‌లో ఇది అత్యంత కాస్ట్లీ సినిమా.. బాలీవుడ్ నటుడు నవాజుద్దీన్ సిద్ధిఖీ ఈచిత్రంతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్నారు.. సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నారు. దక్షిణాది అన్ని భాషలతోపాటు హిందీలో ఈచిత్రం విడుదలకానుంది.

# తుదిదశలో కళ్యాణ్‌రామ్ 'డెవిల్'



డిఫరెంట్ కాన్సెప్ట్ మూవీస్, క్యారెక్టర్లను ఎంచుకుంటూ హీరోగా ఇమేజ్‌ను క్రియేట్ చేసుకున్న నందమూరి కళ్యాణ్‌రామ్ తాజా చిత్రం డెవిల్.. దేవాన్ష్ నామా సమర్పణలో అభిషేక్ పిక్చర్స్ బ్యార్‌పై నవీన్ మేడారం దర్శకత్వంలో అభిషేక్ నామా ఈ పీరియాడిక్ డ్రామాను నిర్మిస్తున్నారు.. ఉగాది సంద్భంగా అభిమానులకు, ప్రేక్షకులకు శుభాకాంక్షలు తెలుపుతూ యూనిట్ పోస్టర్‌ను విడుదల చేసింది.. పోస్టర్‌ను గమనిస్తే అందులో కళ్యాణ్ రామ్ డిఫరెంట్ గెటప్‌లో ఉన్నారు.. ఒక చేతిలో పదునైన ఆయుధం పట్టుకుని ఉన్నారు.. మరోచేతిలో గన్‌తో షూట్ చేస్తున్నారు.. ఆయన యాక్షన్ మోడ్‌లోని ఇన్‌టెన్స్ లుక్‌ను చూస్తుంటే డెవిల్ మరో వైవిధ్యమైన చిత్రంతో అలరించబో తోందని తెలుస్తోంది. చిత్ర నిర్మాత అభిషేక్ నామా మాట్లాడుతూ, ఇప్పటి వరకు టచ్ చేయని కథతో కొత్తపాయింట్‌తో మా బ్యానర్‌లో పీరియాడిక్ మూవీగా ఈచిత్రాన్ని రూపొందిస్తున్నట్టు తెలిపారు.. కళ్యాణ్‌రామ్‌గారు ఈచిత్రంతో మరోసారి సర్‌ప్రైజ్ ఇస్తారన్నారు.. సినిమా షూటింగ్ పనులు తుదిదశకు చేరుకున్నాయని, త్వరలో మరిన్ని వివరాలు తెలియజేస్తామన్నారు..

# 'అల్లరి' నరేష్ కొత్త చిత్రం ప్రారంభం

అల్లరి నరేష్ తన జనరేషన్ హీరోలతో కామెడీకింగ్..అయితే ఇటీవల కాలంలో భిన్నమైన పంథాను అనుసరించి తాను కామెడీతోపాటు ఇంటెన్స్ పాత్రలు కూడ చేయగలనని నిరూపించుకున్నారు.. ఉగాది పండుగ సందర్భంగా అభిమానులకు శుభవార్త అందించారు. ఆయన చేయబోతున్న ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌కు కొత్తదర్శకుడు మల్లి అంకం దర్శకత్వం వహిస్తుండగా, చిలకా ప్రొడక్షన్స్ ప్రొడక్షన్ నెం2గా రాజీవ్ చిలక నిర్మిస్తున్నారు. జాతిరత్నాలు ఫేమ్ ఫరియా అబ్దుల్లా హీరోయిన్‌గా నటిస్తోంది. నరేష్, పారియాల కలయికలో వస్తున్న మొదటి సినిమా ఇది..



ఇందులో యూనిక్ పాయింట్‌తోపాటు కంప్లీట్ ఎంటర్‌టైనర్‌గా రాబోతోంది.. ఉగాది రోజుల ఈ ప్రాజెక్టు లాంచింగ్‌ను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో యంగ్ డైరెక్టర్, నటుడు తరుణ్ భాస్కర్ కెమెరా స్విచ్చాన్ చేశారు. ప్రముఖ నిర్మాత సురేష్‌బాబు క్లాప్ ఇచ్చారు. తొలి సన్నివేశానికి నాగ్‌అశ్విన్ గౌరవ దర్శకత్వం వహించారు. కార్యక్రమంలో జెమినీ కిరణ్, శరత్ మరార్ స్క్రిప్టును అందించారు. అల్లరి నరేష్ మాట్లాడుతూ, ఇది కూడ మంచి కామెడీ ఎంటర్‌టైనర్ అని తెలిపారు. ప్రేక్షకులు నా నుంచి కోరుకునే ఫన్ ఫ్యామిలీ ఎమోషన్ డ్రామా అన్నారు. అన్నిఅంశాలుంటాయన్నారు. ఏప్రిల్ 10 నుంచి షెడ్యూల్ స్టార్ట్ అవుతుందన్నారు. ఫారియా, దర్శకుడు మల్లి, అబ్బూరి రవి మాట్లాడారు.

## 'మెగాపవర్' చిత్రం విశేషాలు



మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ ఆశీస్సులతో సత్య ఆర్ట్స్ పతాకంపై ప్రొడక్షన్ నెం1గా మెగాపవర్ చిత్రం ఉగాది సందర్భంగా అన్నపూర్ణ స్టూడియోస్‌లో ప్రారంభించారు. శ్రీకల్యాణ్, శశి జంటగా నటిస్తున్నారు. ఈచిత్రానికి గేదెల రవిచంద్ర దర్శకత్వం వహిస్తున్నారు. అడబాల నాగబాబు, సాయి నిర్మల, ఇల్లా అభిషేక్, సత్యమూర్తి గేదెల నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు..తొలి సన్నివేశానికి నటుడు రఘుబాబు క్లాప్ ఇచ్చారు. కిరణ్ అబ్బవరం కెమెరా స్విచ్చాన్ చేశాను.. పృధ్వీరాజ్ గౌరవ దర్శకత్వం వహించారు.

## శ్రీవిష్ణు 'సామజవరగమన'



శ్రీవిష్ణు హీరోగా వివాహ భోజనంబు ఫేమ్ రామ్ అబ్బరాజు దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం సామజ వరగమన.. అనిల్ సుంకర సగర్వంగా సమర్పిస్తున్నారు. ఈచిత్రాన్ని ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో కలిసి హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా నిర్మిస్తున్నారు..శ్రీవిష్ణుకు జోడీగా రెబా మోనికా జాన్ నటిస్తోంది.. ఉగాది పురస్కరించుకుని ఓ ప్రకటన చేశారు. మే 18న వేసవి కానుకగా ఈచిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేస్తున్నామని మేకర్స్ తెలిపారు.. శ్రీవిష్ణు కుటుంబంలో అందరూ ఆడవాళ్లతో కలిసి కన్పించారు. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గ రాబోతోంది. గోపీసుందర్ సంగీతం అందిస్తున్నారు.



# ఆగస్టు 11న రాబోతున్న 'భోళాశంకర్'

మెగాస్టార్ చిరంజీవి, స్టైలిష్ మేకర్ మెహర్ రమష్ క్రేజీ ప్రాజెక్టు భోళాశంకర్. ఈ మెగా యాక్షన్ ఎంటర్‌టైనర్‌ను రామబ్రహ్మం సుంకర అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.. ఉగాది పండుగ సందర్భంగా మేకర్స్ అప్‌డేట్ ఇచ్చారు. ఈ ఏడాది ఆగస్టు 11న ఈచిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయనున్నట్టు తెలిపారు. ఈమేరకు పోస్టర్‌ను విడుదల చేశారు.. మెగా స్టార్ చిరంజీవి గ్రీన్ కుర్తా, షేడ్స్‌తో హ్యాండ్సమ్‌గా ఉన్నారు.. రాయల్ చైర్‌లో కూర్చున్న కీర్తిసురేష్, తమన్నా ట్రెడిషనల్ వేర్‌లో పండగ కళ ఉట్టిపడేలా అందంగా కన్పించారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన వస్తోంది.. యాక్టర్ సుశాంత్ ప్రత్యేకపాత్రలో కన్పించనున్నారు. క్రియేటివ్ కమర్షియల్స్‌తో కలిసి అనిల్ సుంకర ఏకె ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈచిత్రాన్ని నిర్మిస్తోంది.. కిశోర్ గరికపాటి ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు..

# 'అన్నీ మంచి శకునములే'

సంతోష్ శోభన్, మాళవిక నాయర్, రాజేంద్రప్రసాద్, గౌతమి, రావు రమేష్, నరేష్ వికె తదితరులు నటిస్తున్న చిత్రం అన్నీ మంచి శకునములే.. బివి నందినిరెడ్డి, స్వప్న సిఇమా, క్రేజీకాంబినేషన్‌లో రాబోతోంది.. సంతోష్ శోభన్, నందినిరెడ్డి గత చిత్రం ఓ బేబీ బ్లాక్ బస్టర్ అందుకున్న సంగతి తెలిసిందే.. కాగా ఈచిత్రం టీజర్‌కు మంచి నస్పందన వచ్చింది.. మిక్కీ జే మేయర్ సంగీతం అందిస్తున్నారు. బుధవారం టైటిల్ ట్రాక్ లాంచింగ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు.. ఈ పాటను కార్తీక్ ఆలపించారు.. నిర్మాత అశ్వనీదత్‌తోపాటు డైరెక్టర్ నందిని



రెడ్డి, సంతోష్ శోభన్, మాళవిక నాయర్, రాజేంద్రప్రసాద్, నరేష్ గౌతమి, వాసుకి, తదితరులు సాంగ్ లాంచ్ ఈవెంట్‌లో పాల్గొన్నారు. అశ్వనీదత్ మాట్లాడుతూ, ఈచిత్రం టైటిల్ సరిగ్గా నాకే వర్తిసునందన్నారు. స్వప్న సినిమా బ్యానర్‌పై మొదటి సినిమాగా స్టూడెంట్ నెం1 చేశానని అన్నారు. కొంత గ్యాప్ తర్వాత స్వప్న, ప్రియాంక అమెరికా వెళ్లివచ్చారని ఆ తర్వాత ఈ బ్యానర్ బాధ్యతలను ఇచ్చానన్నారు.. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, రెండు కుటుంబాల మధ్య అద్భుతమైన కథ అన్నారు. నరేష్ నాకు తమ్ముడు లాంటి వాడని అన్నారు. తనతో కలిసి నటించటం మంచి అనుభూతి అన్నారు. ఈచిత్రాన్ని ఈ సమ్మర్‌లో బిగ్గెస్ట్ ఎట్రాక్షన్‌లో ఒకటిగా మే 18న విడుదల చేస్తున్నామని మేకర్స్ తెలిపారు.

# రాయ్‌లక్ష్మి 'జనతాబార్'



రాయ్‌లక్ష్మి ప్రధాన పాత్రలో రూపొందుతున్న చిత్రం జనతాబార్.. రమణ మొగిలి దర్శకుడు.. ఆశ్వర్థనారాయణ సమర్పణలో రోచి శ్రీ మూవీస్ సంస్థ పతాకంపై రమణ మొగిలి, తిరుపతి రెడ్డి బీరం ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాలు జరుపుకుం టోంది.. ఈచిత్రం ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను, మోషన్ పోస్టర్‌ను ప్రముఖ దర్శకుడు పరశురామ్ ఉగాది రోజున విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు.. కమర్షియల్ విలువలతో పాటు ఓ బర్నింగ్ ఇష్యూను డీల్ చేఉస్తూ రూపొందిన ఈచిత్రం విజయవంతం కావాలన్నారు. రాయ్‌లక్ష్మి కెరీర్‌లో ఇదొక డిఫరెంట్ మూవీ అన్నారు. ఆమె పాత్ర చిత్రానికి హైలెట్‌గా ఉంటుందన్నారు.. స్పోర్ట్స్‌ను కెరీర్‌పరంగా ఎంచుకున్న మహిళలపై ఆ స్పోర్ట్స్ ఉన్నతాధికారులు తమ అధికారాన్ని అడ్డుపెట్టుకుని చేస్తున్న సెక్సువల్ హరాస్‌మెంట్‌కు చరమగీతం పాడటానికి పోరాడిన ఓ మహిళ కథ అన్నారు.. పూర్తి కమర్షియల్ అంశాలతోపాటు సమాజానికి చక్కటి సందేశాన్ని జోడించి రూపొందించటం జరిగిందన్నారు. తప్పకుండా ఘన విజయం సాధిస్తుందనే నమ్మకం ఉందన్నారు. బాలీవుడ్ నటుడు శక్తికపూర్ ఈచిత్రం ద్వారా తెలుగు సినీ పరిశ్రమలోకి అడుగు పెడుతున్నారని అన్నారు.

## 'పరారీ' సాంగ్

శ్రీశంకర్ ఆర్ట్స్ బ్యానర్‌లో గాలి ప్రత్యూష సమర్పణలో యోగి శ్వర్, అతిధి జంటగా , సాయి శివాజీ దర్శకత్వంలో జివివి గిరి నిర్మించిన చిత్రం పరారీ.. ఈచిత్రం లోని ఏమో ఏమో పాటను ప్రముఖ నటి విజయ శాంతి విడుదల చేశారు.. యోగేశ్వర్ తొలి చిత్రమైనా డాన్స్ బాగా చేశాడని అన్నారు. మార్చి 30న గ్రాండ్‌గా రిలీజ్ అవుతుం దన్నారు.. కార్యక్రమం లో సంగీత దర్శకుడు మహిత్ నారా యణ్, హీరో యోగిశ్వర్, నిర్మాత జివివి గిరి తదితరులు మాట్లాడారు.




# పుత్తడి బొమ్మ.. కోవెల కొమ్మ..

అనుష్కశెట్టి, నవీన్ పోలిశెట్టి ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం మిస్ శెట్టి, మిస్టర్ పోలి శెట్టి.. మహేష్ కుమార్ దర్శకత్వం వహించారు. ఈచిత్రాన్ని యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై రూపొం దిస్తున్నారు.. ఉగాది పండుగ సందర్భంగా ఈచిత్రం నుంచి ఫస్ట్ లిరికల్ సాంగ్‌ను విడుదల చేశారు. రధన్ సంగీతం అందించారు.. అనంత్‌శ్రీరామ్ రాశారు. మానసి ఆలపించారు. పుత్తడి బొమ్మ కోవెల కొమ్మ.. అంటూ హీరోయిన్ క్యారెక్టర్‌ను తెలియజేసేలా ఉంది. ఈ వేసవి బరిలో తెలుగుతోపాటు తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో ఈచిత్రం విడుదల కానుంది.. త్వరలోనే రిలీజ్ డేట్‌ను ప్రకటించనున్నారు.



# 'రావణాసుర' నుంచి 'డిక్కా డిష్యూం'

రవితేజ తాజా చిత్రం రావణాసుర.. థ్రిల్లింగ్ ఎక్సయిటింగ్ టీజర్‌తో క్యూరి యాసిటీని పెంచింది. టీజర్ రవితేజను డిఫరెంట్ షేడ్స్‌లో ప్రెజెంట్ చేసింది.. సుధీర్ వర్మ దర్శకత్వం వహించిన ఈచిత్రం యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందు తోంది. హర్షవర్ధన్ రామేశ్వర్, భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు.. ఈచిత్రంలోని పాటలు ఇప్పటికే చార్ట్‌బస్టర్‌గా నిలిచాయి.. ఉగాది పండుగ సందర్భంగా ఈచిత్రం నుంచి మాస్ పార్టీ సాంగ్.. డిక్కా డిష్యూం.. పాటను విడుదల చేశారు. విన్నవెంటనే హై ఎనర్జీ ఇచ్చేలా మాస్ డ్యాన్సింగ్ పార్టీ నెంబర్‌గా రూపొందించారు.. రవితేజ మాస్ మూమెంట్స్ అదరి పోయేలా ఉన్నాయి. అభిషేక్ పిక్చర్స్, ఆర్‌టి టీమ్ వర్క్స్ బ్యానంస్‌పై అభిషేక్ నామా, రవితేజ నిర్మిస్తున్నారు. ఏప్రిల్ 7న సమ్మర్ స్పెషల్‌గా ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.



# నితిన్, రష్మిక మందన్న జంటగా కొత్త చిత్రం

వి ఎన్‌ఆర్‌టి, వెంకీ కుడుముల, నితిన్, రష్మిక మందన్న ఈ ముగ్గురి కాంబినేషన్‌లో వచ్చిన భీష్మ భారీ విజయం అందుకున్న సంగతి తెలిసిందే. ఉగాది సంరద్భంగా ఇదే కాంబినేషన్‌లో కొత్త చిత్రం ఒక ఫన్నీవీడియో ద్వారా అనౌన్స్ చేశారు.. వీడియోలో నితిన్, రష్మిక మందన్న, సంగీత దర్శకుడు జివి ప్రకాష్ దర్శకుడి కోసం ఎదురుచూస్తున్నారు. వెంకీ కుడుముల వచ్చి లేట్ అయ్యిందా? అని అడుగుతారు.. ముగ్గురు కలిసి బాగా అని చెప్పారు. స్క్రిప్టు కూడ బాగా వచ్చిందని వెంకీ చెప్పారు. భీష్మలాగా ఈచిత్రం కూడ వినోదాత్మకంగా ఉంటుందా అని అనగానే, ఇది వేరేగా ఉంటుందని చెప్పటం ఆసక్తికరంగా ఉంది.. మైత్రీ మూవీ మేకర్స్ భారీస్థాయిలో ఈచిత్రాన్ని నిర్మించనుంది.. మైత్రీ మూవీస్ ఈ ప్రాజెక్టులో చేరటంతో సినిమా స్కేల్ పెరిగిదంది.. అంతేకాదు క్రేజీ పాపులారిటీ సంపాదించుకుంది.. నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ ఈచిత్రానికి నిర్మాతలు.. మరిన్ని వివరాలను త్వరలోనే తెలియజేస్తామని పేర్కొన్నారు.



# 'రుద్రుడు' పాట విడుదల

నటుడు, కొరియోగ్రాఫర్, దర్శకుడు రాఘవ లారెన్స్ హీరోగా కతిరేశన్ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం రుద్రుడు.. పాన్‌ఇండియా విడుదలకు రెడీ అయ్యింది.. ప్రస్తుతం మేకర్స్ ప్రమోషన్స్ జోరును పెంచారు.. ఉగాది శుభాకాంక్షలు తెలుపుతూ ఈచిత్రం నుంచి భగ భగ రగలరా.. పాటను విడుదల చేశారు. జీవి ప్రకాష్ కుమార్ ఈ పాటను రుద్రుడు టైటిల్ పాత్రకు జస్టిఫికేషన్‌గా చాలా పవర్‌ఫుల్ గా కంపోజ్ చేశారు.. రామజోగయ్యశాస్త్రి సాహిత్యం అందించారు. లారెన్స్‌కు జోడీగా ప్రియా భవానీ శంకర్ హీరో యిన్‌గా నటిస్తోంది. శరత్‌కుమార్ కీలక పాత్రలో కన్పించనున్నారు.. ఫైవ్ స్టార్ క్రియేషన్స్ ఎల్‌ఎల్‌పి ఈచిత్రాన్ని నిర్మిస్తోంది.. కతి రేశన్ సమర్పకులుగా వ్యవహరిస్తున్నారు.. స్టార్ నిర్మాత ఠాగూర్ మధు పిక్సెల్ స్టూడియోస్ తెలుగు రాష్ట్రాలకు సంబంధించిన థియేట్రికల్ రైట్స్‌ను దక్కించుకుంది.. ఏప్రిల్ 14న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానుంది.



# వేలమంది మహిళలకు ఆర్థిక స్వావలంబన..



గ్రామీణ ప్రాంతాల్లో తనలాంటి మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యాన్ని కల్పించాలనుకున్నారామె. ఆ ప్రయత్నంలో మావొయిస్టుల నుంచి వచ్చిన బెదిరింపులనూ లెక్కచేయలేదు. ఈమె అందించిన చేయూతతో వేలమంది మహిళలు ఆర్థిక స్వావలంబన పొందారు. పల్లె గొంతుక అక్లిటుడు స్ఫూర్తి తెలుసుకుందాం.

చదువుకోవాలనే ఆసక్తి ఉన్నా అక్లీని చదివించే ఆర్థిక స్తోమత ఆమె తల్లిదండ్రులకు లేదు. ఝార్ఖండ్‌లోని ఈస్ట్ సింగభమ్ జిల్లాలో మావొయిస్టుల ప్రాంతంగా పేరుపొందిన గుడబంధా గ్రామానికి చెందిన కుటుంబంలో పుట్టారీమె. ఆరో తరగతి వరకు చదివాక ముసాబానితో వివాహమైంది. తీరా అత్తింటిలో ఆమెకు ఆదరణ దొరకలేదు. నిత్యం భర్త నుంచి వేధింపులను తట్టుకోలేకపోయారామె. ఆ వేదన భరించలేక, పుట్టింటికి చేరుకున్నారు.

**బెదిరింపులు...** 2012లో గుడబంధా గ్రామానికి ఠాగూరు సొసైటీ వచ్చింది. మహిళాసాధికారత కోసం కృషి చేసే దిశగా ఈ సొసైటీ స్థానిక మహిళలందరితో స్వయం సహాయక బృందాలను రూపొందించింది. ఆ సమయంలో మహిళలకు తన వంతు సేవలందించాలనుకున్నారు అక్లీ. 'ఆ సొసైటీ ద్వారా మహిళలకు చేయూతనివ్వాలనుకున్నా. వీరికందరికీ వ్యవసాయాన్ని ఉపాధిగా మార్చాలనిపించింది. అయితే స్థానికంగా నీటి ఎద్దడి అడ్డంకిగా ఉండడటంతో ఈ సమస్యకు పరిష్కారాన్ని అందించే ప్రయత్నాలు చేశా. అప్పుడే టాటాస్టీల్ ఫౌండేషన్, సిఐఎన్ఐ వంటి సంస్థలు ముందుకొచ్చి నిధులు అందించాయి. చెరువులు తవ్వించడానికి నిధులు సమకూరడంతో 2013లో 'ఏక్తా మహిళా సమితి' ట్రస్టు ప్రారంభించాం. మహిళలందరినీ ఇందులో భాగస్వాములను చేసి, చెరువుల తవ్వకాన్ని మొదలుపెట్టాం. అప్పుడే మావొయిస్టుల నుంచి బెదిరింపులొచ్చాయి. మహిళలతో వ్యవసాయం చేయించొద్దని, ఆ పనులు ఆపకపోతే చంపేస్తామని ఊరంతా పోస్టర్లు అంటించారు. అంతేకాదు, స్థానికులు మహిళలు వ్యవసాయం చేయడంపై తీవ్ర వ్యతిరేకత ప్రదర్శించారు. దీన్ని ఛాలెంజ్‌గా తీసుకొన్నా. మహిళల్లో అవగాహన కలిగించా. చెరువుల తవ్వకం నుంచి వ్యవసాయం వరకు ప్రతి మహిళ ముందుకొచ్చేలా ప్రోత్సాహాన్ని అందించా. అందరం కలిసి 100 చెరువులు తవ్వాం. మట్టి, చెత్తతో పూడిపోయిన 1.159 చెరువులను పునరుద్ధరించాం. దాంతో వ్యవసాయానికి మార్గం సుగమమైంది. ఆ తర్వాత రెండువేలమందికిపైగా స్థానిక గ్రామీణ మహిళలు రైతులుగా మారారు. వ్యవసాయాన్ని జీవనోపాధిగా మార్చుకుని నెలకు తలా రూ.25వేలు ఆదాయాన్ని అందుకుంటున్నారు' అంటున్నారీమె.

**పురస్కారాలెన్నో...** వ్యసాయంతోపాటు చేపలు, బాతుల పెంపకంపై మహిళలకు శిక్షణ అందేలా చేశారు. అక్లీ. 1,152 మంది వీటిద్వారా ఉపాధిని పొందుతున్నారు. మావొయిస్టుల బెదిరింపులకు లొంగకుండా మహిళాసాధికారతే లక్ష్యంగా ముందడుగు వేశానంటారీమె. ఈమె అందించిన చేయూతతో ఇప్పుడిక్కడ 120 గ్రామాల మహిళలు ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సాధించారు. వీరంతా వ్యవసాయంలో భాగంగా పండ్లు, కూరగాయలూ పండిస్తున్నారు. అక్లీ సేవలకుగాను సోషల్, విమెన్ ఆంత్రప్రెన్యూరల్ ఫార్మర్ అవార్డులు, వాటర్ ఛాంపియన్ అవార్డు సహా నాబార్డు నుంచీ పురస్కారాలెన్నో వరించాయి.

# మేకప్ కిట్.. పొందికగా !



చాలామంది మేకప్ వేసుకోవడంపై పెట్టి శ్రద్ధ.. మేకప్ కిట్‌ని నీట్‌గా సర్దుకోవడంపై పెట్టరు. సమయం లేదనో, రోజూ ఏం సర్దుతామన్న బద్ధకంతోనో.. వాటిని డ్రస్సింగ్ టేబుల్ ర్యాక్‌లో అలాగే పడేస్తుంటారు. దీంతో కిట్ చిందరవందరగా కనిపించడం తోపాటు ఆయా మేకప్ వస్తువులు సమయానికి దొరకవు. పైగా కిట్ శుభ్రంగా లేకపోతే దాని ప్రభావం చర్మ ఆరోగ్యంపై పడుతుంది. ఇలా జరగకూడదంటే. మేకప్ కిట్/మేకప్ సామగ్రిని భద్రపరచుకునే ర్యాక్‌ను పొందికగా సర్దుకోవడం మంచి దంటున్నారు నిపుణులు. మరి, అదెలాగో తెలుసుకుందాం రండి.

- చలామంది మేకప్ సామగ్రిని డ్రస్సింగ్ టేబుల్ ర్యాక్‌లో లేదంటే ఓ ప్లాస్టిక్ పౌచ్‌లో అలా పడేస్తుంటారు. దీనివల్ల ర్యాక్ చిందరవందరగా కనిపిస్తుంది. ఇలా జరగకుండా ఉండాలంటే అదే ర్యాక్‌లో ఓ అక్రిలిక్ మేకప్ డ్రాయర్ ఆర్గనూజర్‌ను ఏర్పాటు చేసుకోండి. అందులో బ్రష్‌లు, పౌడర్లు, క్రీమ్‌లు, ఐబ్రో పెన్సిల్స్-లిప్‌స్టిక్.. వంటివి వేటికవే విడివిడిగా అమర్చుకుంటే ర్యాక్ నీట్‌గా కనిపిస్తుంది.
- చాలావరకు మేకప్ వస్తువుల గడువు తేదీ ఏడాదిపాటు ఉంటుంది. మరికొన్ని మూడు నాలుగు నెలల్లో ఎక్స్‌పైరీ అయిపోతాయి. ఇలా గడువు తేదీ ముగిసిన వస్తువుల్ని బయట పడేయకుండా.. కొత్తగా తెచ్చిన వస్తువుల్నీ ఇదే కిట్‌లో కలిపేస్తుంటారు చాలామంది. దీనివల్ల కిట్‌లో సామగ్రి పెరిగిపోయి చిందరవందరగా కనిపిస్తుంది. కాబట్టి కొత్తవి కొనగానే మిగిలిపోయిన మేకప్ వస్తువుల్ని కిట్‌లో నుంచి తొలగించడం మంచిది.
- కొంతమంది హడావిడిలో మేకప్ వస్తువుల్ని వాడుకున్నాక వాటిపై మూత పెట్టకుండానే ర్యాక్‌లో పడేస్తుంటారు. దీనివల్ల వాటి అవశేషాలు ఇతర సామగ్రికి అంటుకొని ర్యాక్ అంతా చిందరవందరగా కనిపిస్తుంది. పైగా ఆయా వస్తువులు ఇలా బయటికి ఎక్స్‌పోజ్ అవడం వల్ల వాతావరణంలోని తేమ వాటిపైకి చేరి బ్యాక్టీరియా, ఇతర క్రిములూ వృద్ధి చెందే ప్రమాదం ఉంటుంది. కాబట్టి ప్రతి మేకప్ వస్తువుపై ఎప్పుడూ మూత పెట్టే ఉంచడం మంచిది.
- మేకప్ బ్రష్‌లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయకపోవడం వల్ల కూడా కిట్ చిందరవందరగా, అపరిశుభ్రంగా మారిపోతుంది. వాటికి అంటుకున్న అవశేషాలే ఇందుకు కారణం. పైగా దీనివల్ల చర్మ ఆరోగ్యం కూడా దెబ్బతింటుంది. కాబట్టి వారానికోసారి లేదంటే పదిహేను రోజులకోసారి ఆయా బ్రష్‌లను శుభ్రం చేసుకోవడం తప్పనిసరి.
- కంటి మూలలు, ముక్కు దగ్గర.. ఇలాంటి ప్రదేశాల్లో మేకప్ పరచుకునేలా చేయడానికి ఇయర్ బడ్స్ వాడడం సహజమే. కొంతమంది ఉపయోగించిన బడ్స్ కూడా కిట్‌లోనే పడేస్తుంటారు. నిజానికి ఒకసారి ఉపయోగించింది మళ్లీ వాడకపోవడం మంచిది. తద్వారా కిట్ కూడా చిందరవందరగా మారకుండా ఉంటుంది.
- అన్ని మేకప్ వస్తువుల్ని రోజూ ఉపయోగించచ్చు. ఉపయోగించకపోవచ్చు. కానీ రోజు మేకప్ వేసుకునే వారు మాయిశ్చరైజర్, కన్సీలర్, లిప్‌స్టిక్, ఐలైనర్, ఇలాంటి ప్రాథమిక వస్తువుల్ని మాత్రం వాడుతుంటారు. కాబట్టి ఇలాంటి వస్తువుల్ని కిట్‌లో ముందు వరుసలో అమర్చుకోవాలి. వెనకవైపు ఎక్కువగా వాడనివి. సర్దుకుంటే ర్యాక్ నీట్‌గా ఉంటుంది.
- మేకప్ అంటే స్కిన్ కేరే కాదు. హెయిర్ కేర్‌కు సంబంధించిన ఉత్పత్తులు, టూల్స్ కూడా ఉంటాయి. వాటిని చర్మ సంబంధిత ఉత్పత్తులతో పాటుగా కాకుండా.. విడిగా అమర్చుకోవడం మంచిది. ఒకే కిట్‌లో పెట్టుకోవాలనుకుంటే.. రెండింటి మధ్య పార్టిషన్ ఉండేలా డ్రాయర్ ఆర్గనైజర్‌ను ఏర్పాటుచేసుకుంటే చూడ్డానికి నీట్‌గా ఉంటుంది. వాడుకోవడానికి వీలుగానూ ఉంటుంది.

# అందమైన తావీజ్ స్టైలు









నేటితరం అభిరుచుల్ని ఆకళింపు చేసుకోవడం మాటేం కాదు. దుస్తులైనా, నగలైనా వైవిధ్యంగా కనిపించాలనుకునే వీరిని ఆకట్టుకోవడానికి డిజైనర్లు ఎప్పటికప్పుడు ప్రయోగాలెన్నో చేస్తుంటారు. అలా ఇప్పుడు యువత మనసు దోచుకుంటున్నాయి తావీజ్ పెండెంట్ డిజైన్లు. వినడానికి కాస్త ఆశ్చర్యంగానే ఉన్నా.. బంగారం, కుందన్లూ, నవరత్నాలూ పొదిగిన ఇవి గొలుసుల్లో, హారాల్లో, నల్లపూసల్లో అందంగా అమరిపోతున్నాయి. ఓసారి మీరూ చూసేయండి.

















# అందంలో ఐ క్రీమ్



అందంలో కళ్లదీ ప్రధాన పాత్రే. అందుకే స్కిన్ కేర్ రొటీన్‌లో ఐ క్రీమ్ కూడా తప్పనిసరి అయ్యింది.

**మరి అది మీ అవసరాలకు తగినదేనా? సరిచూసుకోండి.**

- కళ్ల కింద నల్లని వలయాలు.. మనలో చాలామంది సమస్యే. లేత రంగు చర్మం ఉన్నవారికి ఇది మరీ ఎక్కువగా కనిపిస్తుంటుంది. నిద్రలేమి, కొన్ని రకాల అలర్జీలు ఇందుకు ప్రధాన కారణాలు. దీనికి కెఫిన్, విటమిన్ సి గుణాలున్న వాటిని ఎంచుకోవాలి. కెఫిన్ కళ్లకింది రక్తనాళాల వాపును తగ్గిస్తే.. విటమిన్ సి మెరుపును అందిస్తుంది.
- అలసిపోవడం, గంటల తరబడి నీరు తాగకపోవడం వంటివి కళ్లు ఉబ్బినట్లుగా చేస్తాయి. ఇలాంటివాళ్ల యాంటీ ఆక్సిడెంట్లు ఉండే వాటిని ఎంచుకోవడం మంచిది. గట్టి క్రీమ్ తరహావి కాకుండా జెల్ లేదా నీటి ఆధారిత మైన వాటిని ఎంచు కోవాలి. మసాజర్‌ను వాడితే ఇంకా మంచిది.
- కళ్లకింద ఎర్రబడటం, చిన్న దద్దుర్లు వంటివి అక్కడి చర్మం పొడిబారడం కారణంగా వస్తాయి. నూనె గ్రంథులు కుచించుకుపోవడం వల్ల ఇలా అవుతుంది. గ్లిజరిన్, హ్యాలురోనిక్ ఆసిడ్ ఉన్నవాటిని ఎంచుకోవాలి. ఇవి ఆ సున్నిత చర్మానికి కావాల్సిన తేమను అందిస్తాయి.
- ముఖంపై ముడతలు ముందు కనిపించేది కళ్ల దగ్గరే! మన ముఖకవళికలు, ఎండ ప్రభావం, కొల్లాజెన్ తగ్గడం.. ఇలా దీనికి బోలెడు కారణాలున్నాయి. పరిష్కారంగా రెటినాల్ ఉన్నవి ఎంచుకుంటే సరి. ఇది కొత్త చర్మ కణాల ఉత్పత్తిని ప్రోత్సహిస్తుంది.

# సోంప్ షర్బత్



వేసవి తాపం నుంచి ఉప శమనం పొందేందుకు మజ్జిగ, నిమ్మరసం తాగుతాం. ఒకంటికి చల్లదనన్ని అందించే సోంప్ షెర్బత్ మలినాలను కూడా తొలగిస్తుంది. ఈ స్పెషల్ షెర్బత్ తయారీని న్యూట్రిషనిస్ట్ మున్మున్ గనేరివాల్ వివరిస్తున్నారిలా..

**కావలసినవి:** సోంప్ గింజలు - పావు కప్పు, నల్లని ఎండుద్రాక్ష-టేబుల్ స్పూన్, వైట్‌రాక్ షుగర్-రెండు టేబుల్ స్పూన్లు. నీళ్ల - రెండు కప్పులు (కావాలనుకుంటే నిమ్మరసం- టేబుల్‌స్పూన్).

**తయారీ విధానం :** ముందుగా సోంప్ గింజలు మెత్తని పొడిలా చేసుకోవాలి. సోంప్ పొడిని రెండు లేదా మూడు గంటలు నీటిలో నానబెట్టాలి. నల్లఎండుద్రాక్షను విడిగా నీటిలో రెండు గంటలు నానబెట్టాలి. ఇప్పుడు వైట్‌రాక్ షగర్‌ను మిక్సీలో పొడి చేసుకోవాలి. సోంప్ పొడి బాగా నానిన తరువాత నీటిని ఒక పాత్రలోకి వడబోయాలి. నాన బెట్టిన నల్ల ఎండు ద్రాక్షను మిక్సీ పట్టి, సోంప్ నీళ్లన్న పాత్రలో వేయాలి. ఇప్పుడు చక్కెర పొడి వేసి బాగా కలిఇతే టస్టీసోంప్ షెర్బత్ రెడీ. చుక్క నిమ్మరసం కలిపి కూడా తాగొచ్చు.

**చెలి చిట్కా**

బఠాణీన్ని ఉడికించేటపుడు చిటికెడు వంట సోడా కలిపితే నీరు పొంగదు. అవీ త్వరగా ఉడుకుతాయి.

# మోసగానికి విడాకులిస్తే తప్పలేదు!

నేను ఒక పేదింటి అమ్మాయిని. ఒక మోసగాడిని ప్రేమించి పెళ్ళాడాను. ఇదివరకే పెళ్లయి, పిల్లలు కూడ ఉన్న అతను నమ్మించాడు. నావెంట తిరిగాడు. అడుగడుగునా సేవలు చేస్తూ ప్రేమను నటించాడు. ప్రతి ప్రేమ పవిత్రమని నమ్మాను. నా కంటే పదేళ్ళ వయస్సు ఎక్కువ అయినా ప్రేమ ముందు తలవంచాను. తాలికట్టించుకుని కాపురానికి వెళ్లాను. ఏడాది తరువాత అతని అసలు రూపం బయటపడింది. నన్ను కేవలం అతని వృద్ధతల్లిదండ్రుల సేవ చేసేందుకే పెళ్ళాడారని అర్థం అయింది. తన భార్య పిల్లలను బాగా చూసుకుంటున్నాడు. నన్ను ఒక కట్టు బానిసగా మార్చారు. ఇప్పుడు ఆ మోసగాన్ని వదిలించుకోవాలా? తాళికి విలువ ఇచ్చి వివాహబంధాన్ని కొనసాగించాలా? అన్నది తేల్చుకోవలేకపోతున్నాను. అయ్యిందేదో అయ్యింది సర్దుకుని సంసారం చేయమనేవారు కొందరు. జీవిత కాలం మోసగాడిని భరించవలసిన పనిలేదనే వారు మరికొందరు. ఒక జీవితానికి ఒకడే భర్త అంటూ సాంప్రదాయవాదులు హితవు చెపుతున్నారు. మగాడికి వర్తించని సూత్రం ఆడవారికి మాత్రం ఎందుకని ఆధునిక వాదులు అంటున్నారు. ఈ నేపథ్యంలో మానసిక సంఘర్షణకు గురవుతున్నాను. మోసం చేసి పెళ్ళాడిన భర్తను వదిలేయాలా? క్షమించి, సర్దుకుని అతని కోసం జీవితాన్ని త్యాగం చేయాలా అన్న డోలాయమాన స్థితిలో ఉన్నాను. మాది ఒక పల్లెటూరు. మా అమ్మ, నాన్నలు కూలి నాలీ చేసి, పాలు పిడకలు అమ్మి జీవితం సాగిస్తున్నారు. నేను, మా తమ్ముడు ఇద్దరమే సంతానం. మా తమ్ముడు ప్రభుత్వ కళాశాలలో ఇంటర్ చదువుతున్నాడు. నేను ప్రభుత్వ కళాశాలలో డిగ్రీపూర్తి చేశాను. మా తల్లిదండ్రులు పేదవారైనప్పటికి ఉన్నంతలో కష్టపడి మమ్ముల్ని ప్రభుత్వ బడులు కళాశాలల్లో చదివించారు. ప్రభుత్వం ఇచ్చే స్కాలర్‌షిప్పుతో, ప్రభుత్వ హాస్టల్లో ఉండి చదువుకుంటున్నాము. నేను డిగ్రీ ఆఖరు సంవత్సరం చదువుతున్నప్పుడు ఒక వ్యక్తి పరిచయం అయ్యాడు. అతను బి.టెక్ చదివి ఒక ప్రైవేటు కంపెనీలో పని చేస్తున్నాడు. ఒక రోజు అనుకోకుండా సినిమా థియేటర్ వద్ద పరిచయం అయ్యాడు. నేను నా సేహితురాళ్లు కలిసి, ఇంటర్‌వెల్ సమయంలో కూల్‌డ్రింక్స్ తాగుతున్న సమయంలో అతని పర్సు జారి కిందపడిపోయింది. అతను చూడకుండా వెళ్లి పోవడం గమనించిన నేను పర్సుతీసి, ఆయనను పిలిచి చేతికి అందించాను. ఆయన కృతజ్ఞతలు చెప్పి, నన్ను పొగిడి ఫోన్ నెంబర్ తీసుకున్నాడు. అలా జరిగిన పరిచయం ప్రేమగా మారిపెళ్ళికి దారి తీసింది. ఆయన నా కంటే పదేళ్ళు పెద్దవాడు అయినా చదువు ఉద్యోగం ఉంది, పైగా ప్రేమించాడు. ఇవన్నీ చెప్పి మా అమ్మనాన్నను ఒప్పించాను. నా కోసం అప్పుడప్పుడు కొనిపెట్టిన పదితులాల బంగారునగలు, ఉన్న ఇంటిస్థలం అమ్మగా వచ్చిన పదిలక్షల రూపాయలు ఇచ్చి నిరాడంబరంగా పెళ్ళి చేశారు. ఆయన పెళ్లయిన తరువాత నన్ను తీసుకెళ్ళి తన తల్లిదండ్రులతోపాటు పల్లెలో పెట్టారు. వారుకూడ మధ్యతరగతి వారు కావడంతో నేను సులభంగా కలిసిపోయాను. వారిలోనే మా తల్లిదండ్రులను చూసుకుంటుసేవలు చేస్తున్నాను. ఆయన పట్నంలో ఉద్యోగం చేస్తున్నందున, వారం వారం ఇక్కడికి వచ్చి ఒక రోజు ఉండి వెళ్తుంటారు. పెళ్లయి ఏడాది అయినా నేను గర్భందాల్చకపోవడంతో మా అమ్మకు అనుమానం వచ్చి ఆరాతీసింది. తీగలాగితే డొంకకదిలింది. ఆయనకు ఇదివరకే పెళ్లయి ఇద్దరు పిల్లలు ఉన్నారని తెలిసింది. ఆయన పిల్లలు పుట్టకుండా జాగ్రత్త పడుతున్నారని అర్థమయ్యింది. నిలదీస్తే కాకమ్మ కబుర్లు చెపుతున్నాడు. తన తల్లిదండ్రులకు సేవ చేసేందుకే పేదదాన్నయిన నన్ను పెళ్లి చేసుకున్నాడని అర్థం అయ్యింది. నన్ను మోసం చేసిరెండవపెళ్లి చేసుకున్న అతనిపై క్రిమినల్ కేసుపెట్టి, విడాకులు పొందాలని భావిస్తున్నాను. అయితే పేదవారి కోపం పెదవికి చేటు అన్నట్టు కేసులు, కోర్టులు వద్దని, కర్మఫలం అనుకుని కాపురం చేయమంటున్నారు. నా మనసు మాత్రం విడాకులు తీసుకుందామన్న భావనతోనే ఉన్నాను. ఏది మంచిదో సలహా ఇవ్వగలరు.

- ఒక సోదరి, కదిరి



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు



అమ్మా మీ సమస్య అర్థం అయింది. భారతీయ సమాజంలో వివాహ బంధం అత్యంత పవిత్రమైనది. ప్రాణంకంటే శీలం ప్రధామని భావిస్తారు. ఇందులో ఎలాంటి సందేహానికి తావు లేదు. అయితే సామాజిక ధర్మాలు, చట్టాల పరిధిలో మోసం, అన్యాయం, అక్రమాలను ఎదిరించడంలో యే బంధమూ అడ్డురాకుండదని విజ్ఞులు చెపుతారు. సత్యహరిశ్చంద్రుడు వృత్తి ధర్మం కోసం స్వంతకొడుకుని శవదహనం కోసం భార్య తాళి అడిగాడు. అంటే ఇక్కడ అన్ని బంధాలకంటే ధర్మం, చట్టం ఉన్నతమైనవని అర్థం చేసుకోవాలి. కాబట్టి ప్రేమ నటించి మోసం చేసి పెళ్ళాడిన భర్తను క్షమించవలసిన అవసరం లేదని చట్టం చెపుతుంది. సమాజంలో ఉన్న కొన్ని సెంటిమెట్లు ధర్మంగా మారి భర్తను క్షమించమంటాయి. అయితే అన్నింటికంటే స్వధర్మం గొప్పదని విజ్ఞులు చెపుతారు. కాబట్టి మీరు భావిస్తున్నట్టు అతనిపై క్రిమినల్ కేసుపెట్టి, కోర్టు ద్వారా విడాకులు పొందడంలో తప్పులేదు. మీ జీవితం మీ ఇష్టం కాబట్టి నిర్ణయం మీదే. ఇవన్నీ జరగడానికి సంవత్సరాలు పడుతాయి. కాబట్టి మధ్యవర్తుల ద్వారా పరస్పర అంగీకారంతో విడాకులు పొందే అవకాశాలను పరిశీలించండి. చట్ట ప్రకారం మీ పెళ్ళి చెల్లదు. అయినా తీర్పు రావడానికి సంవత్సరాలు పడుతుంది. కాబట్టి యేది మంచిదో మీరే నిర్ణయించుకోండి.

వ్యధ

# కనుమరుగైన బ్లాకుల తయారీ

ఆధ్యాత్మికం



సాయిబాబా తన సేవకు వేర్వేరు వ్యక్తులను వేర్వేరు విధాలుగా చేసుకోనిస్తాడు. వారు ఆ సేవలో నిష్ణాతులుగా ఉంటారు. ఉదాహరణకు దాసగణు తన హరికథా పటిమతో ఎందరెందరిలోనో అధ్యాత్మిక చింతనను రేకెత్తించి, సాయి బాబాను సజీవ యోగిగా మహారాష్ట్రులకు తెలిపాడు. హేమాడ్ పంత్ చేత మరో గురుచరిత్రను సాయి పరంగా వ్రాయించుకున్నాడు. ఈ ఇద్దరి సేవకుల పేర్లు సాయి భక్తులకు తెలుస్తాయి. కొన్ని సందర్భాలలో సేవ చేసే వ్యక్తి పేరు తెలియదు. పనికట్టుకు తెలుసుకుంటే తప్ప. అటువంటి కోవకే చెందిన వ్యక్తి డి.డి. నెరాయ్. సాయినాథ్ సంబంధిత కొన్ని చిత్రాలను నిశితంగా పతరిశీలిస్తే తప్ప డి.డి.నెరాయ్ పేరు తెలియదు. పుస్తకాలలో ముద్రించాలన్నా, ఫొటోలుగా రావాలన్నా మొదటగా బ్లాకు రూపంలో ఆ చిత్రం వచ్చి తీరాలి ఆ రోజుల్లో. ఆనాడు ఆయన బ్లాకు రూపంలో సాయి చిత్రాలను అనేకం వ్యాప్తి లోనికి తెచ్చారు. బ్లాకు తయారికి డి.డి. నెరాయ్ కంపెనీని పెట్టుకున్నాడు. ఆయన ద్వారా వ్యాప్తిలోకి వచ్చిన చిత్రాలు అనేకంగా ఉన్నాయి. ఉదాహరణగా: సాయి బాబా రాతి బండపై ఆశీనుడైన చిత్రానికి ఆయన బ్లాకు తయారు చేసాడు. ఆ ఫొటో మన మనోవీధులనుండి చెదరదు. అటువంటివి ఇంకా అనేకం ఉన్నాయి. ఆయన ఫిబ్రవరి 28, 1901లో జన్మించారు. ఆయన తన తండ్రి నుండి వృత్తిని చేపట్టారు. ఆ వృత్తి వారికి కులవృత్తి అయింది. అఖండమైన పేరు తెచ్చి పెట్టింది. డి.డి. నెరాయ్ బ్లాక్‌ల తయారీలో నిపుణతకు జర్మనీ వెళ్ళారు. హాంబర్గులో బంగారు పతకాన్ని పొందారు. ఆయన కేవలం షిరిడీ సాయి సంస్థానానికే సాయి బాబా చిత్రపు బ్లాక్ మేకర్‌గా పని చేయలేదు. ఇతర సాయి సంస్థలకు కూడా సాయి నాథుని బ్లాక్‌లు తయారు చేసి ఇచ్చారు. ఆయన అంతగా చదువు కోకపోయినా చేపట్టిన వృత్తియే తన సాధనంగా మలచుకున్న మహనీయుడు. ఫిబ్రవరి 28 రోజ 8ఉ ఆయన చిత్రాలను చూచి సాయి సేవలో ఎంతటి ప్రజ్ఞ పొందాడో మనం గ్రహిద్దాం. అటువంటి లలిత కళను మనకు కూడా ఇవ్వాలని, దానిని సాయి పరంగా వాడుకోనిమ్మని సాయిని ప్రార్థిద్దాం.!

- యం.పి.సాయినాథ్

ఆట




# అరుదైన రికార్డుకు చేరువగా కోహ్లీ,రోహిత్

**చెన్నై:** భారత్ ఆస్ట్రేలియాలమధ్య సిరీస్‌ను డిసైడ్‌చేసే మ్యాచ్‌లో కోహ్లీ రోహిత్‌శర్మలను ప్రపంచ రికార్డులు ఊరిస్తున్నాయి. ఇద్దరూ కలిసి మరో రెండుపరుగులుచేస్తే వన్డేల్లో అత్యంత వేగంగా 5000 పరుగులుచేసిన జంటగా నిలుస్తారు. వన్డేల్లో 85 ఇన్నింగ్స్ ఆడిన రోహిత్‌కోహ్లీ జంట 4998 పరుగులుచేసింది. ఇక మూడో వన్డేలో మరో రెండుపరుగులు జోడిస్తే అత్యంత వేగంగా ఐదువేలపరుగులుచేసిన జంటగా రికార్డు సృష్టిస్తారు. ఇప్పటివరకూ ఈ రికార్డు వెస్టిండీస్ జటం గ్రీనిడ్స్ డెస్మంట్ హేన్స్‌పేరిట ఉంది. వీరు మొత్తం 97 ఇన్నింగ్స్‌లో ఈమైలురాయి చేరుకున్నారు.

ఆ తర్వాత ఆస్ట్రేలియా జంట మాథ్యూ హెడెన్‌గిల్‌క్రిస్ట్ 104 ఇన్నింగ్స్‌లోసాధించాడు. ఇక ఈ జాబితాలో నాలుగువేలకంటే ఎక్కువపరుగులు చేసినవారు 60 కంటే ఎక్కువ సగటు ఉన్న ఏకైక జంట రోహిత్ కోహ్లీయే కావడం విశేషం. ఇక వన్డేక్రికెట్‌లో ఎక్కువపరుగులు భాగస్వామ్యాన్ని నిర్మించిన ఈజంట జాబితాలో రోహిత్‌కోహ్లీలు 8వ స్థానంలో ఉన్నారు. ఈ జాబితాలో సచిన్ గంగూలీలు 8227 పరుగులతో ఫస్ట్‌ప్లేస్‌లో ఉన్నారు. కాగా చెన్నై చేపాక్‌స్టేడియంలో జరుగుతున్న మూడో వన్డేలో భారత్ సిరీస్ కైవసం కోసం కృషిచేస్తుంటే అదే అక్కసుతో ఆస్ట్రేలియా కూడా విజృంభిస్తోంది. 269 పరుగులకే ఆలౌట్ అయిన ఆస్ట్రేలియా జట్టు అనంతరం భారత్ 50 ఓవర్ల మ్యాచ్‌లో పరుగులను మరింతగాపెంచుకునేదిశగా పట్టుదలతో ఆడుతోంది.




# ప్రపంచ బాక్సింగ్‌లో నీతూ ఘంగాన్ దూకుడు!

**న్యూఢిల్లీ:** మహిళల బాక్సింగ్ ప్రపంచ ఛాంపియన్‌షిప్స్‌లో భారత్‌కు తొలిపతకం ఖాయం అయింది కామన్వెల్త్‌గేమ్స్ చాంపియన్ బాక్సర్ నీతూ ఘంగాన్ 48 కిలోల విభాగంలో పతకం ఖరారుచేసింది. బుధవారం జరిగిన క్వార్టర్‌ఫైనల్ బౌట్‌లో జపాన్‌కు చెందిన మడోకా వాడాను మట్టికరిపించిన నీతూ సెమిఫైనల్‌కు అర్హతసాధించి భారత్‌కు కనీసం కాంస్యపతకం ఖరారుచేసింది.

తొలిరౌండ్‌నుంచే దూకుడుగా ఆడి ప్రత్యర్థిపై పంచ్‌ల వర్షం కురిపించడంతో రెండో రౌండ్‌లోనే రిఫరీ బౌట్‌ను నిలిపివేసి రిఫరీ స్టాప్స్ కాంటెస్ట్‌ద్వారా నీతూను విజేతగా ప్రకటించాడు. ఈ పోటీల్లో నీతూ ఆర్‌ఎస్‌సి ద్వారానే మూడు బౌట్‌లలో విజయంసాధించింది.

మరోవైపు ఈరోజు బౌట్‌లలో మరో ఏడుగురు భారత బాక్సలర్లు తమ అదృష్టంపరీక్షించుకుంటున్నారు. 50 కిలోల విభాగంలో నిఖత్ జరీన్, 52 కేజీల్లో సాక్షి చౌదరి, 57 కిల్లో మనీషా మౌన్, 60 కిల్లో జైస్మిన్ లంబోరియా 75 కిల్లో లవ్లీనా బోర్గోహైన్, 81 కిల్లో సావిటీ బూరాలు క్వార్టర్‌ఫైనల్స్‌కు చేరారు.

# పోలీస్ గెటప్‌లో శిఖర్‌ధావన్



**ముంబయి:** టీమిండియా బ్యాటర్ శిఖర్‌ధావన్‌కు ప్రత్యేక ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. ఫామ్ కోల్పోయిన విమర్శలు ఎదురయినపుడల్లా తనదైన శైలిలో చెలరేగి మీసం మెలేసే ఈ క్రికెటర్‌కు ఎంతోమంది ఫాన్స్ ఉన్నారు. ఐపిఎల్ టోర్నీలో సత్తాచాటేందుకు నెట్‌లో చెమటోడుతున్న ఈ క్రికెటర్ ఉన్నట్టుండి నెట్‌లో వైరల్ అయ్యాడు. పోలీస్ గెటప్‌లో క్రికెట్‌కెరీర్‌వదిలేసి నటనవైపు వెళ్లాడా అన్నట్లు ఈ ఫోటోలు దర్శనమిచ్చాయి. హిందీ సీరియల్ కుండలి భాగ్యలో పోలీస్ అధికారి పాత్రలో శిఖర్‌ధావన్‌కనిపిస్తున్నట్లు నెట్‌లో వైరల్ అయింది. ఈసీరియల్ నటులతో కలిసి ఉన్న ఫోటోలు కూడా సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి. శిఖర్‌పోలీస్ గెటప్ వేసింది సీరియల్‌కోసం కాదని తర్వాత తెలిసింది. కుండలిభాగ్య సీరియల్‌కోసం తాము షూటింగ్‌లో ఉన్న స్టూడియోలో మరో షూట్ కోసం శిఖర్‌వచ్చాడని సీరియల్‌నటుడు అభిషేక్ తెలిపారు. మేం మా షోకోసం షూటింగ్‌చేస్తున్నామని, అదే స్టూడియోలో క్రికెటర్‌శిఖర్‌ధావన్ మరో షూట్‌లో ఉన్నారని, అయిన తర్వాత మేం సెట్‌లోకలిసామని, శిఖర్ 19 ఏళ్లప్పటినుంచే నాకు తెలుసునని నాకు సీనియర్ అని క్రికెట్ ఆడుతున్నప్పటినుంచి తెలుసని ఆరోజు అంజుమ్‌కూడా శిఖర్‌ను కలవాలని కోరితే నేనే పరిచయం చేసానని, దీనితో వారు ఫోటోలు తీసుకున్నట్లు తెలిపాడు. అంతేకానీ శిఖర్ మా షోలో భాగం కాలేదన్నాడు. అయితే ఈరూమర్స్ కారణంగా ఏక్తాకపూర్ కుండలిభాగ్య సీరియల్‌కు మరింత పాపులారిటీ వచ్చేసింది.




# ఇంపాక్ట్‌ప్లేయర్‌తో ఫ్రాంచైజీలకు ఎంతోమేలు!

## ఐపిఎల్‌లో బిసిసిఐ అమలుకు తెస్తున్న కొత్తరూల్స్

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023 ప్రారంభానికి ముందే కొత్త నిబంధనలు తెస్తున్న బిసిసిఐ ఇపుడు కొత్తగా వచ్చిన ఇంపాక్ట్‌ప్లేయర్ నిబంధనను కొంత సడలించింది. టాస్ వేసిన తర్వాతనే ఇంపాక్ట్ ప్లేయర్ వివరాలను ప్రకటించే వెసులుబాటు ఇచ్చింది. టాస్‌తో గెలుపు ఓటముల ఆధారంగా ఫ్రాంచైజీలు అత్యుత్తమజట్టును ఎంపికచేసుకోవచ్చు. ఇంపాక్ట్‌ప్లేయర్‌ఐు ఎంచుకునే పరంగా ఈకొత్తరూల్ ఎంతో ఉపకరిస్తుందని ఫ్రాంచైజీలు భావిస్తున్నాయి. తొలుత బ్యాటింగ్ చేయాల్సి వస్తే ఓజట్టును అదే తొలుత బౌలింగ్‌చేయాల్సివస్తే మరో జట్టును ఎంచుకునే అవకాశం ఫ్రాంచైజీలకు దక్కుతుంది. గత సీజన్‌వరకూ కెప్టెన్లు టాస్‌కుముందే తుదిజట్లు, ఇంపాక్ట్‌ప్లేయర్‌లను వెల్లడించేవారు. ఇలా చేయడంవల్ల ఫ్రాంచైజీలకు తుదిజట్టు ఎంపిక పరంగా కొంత అసంతృప్తి ఉండేది. కొత్త నిబంధనను దక్షిణాఫ్రికా టి20 లీగ్‌లో అమలుచేసారని, ఫ్రాంచైజీలు టాస్‌తర్వాత తుదిజట్టును ముందు టీమ్‌షీట్‌పై 13 మంది ప్లేయర్ల వివరాలను ఉంచాలి. ఈ జాబితానుంచే 11 మంది ప్లేయర్లు, ఇంపాక్ట్ ప్లేయర్‌ను ఎంచుకోవాలి. అలాగే ఖచ్చితమైన సమయ వ్యవధిలో బౌలర్‌ఓవర్‌పూర్తిచేయకపోతే ఓవర్‌రేట్ పెనాల్టీ ఉంటుంది. ఓవర్‌రేట్‌పెనాల్టీపడితే 30 గజాల సర్కిల్ వెలుపల నలుగురు ఫీల్డర్లు మాత్రమే ఉండాలి. అలాగే ఫీల్డర్ లేదా వికెట్‌కీపర్ అక్రమ కదలికలకు పాల్పడితే బంతిని డెడ్‌బాల్‌గా ప్రకటించి ప్రత్యర్థిజట్టుకు ఐదు పెనాల్టీపరుగులిస్తారు. ఈనెల 31నుంచి ప్రారంభం అవుతున్న ఐపిఎల్ 2023సీజన్‌లో ఈరూల్స్ అన్నీ అమలుకు వస్తాయని బిసిసిఐ అధికారి వెల్లడించారు. డిఫెండింగ్ ఛాంపియన్స్ గుజరాత్ టైటాన్స్, చెన్నై సూపర్‌కింగ్స్‌మధ్య జరిగే మ్యాచ్‌తో ఐపిఎల్ 16వ ఎడిషన్‌ప్రారంభం అవుతుంది. మార్చి 31నుంచి మే 28వరకూ జరిగే ఈక్రికెట్‌లీగ్‌లో మొత్తం 70 మ్యాచ్‌లు జరుగుతాయి.

# లుంగీ డ్యాన్స్‌తో కోహ్లీ స్టెప్ అదుర్స్



**చెన్నై:** భారత మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీ తన డ్యాన్స్‌తో మరోసారి అభిమానుల్ని అలరించాడు. గ్రౌండ్‌లోనే ట్రిపుల్‌ఆర్ సినిమా నాటు నాటుపాటకి డ్యాన్స్‌చేసిన కోహ్లీ బుధవారం చెన్నై చేపాక్‌స్టేడియంలో లుంగీడ్యాన్స్ పాటకి స్టెప్‌లు వేస్తూ కనిపించాడు. భారత్ ఆసీస్ జట్లమధ్య ఇక్కడ మూడో వన్డే జరుగుతున్న సంగతి తెలిసిందే. మ్యాచ్‌లో ఫీల్డింగ్‌కి వెళ్లేముందు బౌండరీలైన్‌వద్ద ఉన్న కోహ్లీ డ్యాన్స్‌చేస్తున్న విడియో వైరల్ అయింది. మ్యాచ్‌లో టాస్‌గెలిచిన ఆసీస్ టీమ్ బ్యాటింగ్ ఎంచుకుంది. దాంతో ఆస్ట్రేలియా ఓపెనర్లు మైదానంలోకి వచ్చేముందు భారతఆటగాళ్లు బౌండరీలైన్‌వద్ద మిగిలిన ప్లేయర్‌లకోసం వెయిట్‌చేస్తూ కనిపించారు. అదే సమయంలో స్టేడియంలో చెన్నై ఎక్స్‌ప్రెస్‌మూవీలోని లుంగీ డాన్స్ పాటను ప్లేచేసారు. దాంతో ఉత్సాహంతో కోహ్లీ హుషారుగా డ్యాన్స్‌వేస్తూ కనిపించాడు. కోహ్లీ డ్యాన్స్‌చేస్తున్నా భారత ప్లేయర్లు ఎవరూ పట్టించుకోలేదు. దాంతో కోహ్లీ ఒక్కటే స్టెప్పులు వేస్తూ కనిపించాడు. కెప్టెన్సీనుంచి తొలిగిన తర్వాత కోహ్లీ రిలాక్స్‌డ్‌గా కనిపిస్తున్నాడు. మైదానంలో యంగ్‌క్రికెటర్లని సరదాగాటీజ్‌చేయడంతోపాటు ఏమాత్రంమ్యూజిక్ వినపడినా కాలుకదుపుతున్నాడు.

# ఐపిఎల్‌కు శక్తివంతమైన జట్టుగా ఆర్సీబీ



**బెంగళూరు:** ఐపిఎల్ గత సీజన్‌లో మంచి ప్రదర్శన ఇచ్చిన ఆర్సీబీ తృటిలోనే టైటిల్ నష్టపోయింది. 14 మ్యాచ్‌ల్లో 8గెలిచి ప్లేఆఫ్స్‌కు క్వాలిఫై అయిన ఆర్సీబీ క్వాలిఫయర్‌రెండులో రాజస్థాన్‌రాయల్స్‌చేతిలో ఓడి మూడోస్థానంతో సరిపెట్టుకుంది. టైటిల్ రాకపోయినా ఫాఫ్‌డుప్లెసిస్ అద్వితీయ బ్యాటింగ్‌వల్లనే మూడో ర్యాంకుకు చేరింది. ఇపుడు మినీ వలేలంలో మొత్తంకోర్‌టీమ్‌ను ఆర్సీబీ రిటైన్‌చేసుకుంది. ఇంగ్లండ్ బ్యాటర్ విల్‌జాక్స్‌ను 3.2 కోట్లకు తీసుకుంది. న్యూజిలాండ్ బ్యాటర్ మైఖేల్ బ్రేస్‌వెల్, టోప్లీ, హిమాన్షుశర్మ, రజన్‌కుమార్, అవినాశ్‌సింగ్, సోనుయాదవ్ వంటి అనామక ఆటగాళ్లను కూడా తీసుకుంది. గతంలోకంటే చాలా బలంగా కనిపిస్తున్న ఆర్సీబీ ఈసారి అభిమానులను అలరిస్తుందోలేదో కూడా చూడాలి. బ్యాటింగ్, బౌలింగ్‌లో ఇపుడు పటిష్టంగా ఉంది. అయితే జట్టులో స్టార్లు ఉన్నా నిలకడగా రాణించాలి. దినేష్‌కార్తిక్ గత సీజన్‌లోవలే మెరుపులు మెరిపించాలి. కాలిగాయంతో దూరం అయిన గ్లెన్ మ్యాక్స్‌వెల్ రాణింపుపైనా అనుమానాలున్నాయి. ప్రొఫెషనల్ ఓపెనర్ లేకపోవడం ఒక లోటే. యుజ్వేంద్రచాహల్‌లాంటి భారత స్పిన్నర్లు జట్టులో లేకపోవడం బలహీనతగా మారనుంది. ఫిట్‌నెస్ సమస్యలున్న జోష్ హాజిల్‌వుడ్ రాణిస్తాడా అని నెటిజన్లు ప్రశ్నలు వేస్తున్నారు. ఆర్సీబీ తుదిజట్టులో ఫాఫ్ డుప్లెసిస్, విరాట్‌కోహ్లీ, రజత్‌పటీదార్, గ్లెన్ మ్యాక్స్‌వెల్, మహీపాల్ లోమ్రోర్, దినేశ్‌కార్తిక్, వనిందు హసరంగా/మైఖేల్ బ్రేస్‌వెల్, షెహబాజ్ అహ్మద్, హర్షల్‌పటేల్, జోష్ హ్యాజిల్‌వుడ్, మహ్మద్‌సిరాజ్, జోష్ హేజిల్‌వుడ్, సిద్ధార్థ్‌కౌల్, ఆకాశ్‌దీప్, రీస్ టోప్లీ, హిమాన్షుశర్మ, మైఖేల్‌బ్రేస్‌వెల్, మనోజ్ రజన్‌కుమార్, అవినాశ్‌సింగ్, సోనుయాదవ్‌లుంటారు.

## వాణిజ్యం

# బులియన్ మార్కెట్ కళకళ

**ముంబై, మార్చి 22:** బంగారం ధరలు ఆకాశానికెగబాకుతున్నాయి. అమెరికన్ బ్యాంకుల సంక్షోభం పసిడిధరలపై తీవ్రమైన ప్రభావం చూపుతోంది. ఒక్కరోజులో అంతర్జాతీయ మార్కెట్లో ఔన్సు బంగారం ధర 2వేల డాలర్లు పెరిగింది. ఒకే ఒక్క రోజులో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర దేశంలో ఏకంగా రూ.1400 పెరిగింది. బుధవారం ఢిల్లీలో 10 గ్రాముల మేలిమి బంగారం ధర రూ.61,100కు చేరింది. అమెరికా బ్యాంక్‌ల సంక్షోభంతో ప్రపంచ మార్కెట్‌లో పసిడి రేటు పరుగులు పెడుతోంది. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ బంగారంధర 2005 డాలర్లు పలుకుతుండగా, వెండి ధర 22.55 డాలర్లు ఉంది. మార్చి 8 నాటికి అంతర్జాతీయంగా ఔన్స్ బంగారం ధర 1818 డాలర్ల కనిష్టానికి చేరింది. దీంతో ఇండియాలో 10 గ్రాముల పసిడి ధర రూ.56-57 వేల మధ్య ఊగిసలాడింది. తిరిగిఅంతర్జాతీయంగా బ్యాంకింగ్ రంగంలో చోటు చేసుకుంటున్న తీవ్రమైన మార్పులతో బంగారం ధరలకు రెక్కలొచ్చాయి. అనూహ్యంగా పది రోజుల వ్యవధిలోనే పసిడి ధర రూ.56 వేల నుంచి రూ.61వేలకు పెరిగింది. స్విస్ బ్యాంకు క్రెడిట్ స్యూయిస్ సంక్షోభంతో ధరలకు రెక్కలొచ్చాయని అంతర్జాతీయ నిపుణుల అంచనా వేస్తున్నాయి. క్రెడిట్ స్యూయిస్ బ్యాంకును మరో స్విస్ బ్యాంకు యుబిఎస్ కొనుగోలు చేస్తున్నట్లు ప్రకటించడంతో అంతర్జాతీయంగా స్టాక్ మార్కెట్లు వణికిపోతున్నాయి. దీని ప్రభావంతో స్టాక్ మార్కెట్ల నుంచి పెట్టుబడులు బంగారం వైపు మళ్లుతున్నాయి. దీంతో ఒక్కరోజుల అంతర్జాతీయ మార్కెట్లో ఔన్సు బంగారం ధర రెండువేల డాలర్లు పెరిగింది. ఉక్రెయిన్ యుద్ధం తర్వాత బంగారం ధరలు ఈ స్థాయిలో పెరగడం ఇదే తొలి సారి. ఇదే సందర్భంలో క్రిప్టో కరెన్సీ కూడా పుంజుకుంది. బ్యాంకులపై విశ్వాసం సన్నగిల్లడంతో ఇన్వెస్టర్లు బిట్ కాయిన్ వంటి క్రిప్టో కరెన్సీ వైపు మళ్లుతున్నారు. మొత్తంగా అమెరికన్ బ్యాంకు సంక్షోభం ఇటు బంగారాన్నీ, అటు క్రిప్టోకరెన్సీ మార్కెట్‌ను తళుక్కుమనిపిస్తోంది.



# యాక్సెంచర్ చేతికి ఫ్యూచురా


**న్యూఢిల్లీ, మార్చి 22:** ఐటి, కన్సల్టింగ్ సర్వీసుల దిగ్గజం యాక్సెంచర్ బెంగళూరు కంపెనీ ఫ్యూచురాను కొనుగోలు చేయనుంది. ఇండస్ట్రియల్ కృత్రిమ మేథ సేవలందించే ఫ్యూచురా 110 మంది నిపుణులతో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. తయారీ, ఇతర ఆస్తుల ఆధారిత కంపెనీలకు ప్రత్యేక ఇండస్ట్రియల్ డేటాసైన్స్ సర్వీసులు సమకూరుస్తున్న ఫ్యూచురాను సొంతం చేసుకోనున్నట్లు యాక్సెంచర్ తాజాగా పేర్కొంది. అయితే డీల్ విలువను వెల్లడించలేదు.

ఈ కొనుగోలుతో తమ ఇండస్ట్రియల్ ఎఐ సర్వీసులు మరింత పటిష్టంకానున్నట్లు యాక్సెంచర్ తెలియచేసింది. వీటి ద్వారా ప్లాంట్లు, రిఫైనరీలు, సప్లై చైన్ల పనితీరును మెరుగుపరచనున్నట్లు వివరించింది. అంతేకాకుండా క్లయింట్ల నెట్‌జీరో లక్ష్యాలను వేగంగా సాధించేందుకు దోహదపడనున్నట్లు పేర్కొంది.




# వచ్చే యేడాది ఫార్మా రంగం పై పైకి!

**ముంబై, మార్చి 22:** దేశీయ ఔషధ పరిశ్రమ వచ్చే ఆర్థిక సంవత్సరంలో 6-8 శాతం ఆదాయ వృద్ధి నమోదు చేస్తుందని రేటింగ్ ఏజెన్సీ ఇక్రా వెల్లడించింది. విఘాతం కలిగించే అనేక సంఘటనలు ఉన్నప్పటికీ 2011-12 నుంచి 2021-22 మధ్య ఫార్మా రంగం 10.9 శాతం వార్షిక వృద్ధి నమోదు చేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వృద్ధి 3-4 శాతానికి పరిమితంకానుంది. వృద్ధులు, జీవనశైలి వ్యాధుల నిరంతర పెరుగుదల, జాతీయ జాబితాలోని అత్యవసర ఔషధాలకు (ఎన్‌ఎల్‌ఇఎం) టోకు ధరల ఆధారంగా ధరల పెంపు, కొత్త ఉత్పత్తుల విడుదల, ఎన్‌ఎల్‌ఇఎంయేతర ఔషధాలకు వార్షిక ధరల




పెంపు వంటి నిర్మాణాత్మక అంశాలు పరిశ్రమ ఆదాయవృద్ధికి తోడ్పడతాయి. 2017-18 నుంచి ప్రతి ఆర్థిక సంవత్సరంలో పరిమాణ వృద్ధి 2-3 శాతం మధ్య ఉన్నప్పటికీ, ధరల పెరుగుదల, కొత్త ఉత్పత్తుల రాకతో ఔషధ రంగం జోరుకు మద్దతు లభించింది అని ఇక్రా తెలిపింది. కొత్త ఉత్పత్తులు, సిబ్బంది పెంపు యాంటీ ఇన్‌ఫెక్టివ్‌ల అధిక విక్రయాలు, ముడిసరుకు వ్యయాల ద్రవ్యోల్బణాన్ని తగ్గించేందుకు తీసుకున్నధరల పెరుగుదలో 2021-22లో మొత్తం ఫార్మా పరిశ్రమలో వృద్ధి 14.6శాతానికి చేరుకుంది. 2022-23 ఏప్రిల్-డిసెంబరు కాలానికి పరిమాణం 1.2శాతం తగ్గింది. కొత్త ఉత్పత్తుల పరిచయం, క్షేత్రస్థాయిలో ఉద్యోగుల పెంపు దిశగా తీసుకుంటున్న చర్యలు ఫార్మా వృద్ధికి తోడ్పడతాయని కంపెనీలు భావిస్తున్నాయి.

దేశీయ ఔషధ విపణిలో ఎన్‌ఎల్‌ఇఎం వాటా 17-18 శాతంగా ఉంది. కొన్ని కంపెనీలకు వీటి ద్వారా 30 శాతం వరకు ఆదాయం సమకూరుతోంది. పరిశ్రమలో అభివృద్ధి చెందుతున్న ధోరణులపరంగా ఈ-ఫార్మసీలు ఇటీవలి కాలంలో గణనీయమైన ఆకర్షణను పొందాయి. ప్రస్తుతం ఫార్మా రంగంలో వీటి వాటా 10-15 శాతం ఉంది అని కూడా ఇక్రా వివరించింది.

# మార్చి 31న పనివేళలు ముగిసే వరకు బ్యాంకులన్నీ ఓపెన్!

**ముంబై, మార్చి 22:** మార్చి 31న పని వేళలు ముగిసే వరకు అన్ని బ్యాంకులు తమ శాఖలను తెరచి ఉంచాలని భారతీయ రిజర్వ్ బ్యాంకు అన్ని బ్యాంకులను ఆదేశించింది. మార్చి 31, 2023 నాటి సాధారణ పని గంటల వరకు ప్రభుత్వ లావాదేవీలకు తప్పనిసరిగా అదే ఆర్థిక సంవత్సరంలోనే లెక్కించాలని సూచించింది. నేషనల్ ఎలక్ట్రానిక్ ఫండ్స్ ట్రాన్స్‌ఫర్, రియల్ టైమ్ గ్రాస్ సెటిల్‌మెంట్ సిస్టమ్ ద్వారా లావాదేవీలు ఇప్పటి వరకు మార్చి 31, 2023న 24గంటల వరకు (అర్ధరాత్రి 12) వరకు కొనసాగుతాయని లేఖలో పేర్కొంది. ఇ-రసీదు లగేజీ ఫైళ్లను అప్‌లోడ్ చేయడంతో సహా ఆర్‌బిఐకి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ లావాదేవీలను నివేదించడం గురించి మార్చి 31, 2023 రిపోర్టింగ్ విండో 2023 మధ్యాహ్నం 12 గంటల వరకు తెరిచి ఉంచుతారు. ఆర్‌బిఐ తాజాగా ఆర్‌బిఎల్ బ్యాంకుకు రూ.2.27 కోట్ల జరిమానా విధించింది. లోన్ రికవరీ ఏజెంట్లపై కొన్ని ఆదేశాలను పాటించనందుకు ఆర్‌బిఎల్ బ్యాంకు లిమిటెడ్‌కి 2.27 కోట్ల రూపాయల జరిమానా విధించినట్లు భారతీయ రిజర్వ్ బ్యాంకు ప్రకటించింది. 2018-19 నుంచి 2021-22 ఆర్థికసంవత్సరాల్లో రికవరీ ఏజెంట్లపై వచ్చిన ఫిర్యాదులను పరిశీలించిన తర్వాత ఆర్‌బిఐ నియంత్రణ సమ్మతిలో లోపాలను గుర్తించిందని ఫైన్ విధించింది. లోన్ రికవరీ ఏజెంట్లు బెదిరింపులకు లేదా వేధింపులకు గురికాకుండా చూసుకోవడంతో ఆర్‌బిఎల్ విఫలమైందని ఆర్‌భిఐ పేర్కొంది. ఏజెంట్లను నియమించే ముందు వారి పోలీసు ధృవీకరణను నిర్ధారించలేదని వివరించింది. ఇంటర్నల్ అంబుడ్స్‌మన్ స్కీమ్, 2018, ఫెయిల్ ప్రాక్టీసెస్ కోడ్ ఫర్ లెండర్స్, క్రెడిట్‌పై జారీచేసిన ఆదేశాలలోని కొన్ని నిబంధనలను పాటించనందుకు పెనాల్టీ విధించినట్లు భారతీయ రిజర్వ్ బ్యాంకు ఒక ప్రకటనలో వెల్లడించింది.




# రెండోరోజూ మార్కెట్లకు లాభాలే

## కలిసొచ్చిన అంతర్జాతీయ ట్రేడింగ్ ధోరణులు

**ముంబై, మార్చి 22:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు బుధవారం లాభాల్లో ముగిసాయి. వరుసగా రెండో రోజూ మార్కెట్లు లాభాలను కొనసాగించాయి. అంతర్జాతీయ మార్కెట్ల సానుకూల ట్రేడింగ్ దేశీయ మార్కెట్లకు ఉపకరించింది. రోజంతా లాభాల్లోనే కొనసాగాయి. వడ్డీరేట్లపై అమెరికా ఫెడ్ రిజర్వు కీలక ప్రకటన చేయనున్న నేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. ప్రస్తుతం ఐరోపా మార్కెట్లు మిశ్రమంగా ఉన్నాయి. యుఎస్ ఫ్యూచర్స్ నష్టాల్లోకి మళ్లాయి. ఉదయం సెన్సెక్స్ 58,074.68 వద్ద లాభాలతోప్రారంభం అయింది. ఇంట్రాడేలో 58,418.78 నుంచి 58,063.50 వద్ద ఊగిసలాడింది. చివరకు 139.91 పాయింట్ల లాభంతో 58,214.59 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 17,177.45 పాయింట్ల వద్ద ప్రారంభం అయి ఇంట్రాడేలో 17,207.25, 17,107.85 మధ్య ట్రేడింగ్ జరిగింది. చివరకు 44.40 పాయింట్లు లాభపడి 17,151.90వద్ద ముగిసింది. సెన్సెక్స్‌లో బజాజ్ ఫిన్‌సెర్వ్, బజాజ్‌ఫైనాన్స్, సన్‌ఫార్మా, ఇండస్ ఇండ్ బ్యాంకు, టాటా మోటార్స్ టిసిఎస్, ఐసిఐసిఐబ్యాంకు, అల్ట్రాటెక్ సిమెంట్స్, పవర్‌గ్రిడ్, హెచ్‌యుఎల్ షేర్లు లాభపడ్డ జాబితాలో ఉన్నాయి. ఎన్‌టిపిసి యాక్సిస్ బ్యాంకు, నెస్లే ఇండియా, హెచ్‌సిఎల్‌టెక్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, భారతీ ఎయిర్‌టెల్, కోటక్ మహీంద్రాబ్యాంకు, ఇన్ఫోసిస్, టాటా స్టీల్, టైటాన్, ఏసియన్ పెయింట్స్, ఎస్‌బిఐలు నష్టపోయాయి. అదానీ గ్రూప్ నమోదిత సంస్థల్లో అదానీ పోర్టులు, అదానీ ఎంటర్ ప్రైజెస్ మినహా అన్ని షేర్లు లాభపడ్డాయి. అదానీ టోటల్ గ్యాస్, అదానీ గ్రీన్ ఎనర్జీ అప్పర్‌సర్క్యూట్‌ని తాకాయి.

# కృత్రిమ మేథలో 45వేల ఉద్యోగాలు

**ముంబై, మార్చి 22:** కృత్రిమ మేథ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్-ఎఐ) యుగం ప్రారంభమైంది. చాట్‌జిపిటి, ఎఐ ఆధారిత సెర్చ్ ఇంజిన్లు ప్రస్తుతం టెక్ ప్రపంచంలో హాట్ టాపిక్‌గామారిపోయాయి. ఇక ఎఐతో ప్రస్తుతమున్న ఎన్నో ఉద్యోగాలు కనుమరుగవుతాయన్న భయాలు నెలకొన్నాయి. అందులో వాస్తవం లేకపోలేదు. అయితే ఎఐతో పాత ఉద్యోగాలు కనుమరుగైనా వాటి స్థానంలో కొత్త ఉద్యోగావకాశాలు పుట్టుకొస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఇప్పటికే ఈ రంగంలో భారత్‌లో సుమారు 45వేల ఉద్యోగావకాశాలు అందుబాటులో ఉన్నాయని టీమ్ లీజ్ డిజిటల్ అనే సంస్థ జరిపిన తాజా అధ్యయనంలో తేలింది. ఈ నివేదిక ప్రకారం, ఎఐ అవకాశాలను అందిపుచ్చుకునేందుకు విద్యార్థులు, ఉద్యోగులు డాటాసైన్స్, మెషిన్ లెర్నింగ్ వైపు మళ్లాల్సి ఉంటుంది. స్కేలబుల్ మెషిన్ లెర్నింగ్ అప్లికేషన్ల రూపకల్పన, స్క్రిప్టింగన లాంగ్వేజస్‌పై పట్టు సాధించిన వారికి ఎన్నో అవకాశాలు ఉన్నాయని ఈ నివేదిక తెల్చింది. ప్రస్తుతం పరిస్థితుల్లో డాటా ఇంజినీర్లుగా చేరే ఫ్రెషర్లకు ప్రారంభ వేతనమే యేటా రూ.14 లక్షలుగా ఉంటుందని సమాచారం. ఇక మెషిన్ లెర్నింగ్ ఇంజినీర్లు కూడా రూ.10 లక్షల వార్షిక వేతనం పొందవచ్చు. డెవ్‌ఆప్స్ డెవలపర్లు, డాటా ఆర్కిటెక్టులు, డాటా బేస్ అడ్మిన్స్ తదితర ఉద్యోగాల వార్షిక వేతనం రూ.12 లక్షలు ఉంటుందని ఈ నివేదికలో తేలింది. ఈ రంగాల్లో కనీసం 8యేళ్ల అనుభవం ఉన్నవారు యేటా రూ.25 లక్షల నుంచి రూ.45లక్షల వరకూ వేతనం పొందవచ్చని కూడా నివేదిక స్పష్టం చేసింది. ఎఐ, ఎఐ ఆధారిత అప్లికేషన్లపై విద్యార్థులకు కనీసం ప్రాథమిక అవగాహన అయినా ఉండాలని, అప్పుడే వారు జాబ్ మార్కెట్లో పోటీని తట్టుకుని నిలబడతారని ఈ నివేదిక పేర్కొంది.

# భారత్‌లో శాంసంగ్ పెట్టుబడులు

**న్యూఢిల్లీ, మార్చి 22:** ప్రముఖ ఎలక్ట్రానిక్స్ తయారీ సంస్థ శాంసంగ్ త్వరలో భారత్‌లో భారీ పెట్టుబడి పెడుతుందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. కొరియన్ ఎలక్ట్రానిక్స్ సంస్థ అయిన శాంసంగ్ నోయిడాలోని అతిపెద్ద మొబైల్ ఫోన్ ప్లాంట్‌లో ఇప్పటికే ఉత్పత్తిని ప్రారంభించింది. దీన్ని మరింత పోటీగా మార్చడానికి స్మార్ట్ తయారీ సామర్థ్యాలను ఏర్పాటు చేయడానికి పెట్టుబడి పెట్టనుందని కంపెనీ మొబైల్ బిజినెస్ గ్లోబల్ హెడ్ ఇటీవల తెలిపారు. శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ ప్రెసిడెంట్, మొబైల్ ఎక్స్‌పీరియన్స్ బిజినెస్ హెడ్ టీఎం రోహ్ మాట్లాడుతూ శాంసంగ్ కంపెనీ దేశంలో పరిశోధన, అభివృద్ధి సౌకర్యాల్లో పెట్టుబడులు పెట్టడం కొనసాగిస్తుందని చెప్పారు. నోయిడా సౌకర్యాలను మెరుగుపర్చడమే కాకుండా స్మార్ట్ ఫ్యాక్టరీని తీసుకురావడానికి పెట్టుబడిని కొనసాగిస్తామని పేర్కొన్నారు. స్మార్ట్ ఫ్యాక్టరీ కోసం మా పెట్టుబడి ఉత్పత్తిలో పోటీతత్వాన్ని తెస్తుందని నమ్ముతున్నట్లు వివరించారు. శాంసంగ్ నోయిడాలో ప్రపంచవ్యాప్తంగా రెండవ అతిపెద్ద తయారీ కేంద్రాన్ని కలిగి ఉంది. ఈ సంవత్సరం కంపెనీ తన ప్రీమియం గెలాక్సీ ఎస్ 23 సిరీస్‌ను ఇక్కడే తయారు చేయడం ప్రారంభించింది. ఇక్కడ శాంసంగ్ అతిపెద్ద పరిశోధన, అభివృద్ధి కేంద్రం ఉంది. కొత్త ఆవిష్కరణల కోసం ఇక్కడ పెట్టుబడి పెడుతున్నట్లు కంపెనీ ప్రతినిధులు పేర్కొంటున్నారు. శాంసంగ్ భారతదేశం అంతటా ఆర్‌అండ్‌డి కేంద్రాల్లో దాదాపు 10వేల మంది ఉద్యోగులున్నారు. వీరిలో దాదాపు 3,500 మంది వ్యక్తులతో అతిపెద్ద బేస్‌గా బెంగళూరు కేంద్రం ఉంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.